స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

ప్రిన్స్ సౌవన్న ఫౌమా ప్యారిస్ ప్రయాణం

జూన్ 5 లోగా మిశ్రమప్రభుత్వం ఏర్పడని పక్షంలో

వాంగ్ సే, మే 24: లావోస్‌లో మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు కాకపోయేట్లయితే వచ్చే వారంలో నామ్ సాంగ్ మధ్యవర్తిత్వం మిశ్రమ ప్రభుత్వ నిర్మాణం అతి గేపరకూ తిరిగి రావాలని తటస్థవాద నాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫౌమా నేడు తెలిపాడు. ప్రిన్స్ సౌవన్న ఫౌమాయే లావోస్ ప్రభుత్వ ప్రధాని కాదగిన వ్యక్తి అని కమ్యూనిస్టుల భావం. ప్రిన్స్ సౌవన్న ఫౌమా జూన్ 15 వరకు తన ప్యారిస్ ప్రయాణానికి గడువు సూచించాడు. నేడాయన అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌తో చర్చిస్తూ ఈ విషయాలు తెలిపాడు.

పంజాబ్‌లో మద్యనిషేధ సమస్యపై రిఫరెండం

పాటియాలా, మే 23: పంజాబులో మద్య నిషేధాన్ని అమలు పరచాలా అక్కరలేదా అన్న విషయమై పంజాబులందరూ పాల్గొనగల రిఫరెండం నిర్వహించబడుతుందని ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కయిరాన్ నిన్న ఒక సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపాడు. ఈ రిఫరెండంలో ప్రజలు కోరినట్లయితే పూర్తి మద్యనిషేధాన్ని అమలు పరుస్తారట.

నంపుటి 15 సంచిక 137 | హైదరాబాద్ ఆదివారం 27-5-1962 | 8 పేజీలు 10 నయాపైసలు

నేటి ప్రపంచానికి విజ్ఞానంకన్న వివేకం ఎక్కువ అవసరం

కాకినాడ కేంద్రపు 4వ ఆంధ్ర పటాలం 8వ ప్లటూన్‌లో ఉత్తమటూర్పు బహుమానాన్ని ఒక ఎన్.సి.సి. కేడెట్‌కు యీనెల 19న గవర్నర్ శ్రీ భీమసేనఖాన్ అందజేశారు.

సరిహద్దు బెదరింపుల దృష్ట్యా వైమానిక శాఖ బాధ్యతలు

హైదరాబాద్ ఏర్‌ఫోర్స్ స్టేషన్‌లో వైస్‌మార్షల్ అర్జున్‌సింగ్ ఉద్బోధ

హైదరాబాదు, మే 23

దేశ పశ్చిమ సరిహద్దులో మితిమీరుతున్న విదేశీ బెదిరింపులను ఉత్తర సరిహద్దులో కొత్తగా తలెత్తిన బెదిరింపును ఎదుర్కొనుటకు మన వైమానికశాఖను విస్తృతం చేసుకోవలసిన అవసరం యేర్పడిందని దాని నిమిత్తం భారత వైమానిక దళంలోచేరి పని చేయుటకు పైలెట్లు, నావిగేటర్లు యెక్కువ సంఖ్యలో అవసరమై ఉన్నారని ఎయిర్ వైస్ మార్షల్ శ్రీ అర్జునసింగ్ ఇక్కడ తెల్లడించారు.

హైదరాబాదు ఎయిర్‌ఫోర్స్‌స్టేషనులో నేవిగేటర్లు పైలెట్ల కోర్సులలో శిక్షణపొంది పట్టభద్రులయిన 21 నావిగేటర్ల బట్టు, 80-31 పైలెట్లబట్టు నేడు జరిపిన గౌరవ విన్యాస ప్రదర్శనంలో ఎయిర్ వైస్ మార్షల్ శ్రీ అర్జున్ సింగ్ ప్రసంగిస్తూ భారతవైమానిక రవాణాశాఖ విస్తృతీకరణకార్యక్రమంతో పాటు కొన్ని బాధ్యతలను గూడా నిర్వహించవలసి ఉన్నదని అన్నారు.

కమ్యూనికేషన్‌లు కొరవడిన క్లిష్ట ప్రదేశాలలో అదనపు ఎయిర్ లిఫ్ట్ కార్యక్రమాలు నిర్వహించ వలసిన అవసరమున్నదని. అంతేకాకుండా ఆ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు జీవించడానికి అవసరమయ్యే వస్తువులను సరఫరా చేయవలసిన బాధ్యత విమానశాఖకు వున్నదని ఆయన వివరించారు.

ఈ కేంద్రంలో శిక్షణపొంది పట్టభద్రులయిన అధికారులు కేడెట్లు ఉద్యోగవిధులను నిర్వహించటము ద్వారా ఉత్తమస్థాన మాక్రమించుటకు నవీనపద్ధతులలో కృషిచేయాలని సర్వవేళల క్రిమ శిక్షణను విధిగా పాటించాలని వైస్ మార్షల్ శ్రీ అర్జున్ సింగ్ ఉద్బోధించారు. పైలట్లు అజాగ్రత్తగా వుండటంవల్ల విమాన ప్రమాదాలు జరగటంకద్దు. కర్తవ్య నిర్వహణలో వారు ఆప్రమత్తులయి వ్యవహరించాలన్నారాయన వైస్ మార్షల్ అర్జున్‌సింగ్ ప్రసంగానికి ముందు హైదరాబాదు ఎయిర్‌ఫోర్సు స్టేషన్ కమాండింగ్ ఆఫీసర్ గ్రూప్ కెప్టెన్ శ్రీ యస్. డబ్ల్యు. బాల్ స్టేషన్ నివేదికను చదివారు.

ఈ కార్యక్రమం ఉదయం 7-45 గంటలకు రివ్యూయింగ్ ఆఫీసర్ వందన స్వీకారంతో ప్రారంభమయినది.

ప్లయిట్ ఆఫీసర్ శ్రీ ఎ కె. సింగ్ పర్యవేక్షణలో పెరేడ్ నిర్వహించబడినది. వాంపైర్ ఎయిర్ క్రాఫ్టు విమానాలు గౌరవవందనమాచరించాయి.

పెరేడ్ అనంతరం గ్లయిడర్ ప్రదర్శనం జరిగింది. ఈ కార్యక్రమాలకు హాజరయిన వారిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు, బ్రిగేడియర్ శ్రీయు.కె.రావు, కమడోర్ శ్రీ జి.డోగ్లాస్ కలరు.

వైస్‌మార్షల్ శ్రీ అర్జున్‌సింగు పెరేడ్‌లో ప్రసంగించుటకు పూర్వం రివ్యూయింగ్ ఆఫీసర్ స్టేషన్‌లో శిక్షణ పొందిన అధికారులకు బహుమతులందచేశారు.

శిక్షణలో ఉత్తమ (విద్యార్థి) అధికారులుగా గుర్తించబడ్డ వారికి రాష్ట్రపతిప్లాక్, ట్రాఫీలను, పతకాలను ఆయన బహూకరించారు. ఈ క్రింది వారికి బహుమతులు అందచేయబడినవి.

స్టేషన్‌లో శిక్షణ పొందిన విద్యార్థి అధికారులలో ఉత్తముడుగా గుర్తించబడ్డ ప్లయిట్ ఆఫీసర్ జె. భామక్‌కు రాష్ట్రపతి ప్లాక్ బహూకరించబడినది.

జెట్ విమానం నడుపుటలో ఉత్తముడుగా పేర్కొనబడ్డ ప్లయిట్ ఆఫీసర్ శ్రీ ఎ. కె. శరీన్‌కు మజుందార్ ట్రాఫీ ఇవ్వబడినది. రవాణా విమాన చోదనలో నిపుణుడుగా గుర్తించబడ్డ ప్లయిట్ ఆఫీసర్ వై.పి. శర్మకుదాస్ గుప్త ట్రాఫీ యివ్వబడినది. విమాన దళిలో మంచినిపుణుడుగా యెన్నిక చేయబడ్డ శ్రీ ఎస్. ఎన్. మెట్టికానాగిరేటర్సు ట్రాఫీ అందచేయబడినది. ప్లయిట్ ఆఫీసర్‌కు ఎయిర్ ఛీఫ్ పతకం బహూకరించబడినది. ప్లయిట్ ఆఫీసర్ శ్రీ జె భామన్ (హకీంపేట)కు ఎయిర్ ఛీఫ్ మెడల్ యివ్వబడినది. ఉత్తమ పయిలట్‌గా గుర్తించబడ్డ లేగంపేట టి. టి డబ్ల్యు. కు ప్లయిట్ ఆఫీసర్ శ్రీ వి పి. టాండన్‌కు ఎయిర్ ఛీఫ్ మెడల్స్ యివ్వబడ్డాయి.

ఆగ్రానగరంలో ఎలుకలబెడద

ఆగ్రా, మే 26

ఆగ్రానగరంలో ఎలుకలు మిక్కిలి ఆశ్చర్యకరంగా అభివృద్ధి చెందుచున్నవని, ప్రతిరోజు కొన్నివేల ఎలుకలు దుకాణాలలోను, ఇండ్లలోను గోధుమలు, తదితర ఆహార ధాన్యాలను స్వాహా చేయుచున్నవని నగరంలోని 200 బస్తీలకు పైగా సమాచారాన్నందజేసినవి.

ఆగ్రానగరంలో మనుష్యులు కలకలే-కాని ఎలుకల సంఖ్యమాత్రం లెక్కకుమీరియున్నది. ఎలుకలచే కరుపబడిన పిల్లలతండ్రులు ఆగ్రా నగరాన్ని రెండవ హాంబిల్‌గా పోలుస్తున్నారు. (రాబర్టుబ్రౌనింగ్ రచించిన "పైడ్ పైపర్ ఆఫ్ హామిన్") ఆగ్రా నగరంలోని డాక్టర్లు పెక్కుమంది పిల్లలకు ఎలుకలు కరువగా చికిత్సచే చేరనిగూడా తెలిసింది.

రేపే ఢిల్లీకి శ్రీనెహ్రూ ప్రయాణం

శ్రీనగర్, మే 26

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఒక ముఖ్య కార్యక్రమంలో పాల్గొనేందుకై మే 28వ తేదీన న్యూఢిల్లీకి తిరిగి వెళుతున్నారని తెలిసింది.

10 రోజులపాటు విశ్రాంతి తీసుకునేందుకై మే 18న యిచటికి వచ్చిన శ్రీ నెహ్రూ మే 30 వరకు యిచటే వుండాలని లోగడ నిర్ణయించి యుండగా తిరిగానీ యిపుడు ఆ నిర్ణయాన్ని మార్చుకొని మే 28 ననే తిరిగి వెళ్తున్నారు.

ప్రతివారూ జగద్భక్తి నలవర్చుకోవాలని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఉద్బోధ

నాగరకప్రభుత్వసాధనకై స్వాతంత్ర్యసమరదినాల నాటి తెగువ, త్యాగం తిరిగి చూపాలని హెచ్చరిక

మద్రాసు, మే 23

"మానవ ప్రకృతిలో అనాదిగావున్న విధ్వంసకతత్వం అధీనంలో ఈనాడు అనంత విధ్వంసకశక్తి కూడుకొన్నది మనంమనో వికాసాన్ని సాధించి వివేకాన్ని అభివృద్ధిపరచుకోకపోతే భవిష్యత్తు చీకటిగానే ఉండగలదనిపిస్తున్నది మనలో ప్రేమ, ఆత్మార్పణ పూర్వకమయిన సేవాభావం రెక్కొనడానికి ఆధ్యాత్మిక క్రమశిక్షణ అవసరం నేటి ఈ అణుయుగంలో ప్రపంచానికి కావలసింది విజ్ఞానంకాదు వివేకం" అని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఉద్ఘాటించారు.

రాష్ట్రపతిగా తొలిసారి మద్రాసు విచ్చేసిన డా॥ రాధాకృష్ణన్ తమిళములో నిలుచువస్త్రంపై వ్రాయబడిన సన్మానపత్రాన్ని మద్రాసు కార్పొరేషన్ సమర్పించింది.

ఈ పౌరసన్మానసభలో ప్రసంగిస్తూ డా॥ రాధాకృష్ణ ఘోరవినాశంనుండి మానవజాతిని కాపాడడానికి గ్రూపు ప్రయోజనాలనే కాదు జాతి ప్రయోజనాలనే త్రిదువరచుకోవలసిరావచ్చు అని పేర్కొన్నారు. ఈ అణు యుగ మానవుడు మానవాన్ని తొలగించుకోడానికి ప్రతిజ్ఞబూనాలనే లోగడ నిర్ణయించి యుండగా తిరిగానీ యిపుడు ఆ నిర్ణయాన్ని మార్చుకొని మే 28 ననే తిరిగి వెళ్తున్నారు.

జ్ఞానాన్ని, సరైన చర్యను తీసుకొనే దృఢమనస్కతను ప్రజలు పెంపొందించుకోవాలని కూడా ఆయన అన్నారు

ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోతున్నాయని కొందరు ఆందోళన చేస్తారు. రిక్‌మండేషన్లు లేకుండా సీట్లు దొరకడంలేదని విద్యార్థులంటున్నారు ఉద్యోగాల్లో కూడా పరపతి లేనిదే ప్రమోషన్లు ఉండడము లేదంటారు. ఇవన్నీ అతిశయోక్తులని నా భావం. ఏమైనప్పటికీ జాతిపరిస్థితను నిలువదలిచేట్లయితేమనరక్షణ పైమనం ఉండాలి- అనితి అశిత పక్షపాతం కూడనిదే, కాని వాటివట్ల ఉపేక్షమరీ ఘోరమైనది వీటినిరోధించి నాగరకత నైతికతగల ప్రభుత్వాన్ని సాధించడానికి సర్వ ప్రజలూ తమ విద్యుక్త ధర్మంగానిలేయాలనిరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ అభ్యర్థించారు.

మద్రాసులో రాష్ట్రపతికి స్వాగతం

మద్రాసు కార్పొరేషన్ 1938లో తనకు తొలిసారి పౌరసన్మానం కాంచిననాటికి యిప్పటికి వివిధరంగాలలో వచ్చినమార్పులను రాష్ట్రపతి ప్రస్తావించారు. మనముందున్న మార్గం సుదీర్ఘమయినదేగాక కంటకావృతం, అభాంతాలు ప్రమాదాలతో నిండినది స్వాతంత్ర్యోద్యమం నాటి తెగువ ఆత్మార్పణపరత, త్యాగశీలం తిరిగి చూపకపోతే లాభంలేదు అని డా॥ రాధాకృష్ణ హెచ్చరించారు.

విద్యార్థి దశనంతా తాను మద్రాసులోనే గడిపి ఆచార్యపదవి కూడా అందుకున్నానంటూ రాష్ట్రపతి తనకు మద్రాసు నగరానికిగల పరిచయాల్ని ప్రస్తావించారు- మద్రాసు మేయర్ శ్రీ ఆ-కుచెలర్ సన్మానపత్రంతోపాటు మద్రాసు కార్పొరేషన్ భవనాలు సమూనాను బహూకరించారు. కార్పొరేషను స్టేడియంకు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌తో సహకారాగానే రాష్ట్రపతికి మేయర్ స్వాగతమిచ్చారు. బాలికలు హారతినిచ్చారు-

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రత్యేక విమానం "రాజహంస"లో నేడు మద్రాసుకువచ్చారు-నగరంలో 8కి.మీ.లపాటు గడిపేందుకయి రాష్ట్రపతి యిచటికి రాగానే ఘనమయిన స్వాగతమీయబడినది- రాష్ట్రపతిగా పదవి స్వీకరించినతర్వాత డా॥ రాధాకృష్ణన్ మద్రాసు రావడం యిదే మొదటిసారి వ్యాయం-

డా॥ రాధాకృష్ణన్ విమానంనుండి దిగగానే ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, శ్రీ సి. రాజగోపాలాచారి స్వాగతంచెప్పి పుష్పమాలలు వేశారు- భారతవిమానదళం సమర్పించిన వందనం స్వీకరించిన పిదప డా॥ రాధాకృష్ణన్ ప్రముఖులను పరిచయం చేయుట జరిగింది- ఆ తర్వాత డా॥ రాధాకృష్ణన్ ముఖ్యమంత్రితో కూడి మైలాపూర్‌లోని తన నివాస గృహానికి వెళ్లారు-

50 యూనిట్లు వరకు విద్యుత్ కోత ఉండదు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, మే 26

నెలకు 50 యూనిట్లకన్న ఎక్కువ వాడకంలేని వారికి విద్యుచ్ఛక్తి కోత వర్తించకుండా సౌకర్యం కల్పిస్తూ రాష్ట్రప్రభుత్వం నేడు ప్రకటన చేసింది. ఈ నిర్ణయం ఏప్రిల్ 1 నుండే అమల్లోకి తేబడినట్టు భావించ బడగలదు.

50 యూనిట్లకన్న తక్కువ వాడే వారితోపాటు, రైల్వేలు, అనుబంధ్రులు, నర్సింగ్ హోంలు మున్నగు అత్యవసర వ్యవస్థలకుకూడా విద్యుచ్ఛక్తి రేషనింగ్ వర్తించలేదని ప్రభుత్వ ప్రకటనలో ఉంది- విద్యుచ్ఛక్తి వాడకం అత్యధికంగా ఉండే పాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటలలోపు విద్యుచ్ఛక్తి వినియోగించకుండా ఉండేట్లయితే వ్యవసాయ పారిశ్రామిక ముద్రణాసంస్థలకు కూడా రేషనింగ్ వర్తించలేదు. రసాయన పరిశ్రమలకయితే అత్యధిక వాడకం సమయంలో 35 కిలోవాట్లకువిద్యుత్ సరఫరా పరిమితపరచ బడుతుంది.

స్వదేశీ ముడి పదార్థాలతో తెల్ల సిమెంటు

హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనాలయం కృషి

హైదరాబాదు, మే 26

హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనాలయము తెల్ల సిమెంటుతయారికి కొత్తపద్ధతిని రూపొందించింది. భారతజాతీయ పరిశోధనల అభివృద్ధిసంస్థ పథకం క్రింద ఈ కృషి జరిగింది.

ఈ కొత్తపద్ధతి క్రింద తెల్లసిమెంటు తయారికి పొటాష్ ఫెల్‌స్పార్ సున్నపురాయి, జిప్సం అవసరమవుతాయి. రంగురంగుల సిమెంటువలకలు, రంగు సిమెంటు తయారు చేయడానికి తెల్ల సిమెంటు అవసరమవుతుంది. ఇటీవలి వరకూ తెల్ల సిమెంటు విదేశాలనుంచే దిగుమతి అవుతూఉండేది. హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనాలయంలో తయారయిన తెల్లసిమెంటు విదేశాలనుంచి దిగుమతి అయ్యే తెల్ల సిమెంటుకు తీసిపోదు.

పొటాష్ ఫెల్‌స్పార్, సున్నపురాయి, జిప్సం, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పుష్కలముగా లభిస్తాయి వీటిలో రెండు ముడిపదార్థాలు కేరళ, మధ్యప్రదేశ్, గుజరాత్, మైసూర్, బిహార్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో కూడా దొరుకుతాయి. కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో యిదివరకటి నుంచీ తెల్లసిమెంటు ఫ్యాక్టరీలు పని చేస్తున్నాయి. ఈ కొత్త పద్ధతి ప్రకారము పొటాష్ ఫెల్‌స్పార్ తయారు చేసేవారు "ఎక్స్‌క్యూటివ్ డైరెక్టర్ భారత జాతీయ పరిశోధనల అభివృద్ధి సంస్థ, మాండీ భవనం, లిటన్ రోడ్డు, న్యూఢిల్లీ అనే చిరునామాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవచ్చును.

యుద్ధప్రచారాన్ని ఖండిస్తూ రష్యా, అమెరికాల ప్రకటన

ఉభయ దేశాల ప్రతినిధులచే ఆమోదం

జెనీవా, మే 26

యుద్ధ ప్రచారాన్ని ఖండిస్తూ ఒక ప్రకటనను రష్యా అమెరికా దేశాలు ఆమోదించినవి. అంతకు ముందు సంపూర్ణ నిరాయుధీకరణ ఒడంబడికఉపోద్ఘాతము సాయిదాను కూడ ఆమోదించినవి.

రష్యా అమెరికా ప్రధాన ప్రతినిధులు వలేరియన్ జోరిన్, ఆర్థర్ హెచ్ డీన్ ప్రత్యేకముగా సమావేశమై ప్రచార వ్యతిరేక ప్రకటనను నిర్ధారించారు. ఉద్రిక్తతలను తగ్గించి నమ్మకాన్ని కలిగించేదుగయి పాకిస్థాన్ నిరాయుధీకరణ ప్రాధమిక చర్యల విషయమై కూడ ఒక అంగీకారానికి వచ్చారు.

యుద్ధము అవసరములేదు తప్పని సరి అని ప్రకటనలను ఖండించాలని రష్యా అమెరికాలు ఆమోదించిన ప్రకటన నిరాయుధీకరణ సమావేశ దేశాలనుకోరింది. ఈ రోజుల్లోయుద్ధం వల్ల అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించుట సాధ్యం కాదని నిరాయుధీకరణ సమావేశ దేశాలు నొక్కి చెప్పాలని కూడ ఆ ప్రకటనలో కోరబడింది.

8 అంశాలతోకూడిన ముసాయిదా ప్రకటనను బలపరచాలని అన్ని దేశాలు కోరబడినవి.

నిరాయుధీకరణ సమావేశ ప్రతినిధులు ముసాయిదాను తమతమప్రభుత్వాల ఆమోదానికి సమర్పించ నిర్ణయించారు. మంగళవారం స్థిరసమావేశం ముసాయిదాను ఆమోదించవచ్చని భావించబడుచున్నది.

అంత్యక్రియల తర్వాత చనిపోయినాడనుకొన్న వ్యక్తి సాక్షాత్కారం

హైదరాబాద్, మే 23

చనిపోయినాడనుకొన్న ఒకవ్యక్తికి అంత్యక్రియలు జరుపబడిన తర్వాత మూడురోజుల తర్వాత ఆ వ్యక్తి యే సాక్షాత్కరించిన ఉదంతంఒకటి తెలిసింది

గతవారంలో అబ్దుల్లా అనునాతడు ఇంట్లో చెప్పకుండానే ఎక్కడో వెళ్ళిపోయాడు. రిలావర్ బంగ్ గాంపౌండులోని బావిలో ఒక శవం తర్వాత కొంతకుళ్ళిపోయిన పరిస్థితిలో కనుగొనబడింది. కొన్ని గుర్తులాధారముగా అది అబ్దుల్లా శవమేనని భార్య, బంధువులు గుర్తించి ఆ శవానికి అంత్యక్రియలు జరిపారు ఆ తర్వాత మూడురోజులకు నిజంగా అబ్దుల్లా రావడంతో అందరూ ఆశ్చర్యపడ్డారు. నిమ్మట తాము అంత్యక్రియలు జరిపినది అబ్దుల్లా శవమేనా కాదని గ్రహించగలిగారు.

ఎట్టకేలకు షోంబే అదౌలాఒప్పందం

కాంగోలో కటాంగా లీనీకరణ అమలునకై నాల్గుసంఘాల ఏర్పాటు

లియోపాల్డువిల్, మే 23

రెండు సంవత్సరాల క్రితం విడిపోయిన కటాంగాను కాంగోలో సమ్మిళితంచేయడానికై షోంబే, అదౌలాలు అంగీకారానికివచ్చి నాల్గు సంఘాల్ని ఏర్పాటుచేయదలిచారనిప్రకటింపబడింది.

కాంగో- కటాంగా లీనీకరణను అమలుజరిపేందుకు ఏర్పాటుచేయదలిచిన నాల్గుసంఘాలువి: సైనిక, సాంకేతిక, రవాణా సంఘాలు. కటాంగా సేనలు కాంగో జాతీయ సైన్యంలో చేరేవ్యవహారాల్ని సైనికసంఘం పర్యవేక్షిస్తుంది. కటాంగా ప్రత్యేక కరెన్సీ రద్దుగురించి సాంకేతిక సంఘం చర్యలు తీసుకుంటుంది- కటాంగా ఖనిజ రాష్ట్రపు కావున దాని ఆదాయం కాంగోకు కటాంగాకు చేరడాన్ని గురించిన వ్యవహారాల్ని ఆర్థిక సంఘం పరిష్కరిస్తుంది ఇన్నాళ్ళూ కటాంగా ఎగుమతులు రొడేషియా అంగోలాల మీదుగా సాగేవి కాబట్టి ఇకపై మాటాడి రేవుకు కాంగో రైళ్ళువాడ అవై చేరవేసేట్లు రవాణా సంఘము చూస్తుంది.

ఈ చర్చలలో షోంబే, అదౌలాలతో పాటు కాంగోలోని సమితి (మూనా) అధిపతి రాబర్టు గార్డినర్, ఎలిజబెత్‌విల్‌లోని సమితి ప్రతినిధి పెనార్ జోన్ బెనెట్ లు కూడా పాల్గొంటున్నారు ....

జోహాద్‌పై పునర్విచారణ జరుపాలి

లోకుత్, మే 26

ఏప్రిల్ 18 న ప్రత్యేక సైనిక న్యాయస్థానముచే మరణశిక్ష విధింపబడిన మాజీ జనరల్ ఎర్మండ్ జోహాద్ విచారణ తిరిగి జరుపాలని అప్పీలుకోర్టుకు న్యాయశాఖమంత్రి జీన్ ఫాయిర్ ఒక అభ్యర్థనను పంపారు.

గత బుధవారము రావుల్ సలానుకు విధింపబడిన మరణశిక్షను జన్మఖయిదుగా మార్చిన తర్వాత జోహాద్ న్యాయవాదులు పై అభ్యర్థనను దాఖలుచేశారు-

మెత్తగానడచు నార్టన్
సైకిళ్లు త్రొక్కుటకు సులభం!



అచ్చితమైన సాంకేతిక విజ్ఞానంతో అమర్చబడిన విడిభాగములతో అతి మేలైన భాగస్వాములతో నిండినది.
శ్రమలేకుండా త్రొక్కుటకు నార్టన్ సైకిలు ఎక్కండి
మరిన వివరాలకు వ్రాయండి:
రాయల్ స్టార్ - అడ్మిరల్ మరియు హింద్

మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లకు సేల్స్ ఆర్గనైజర్స్
మెర్స్: హిందూస్థాన్ డీలర్స్ లిమిటెడ్
బెంగుళూరు-2.

గోవాను అభివృద్ధిపరచి పోర్చుగీసులకుసిగ్గుకల్గించాలి

గోవనులకు శ్రీమతి వయోలెట్ అల్వా విజ్ఞప్తి

మర్‌గోవా, మే 26

పోర్చుగీసులు గోవాను శీతకన్నుతో చూస్తూ అసభ్యంగా ప్రవర్తించినందుకు వారు సిగ్గుపడేట్లుగా గోవాను అభివృద్ధిలోకి తేవాలనిరాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వయోలెట్ అల్వా గోవనులను కోరింది.

"సుందరమైన భూమిలో మానవ కృషి ప్రారంభం గావాలి. భూమి, సముద్ర గర్భములందు యింకనరకు వెలికితీయబడని అమూల్య పదార్థాలను వెలికితీసి ప్రజలు ప్రదర్శవంతులై పోర్చుగీసువారికిసిగ్గుపడేట్లుచేయాలి" అని శ్రీమతి అల్వా నేడిచట కొంకణి భాషామండలి 8వ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ విజ్ఞప్తి చేసింది.

451 సంవత్సరాలు పోర్చుగీసుపాలనలోనున్న గోవా నేడు మీ చేతిలోకి వచ్చినది. విదేశీయులాలాలో చాలా కాలము బంధింపబడిన గోవనులు సూతలో ఆత్మవాంతో సాంస్కృతికముగా సాంఘికంగా ఆర్థికంగా భాషారంగంలో అభివృద్ధిపొంది భారతదేశములో ఒక భాగంగా పేరు గడించాలని శ్రీమతి అల్వా కోరింది

"భాషా సమస్యను రాజకీయాలతో ముడిపెట్టగూడదని లిపిలేని కొంకణి లిపిని సృష్టించాలని కొంకణి భాషకు సాహిత్యంలో స్థానం లభించాలంటే చాలా కృషి చేయాల్సివుందని శ్రీమతి అల్వా చెప్పింది

రోమ్‌లో ఆధునికీకరణ పథకం

ఇటలీ ప్రధాని ఫాన్‌ఫాని

రోమ్, మే 26

ఇటలీ ప్రధాని అమింటోర్ ఫాన్‌ఫాని రోమ్ నగరాన్ని ఆధునికీకరించే పథకం ఒకటి ప్రకటించారు. ఈ పథకం ప్రకారం రోమ్ నగరంలో పాతకాలపు కట్టడాలు కూలగొట్టి వాటిస్థానంలో ఆధునిక కట్టడాలు నిర్మించబడతాయి. ఈ పథకం ప్రకారం రోమ్ నగరంలో పాతకాలపు కట్టడాలు కూలగొట్టి వాటిస్థానంలో ఆధునిక కట్టడాలు నిర్మించబడతాయి. ఈ పథకం ప్రకారం రోమ్ నగరంలో పాతకాలపు కట్టడాలు కూలగొట్టి వాటిస్థానంలో ఆధునిక కట్టడాలు నిర్మించబడతాయి.

భారత ప్రజాస్వామ్యానికి ప్రమాదం

మతపాతిక శక్తులకన్నా గుత్తా వ్యాపారులనుండి అధికంగా ఉందని మీనన్

ఎర్నాకులం, మే 26

భారత దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థను సుస్థిరపరచేందుకై మత పాతిక శక్తులకన్నా గుత్తా వ్యాపారము, కొందరి చేతుల్లోనే ద్రవ్యం కేంద్రీకృతమగుటవల్ల గొప్ప ప్రమాదమున్నదని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

హిందూ పురాణాలలోని దేవతల వలె గుత్తా వ్యాపారం వివిధ రూపాలను ధరిస్తున్నదని, అట్టి రూపాలలో అన్నిటికన్నా ప్రమాదకరమైంది వార్తాపత్రికల గుత్తా వ్యాపారమని ఆయన అన్నారు.

పత్రికా స్వాతంత్ర్యమంటే పత్రికలకు స్వాతంత్ర్యం కాని మన దేశంలో పత్రికా యజమానులకు స్వాతంత్ర్యము అను భావన యున్నందుకు శ్రీ మీనన్ విచారం వెలిబుచ్చారు.

ఎర్నాకులం నుండి వెలువడ నున్న మలయాళం దిన పత్రిక "మాతృభూమి" ప్రచురణను ప్రారంభిస్తూ శ్రీ మీనన్ పై విధంగా అన్నారు. —

అవినీతి నిరోధ చట్టానికి సవరణలు

దేశీయాంగ మంత్రిత్వం పరిశీలిస్తున్నదట

న్యూఢిల్లీ, మే 23

అవినీతిని గట్టిగా నిరోధించేందుకై ఉద్దేశించబడిన సవరణలను దేశీయాంగ మంత్రిత్వము పరిశీలించుచున్నదని త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్ట బడునని పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ కార్యనిర్వాహక వర్గమునకు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హామీ యిచ్చారని తెలిసింది.



అలహాబాద్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం: 1865

వార్డు బ్యాంకుకు అనుబంధించబడినది.

హెడ్డాఫీసు : కలకత్తా

14, ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్, హైద్రాబాద్ బ్యాంక్ కార్యాలయము.

జవహర్ లాల్ నెహ్రూ రోడ్ నందును మరియు దిగువ కార్యాలయముల యందును అధునాతన పద్ధతులపై సేఫ్ డిపాజిట్ లాకర్లు లభించును.

అహమదాబాద్, మస్కటి మార్కెట్, అలీఘడ్, అలహాబాద్, అలహాబాద్ సిటీ, అలహాబాద్ కాత్రా, అంబాల క్యాంట్, అయుత్తాయ, బెంగుళూరు, బ్యారెల్లి, భగల్ పూర్, భూపాల్, బొంబాయి, కలకత్తా, కలకత్తా కాలేజీవీధి మార్కెట్, కలకత్తా శామ్ బజార్, కలకత్తా సౌత్, చండీఘర్, డెహరాడూన్, ఫైజాబాద్, ఫిరోజాబాద్, ఘజియాబాద్, జబల్ పూర్ (సివిల్ లైన్సు) ఝాన్సి, జలంధర్ సిటి కల్పి, కాన్ పూర్, లక్నో, లక్నో సిటి, మీరట్, మీరట్ సిటి, మోడి నగర్, మొరదాబాద్, ముస్సోరి, నాగపూర్, నైనిటాల్, న్యూఢిల్లీ కరోల్ బాగ్, ఒరై, పాట్నా, పాట్నా యూనివర్సిటి.

ఎమ్. జె. మాక్ లారెన్ జనరల్ మేనేజర్

SABA.

నేటి రాత్రి

విజయ ప్రొడక్షన్స్

జగదేకవీరుని కథ

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, కమలాకుమారి, గిరిజ, రేలంగి.

ప్రభాత్ - హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—విజయ విడుదల.

శుభకృత్ సం॥ వైశాఖ బ॥ అష్టమి ఉ 11-32 శతభిషం ప 9-40 రా వ 8-40 మొ: 10-10 వరకు (శాలివాహన శకము: 6-8-1884) 27-5-1962 ఆదివారము

శుభకృత్ సం॥ వైశాఖ బ॥ నవమి ఉ 9-15 పూర్వా ప 1-9 రా వ 10-3 మొ: 11-32 వరకు (శాలివాహన శకము: 7-8-1884) 28-5-1962 సోమవారము

"జనకుఁడు దపమును ధర్మంబును విద్యయుఁ బరమదైవమును గావున నాతనికిఁ బ్రియంబగునని సేసిన దేవత లెల్లఁ బ్రీతిఁ జెందుట గల్గున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

27 మే 1962

ఆదివారము

ఆహారమంత్రి హామీలు

అహార, వ్యవసాయశాఖ బడ్జెటు ప్రతిపాదనలపై జరిగిన చర్చకు సమాధానముగా లోక్ సభలో కేంద్రమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ తెలిపిన విషయాలు, యిచ్చిన హామీలు గమనించ దగినవిగా నున్నవి. దేశములో ఆహార, వ్యవసాయ రంగాలలో కనుపించుచున్న చాలాసమస్యలను కేంద్రఆహార, వ్యవసాయశాఖ మంత్రి తమ ఉపన్యాసములో ప్రస్తావించినారు. దైనందిన జీవితములో యీ సమస్యలచే సతమతమవుతున్న వారందరికి కేంద్రమంత్రి ప్రకటన కొంత ఊరట కలిగించగలదని భావించవచ్చును.

లోక్ సభలో శ్రీ పాటిల్ చేసిన ప్రసంగము నందు దేశములో ఆహారపరిస్థితి పూర్వము యెన్నడూ లేనంత సంతృప్తికరముగ నున్నట్లు చిత్రించబడినది. భారతదేశ చరిత్రలో యిది వరకెన్నడును వ్యవసాయాభివృద్ధి యిప్పుడు జరిగినంతబాగా జరుగలేదని మంత్రిగారి ప్రకటన విశదము చేయుచున్నది. ప్రస్తుతము మనదేశములో సాగుబడి యగుచున్న మొత్తము భూమి 35 కోట్ల ఎకరాలు. ఇన్ని ఎకరాల భూమి ప్రపంచములో మరెక్కడా సాగుబడి చేయబడుటలేదని పాటిల్ గారు తమ ప్రకటనలో తెలియజేసినారు. నిజముగా యిది మన వ్యవసాయ రంగానికి గర్వకారణమైన విషయము. ఒకవైపున జనాభాలో, వైశాల్యములో మన దేశము కంటె పెద్దదైన కమ్యూనిస్టు చైనాలో కొన్ని సంవత్సరాల నుండి పంటలు పండక, వ్యవసాయము చెడిపోయి, కరువు కాటకాలు యేర్పడి వేలాది ప్రజలు కడుపులు పట్టుకొని వలసలుపోతుంటేమనదేశముఆహార, వ్యవసాయ సమస్యలను సక్రమముగా పరిష్కరించుకొని స్వయం సమృద్ధిని సాధించుట సామాన్యమైన విషయము కాదు. కమ్యూనిస్టు చైనాలో వలె మనదేశములో రైతులను నిర్బంధించే కమ్యూనులు లేవు; ప్రణాళికా బద్ధముగ ప్రజాస్వామిక పద్ధతులలో మాత్రమే మన వ్యవసాయాభివృద్ధి జరుగుచున్నది.

అయితే వైకి పరిస్థితి యింత ఆశాజనకంగా, ఆహ్లాదకరంగా కనుపించినా నిజానికి నిత్యజీవితములో ఆహార ధాన్యాల ధరలు సామాన్యునికి మన వ్యవసాయాభివృద్ధియెడ సందేహాలను, అనుమానాలనే కలిగిస్తున్నవి. కేంద్ర ఆహారమంత్రి ప్రకటన ప్రకారమే మనదేశములో మన జనాభాకు రెట్టింపు జనసంఖ్య సంతుష్టిగా తినగలిగినంత ఆహార ధాన్యము పండింపబడుచున్నది. ఇంత మిగులుపంట పండినప్పుడు ఆహారధాన్యాల ధరలు తగ్గవలసి యుంటుంది; తగ్గక పోయినా కనీసము ధరలు రోజటికి రోజు పెరుగకుండానైనా ఉండవలెను. కాని యీరెంటిలో యేదియును జరుగుచున్న సూచనలు కనుపించుట లేవు. ఇందుకుగల కారణాలేమిటో పరిశీలించ వలసియున్నది.

మరి ఆహారధాన్యాల ధరలు పెరుగుచుండుట వలన సామాన్య రైతులకైనా యేమైనా లాభాలు కలుగుచున్నవా అంటే అదియును లేదు. రైతుల పరిస్థితి అమ్మబోతే అడవి కొనబోతే కొరివి వలె ఉన్నది. రైతులకు ఆహారధాన్యాలను విక్రయించుట వలన ధరలు గిట్టుబాటు కావడము లేదు; ప్రజలకు సరియైన, సరసమైన ధరలకు ఆహారధాన్యాలు అందుటలేదు. ఇది చాలావిచిత్రమైన పరిస్థితి. ఇంత విడ్డూరమైన విషయము మరొకటి ఉండబోదు. పంటను పండించేవారికి, ప్రజలకు మధ్య దళారులే రోజ ఆహారధాన్యాల దోపిడీజరుపుచు అక్రమ లాభాల నార్జించుచున్నట్లు తోచుచున్నది. ఈ దళారుల అక్రమ వ్యాపారాన్ని అరికట్టడానికి ప్రభుత్వం సమకట్టి సక్రమమైన చర్యలను గైకొనవలసియున్నది. రైతులకు, ప్రజలకు మధ్య దళారులవిజృంభణము యిదేవిధముగా కొనసాగినచో ప్రభుత్వమే ప్రజలకు ఆహారధాన్యాలను అందించుట సముచితము కాగలదు. రైతులకు కృషికి గిట్టుబాటైన ధరలను, ఆహారధాన్యాలను కొనుగోలు చేసే ప్రజలకు సరసమైన ధరలను స్థిరీకరించుటకు కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిగారు హామీ యిచ్చినారు. ఈ హామీలు కార్యరూపము ధరించగలవని ఆశించుచున్నాము.

జర్మన్ విద్యార్థులకు ఉచిత విద్యా వేతనాలు

న్యూఢిల్లీ, మే 26

పశ్చిమ జర్మనీ భారతదేశానికి అనేక రంగాలలో చేసున్న సహాయానికి ప్రత్యుపకారంగా భారతప్రభుత్వమున శాస్త్ర విద్యాలయాలలోనూ, పరిశోధనా పరిషత్తులలోనూ, ఉన్నత విద్యాభ్యాసానికి 20 ఉచిత విద్యా వేతనాలు మంజూరు చేసింది వీటిని బాన్ నగరంలో వున్న విద్యావిషయక సంస్థ నిర్వహిస్తుంది ప్రస్తుతానికి యీ వేతనాలు ఒకసంవత్సరానికే అయినా వాటిని అర్హతలు గల వ్యక్తులకు మరొక సంవత్సరం పొడిగిస్తారు. సంస్కృతి సాహిత్యాలు, దేశభాషలు, వేదాంతం, పురావస్తు శాస్త్రము మొదలయిన విషయాలలో యీ వేతనాలు ఏర్పాటుచేశారు.

.....

గోవానుండి భారతదేశంలోకి దిగుమతులు

కస్టమ్స్‌డ్యూటీ విధింపబడదని ప్రకటన

పాంజిమ్ మే 26

గోవాలో ఉత్పత్తియగు పోకలు పెంకాయలు, ఫలాలు, తదితర వస్తువులను భారతదేశంలోని యితర భాగాలకు రవాణాచేయవచ్చని గోవాపాలకులు ప్రకటించారు. పై వస్తువులను భారతదేశంలోకి దిగుమతి చేసుకొనుటపై కస్టమ్స్ డ్యూటీ విధించబడదని ఆ ప్రకటనలో వుంది.

జాతీయసమైక్యతా సమితి సమావేశం

జూన్ 1, 2 తేదీలందు ఢిల్లీలో యేర్పాటు

న్యూఢిల్లీ, మే 26

జాతీయ సమైక్యతకు సంబంధించిన విషయాలను సమీక్షించి సిఫారసులు చేసేందుకు 1962 జూన్ 1, 2 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే సమావేశానికి హాజరు కావలసిందని కోరుతూ జాతీయ సమైక్యతా సమితి సభ్యులకు ఆహ్వానాలు పంపారు.

ప్రధాన మంత్రి శ్రీజవహర్ లాల్ నెహ్రూ యీసమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

దేశీయాంగ మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్రాల ముఖ్యమంత్రులు శ్రీయుతులు గులామ్ మహమ్మద్ బక్షి (జమ్మూ-కాశ్మీర్), డాక్టర్ బి. సి. రాయ్ (పశ్చిమ బెంగాలు), కె. కామరాజ్ (మద్రాసు), వై. బి. చవన్ (మహారాష్ట్ర) డాక్టర్ జీవరాజ్ మెహతా (గుజరాత్), బి. ఆర్. మండ్లాయ్ (మధ్యప్రదేశ్), ప్రతాప్ సింగ్ కైరాన్ (పంజాబ్), సి.బి. గుప్తా (ఉత్తరప్రదేశ్), బిజోదానంద్ ఝా (బీహారు), మోహన్ లాల్ సుఖాడియా (రాజస్థాన్). ఎస్. సంజీవ రెడ్డి (ఆంధ్రప్రదేశ్), ఎస్ ఆర్. కాంతి (మైసూరు), పట్టంతానుపిళ్ళై (కేరళ), బి.పి. చాలిహా (అస్సాం), బి పట్నాయక్ (ఒరిస్సా) యీ సమావేశాన్ని కార్యోన్ముఖం చేయవలసిందిగా కోరారు.

వీరుగాక పార్లమెంటులో ప్రాతినిధ్యంగల రాజకీయ పక్షాల నాయకులు: శ్రీయుతులు సాదికాలీ, గంగాశరణ్ సిన్హా, ఎస్.ఎ. డాంగే, కె.ఎం. మున్షీ ఎ.బి. వాజపాయీ, జైపాల్ సింగ్, ఎస్. శివరావ్, భారతజాతీయ కాంగ్రెసు జాతీయ సమైక్యతాసంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి. విశ్వ విద్యాలయ గ్రాంటుల సంఘ అధ్యక్షులు డాక్టర్ డి.ఎస్. కొఠారి, డా॥ హెచ్. జె. భాభా, ప్రొఫెసర్ ఎం మజేథ్. ఆశోక్ మెహతా, సి.పి. రామస్వామి అయ్యర్, జయప్రకాశ్ నారాయణ్, డా॥ సంపూర్ణానంద, సి.డి. దేశ్‌ముఖ్, ఫ్రాంక్ అంథోనీ, భాయి జోగీందర్ సింగ్, బి. మాలిక్, అనిల్ కె. చందా యీ సమావేశంలో పాల్గొంటారు.

సరుడు సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 1 వరకు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ సమైక్యతా సభలో పై సభ్యులతో సమితిని యేర్పాటుచేశారు.

తప్పిపోయిన భారత డకోటా

రాజ్ షాహీజిల్లా సరిహద్దుపై కూలి అందలి నలుగురు వ్యక్తుల మృతి

కలకత్తా, మే 26

మోర్ నాయ్ (అస్సాం) నుండి మొన్న మధ్యాహ్నం 1 కలకత్తాకు బయలుదేరిన డకోటా విమానము తూర్పు పాకిస్తాన్ రాజ్ షాహీజిల్లా సరిహద్దుపై బెర్ హంపూర్ కు ఈశాన్యముగా ముర్షిదాబాదు జిల్లాలో కూలిపోయిందని అందలి నలుగురు వ్యక్తులు మరణించారని ఢాక్కానుండి నేడుఉదయం యిచటికి సమాచారమందింది.

డకోటాను వెతకుటకై నిన్నడండం విమానాశ్రయం నుండి రెండు విమానాలు బయలుదేరాయికూడ.

భారత సరిహద్దులోని బారాయ్ దగ్గర విమానమున్నపుడు ఒక ఇంజన్ చెడిపోయిందని, బెర్ హంపూర్ ను సమీపిస్తున్నపుడు రెండవది కూడచెడిపోయిందనిబాలూర్ ఘాట్ వైపునకు తాము వెళ్ళుతున్నామని పైమాన చోదకుడు సమాచారాన్ని అందజేశాడు. అప్పుడే డకోటా కూలియుంటుంది. చనిపోయినవారి శవాలను యిచటికి తెచ్చేందుకు ప్రయత్నము జరుగుచున్నది.

నేపాల్ తిరుగుబాటు దారులచే పోలీస్ చౌకి ఆక్రమణ

సైనగర్ బిహార్, మే 26

ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటు దారులు నిన్న నేపాల్ తెరాయ్ సప్తారిజిల్లా నిర్హాబాన్‌కు సైబుతి దిక్కున రెండు మైళ్ళ మేరలోనున్న మరార్ బజార్ పోలీస్ చౌకిని. కస్టమ్స్ చౌకిని వశపరచుకున్నారని నేపాల్ కాంగ్రెసు వర్గాలద్వారా తెలిసింది.

ఘర్షణలో ఒక పోలీసు మరోనలుగురు గాయపడ్డారట. పోలీస్ చౌకి నుండి తిరుగుబాటు దారులు కొన్ని ఆయుధాలను, మందుగుండు సామగ్రిని కూడ చేజిక్కించుకున్నారట.

పదవీవిరమణ వయసు హెచ్చింపు హైస్కూల్ టీచర్లకుకూడ వర్తించాలి

విద్యామంత్రికి ఉపాధ్యాయ ప్రతినిధుల విజ్ఞప్తి

హైద్రాబాదు, మే 26

ఉపాధ్యాయుల పదవీ విరమణ వయసు పరిమితిని 58 యేండ్ల పెంపు చేస్తూ రాష్ట్రప్రభుత్వం యిటీవల యిచ్చిన ఉత్తర్వును రూ 81-150 స్కేలు జీతాలుతీసుకొనే టీచర్లవరకే పరిమితం చేయవద్దని దానిని ఎక్కువ జీతాలపై హైస్కూళ్ళలో పనిచేయు టీచర్లకుకూడ వర్తించునట్లు చూడవలసిందని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజుకు రాష్ట్రశాసనమండలి సభ్యులు శ్రీయుతులు వి.పి. రాఘవాచారి, పి. శ్రీరామమూర్తి; సింగరాజు రామకృష్ణయ్య ప్రభృతులు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు

ప్రైవేటుకమిటీలచే నిర్వహించబడుచున్న కళాశాలలలో కూడ యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం సూచించిన జీతాల స్కేళ్ళు అమలు అయ్యేటట్లు ఉత్తర్వులు యవ్వాలని విద్యామంత్రికి యీ ముగ్గురు ప్రముఖులు సూచించారు.

జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులు, మున్సిపాలిటీలు నిర్వహించే పాఠశాలలలో కొత్తజీతాల స్కేళ్ళు అమలువల్లఅయ్యే ఖర్చును ప్రభుత్వం భరించాలని వారు సలహాయిచ్చారు.

ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి శాసనమండలికి జరిగే యెన్నికలు పూర్తిఅయ్యేవరకు టీచర్లను బదిలీ చేయవద్దని విద్యామంత్రిని శాసన మండలికిచెందిన యీముగ్గురు సభ్యులు అభ్యర్థించారు.

ఆదిలాబాదుసర్కిల్‌లో సహకారోద్యమం ప్రగతి

ఆదిలాబాదు, మే 26

ఆదిలాబాదు సర్కిల్ లో 728 కోఆపరేటివ్ సొసైటీలు పనిచేస్తున్నాయి. ఈసర్కిల్ లో ఆదిలాబాదు ఉట్నూర్, బోథ్, నిర్మల్, మధోల్ తాలూకాలు చేరియున్నాయి. 61 కొత్త సొసైటీలు 1960-61 లో రిజిస్టరు చేయబడ్డాయి.

1960-61 లో ఒక కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు 4 గ్రామీణబ్యాంకులు, ఒక విస్తృత పరపతిసంఘం 49 మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీలు, 802 అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీలు, 2 ప్రైమరీ బ్యాండుమార్టిగేజ్ బ్యాంకులు 253 గ్రైన్ బ్యాంకులు 1 తాలూకా అగ్రికల్చరల్ కోఆపరేటివ్ అసోసియేషన్, 6 మార్కెటింగ్ సొసైటీలు, 18 కల్లుగీత కార్మిక సహకార సంస్థలు 8 జాయింటు ఫార్మింగ్ సొసైటీలు, 9 రూరల్ అఫ్ లిఫ్టు సొసైటీలు, 4 అర్బన్ బ్యాంకులు, 20 ఎంప్లాయీస్ సొసైటీలు, 1 జూనియర్ క్రెడిట్ సొసైటి, 1 ఫ్రీయింటరెస్టు సొసైటి 1 చేనేత కార్మిక సహకార సంస్థ 5 ఫారెస్టు కోఆపరేటివ్ సొసైటీలు, 1 జిల్లా కోఆపరేటివ్ కౌన్సిల్, 1 పల్లెకాపుల సహకారసంస్థ నెలకొల్పబడ్డాయి.

1961 జూన్ నాటికి జిల్లాలోని గ్రామాలలో 80 శాతంవరకు సహకార సంస్థలు నెలకొల్పుటద్వారా అక్కడ సహకారోద్యమం నిర్వహించబడినది. 1960-61 (సహకార సంవత్సరము) లో ఆదిలాబాదు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు హైద్రాబాదు ఎపెక్సు కోఆపరేటివ్ బ్యాంకులో వున్న రిజర్వు బ్యాంకు నిధులనుంచి అప్పు తీసుకొన్నరు 28 59 280 లలో రు 12,26,216లు మొత్తాన్ని తిరిగి చెల్లించింది.

ఆదిలాబాదు కోఆపరేటివ్ బ్యాంకు 1961 జూన్ 30 నాటికి రు 1661.619 లను సభ్యత్వమున్న సహకార సంస్థలకు వ్యవసాయ సహకార సంస్థలకు ఋణంగా మంజూరు చేసింది. కోఆపరేటివ్ బ్యాంకులో సభ్యత్వం కలిగి వున్న సొసైటీలకు చెందిన సభ్యులకు రూ 11.89 718 లు అడ్వాన్సులుఋణంగా పెట్టుబడి పెట్టబడినది.

.....

అమెరికాచే 13వ అణ్వస్త్ర ప్రయోగం

వాషింగ్టన్, మే 26

అమెరికా వాతావరణములో అణ్వస్త్ర పరీక్షల వారంభించినప్పటి నుండి నిన్నటి వరకు 19 అణ్వస్త్రములను ప్రేల్చింది. 13వ పర్యాయము అణ్వస్త్రమును అమెరికా పసిఫిక్‌లో ప్రేల్చిందని అణుశక్తి కమిషన్ ప్రకటించింది.

క్రొనీడలు

శ్రీ పాటిల్ దృష్టిలో దేశ ఆహార పరిస్థితి

*

ఈమధ్య కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి ఎస్. కె. పాటిల్ తమశాఖ డిమాండ్లపై లోకసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ దేశ ఆహార పరిస్థితి నేడు రమణీయంగా ఉన్నదని వర్ణించారు. వారిదృష్టిలో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు అదుపులో ఉన్నాయి. ఒక్క ఆహార ధాన్యాలకేకాదు అన్ని వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు ప్రభుత్వం రక్షణ ఇవ్వ నిర్ధముగా ఉన్నది. ఇప్పుడు మన దేశములో వ్యవసాయము క్రింద ఉన్నభూమి 350 మిలియనులు ఎకరాలు కావున ఇంకా నేద్యము క్రిందికి భూమిని తెచ్చే బదులు సాంద్ర వ్యవసాయ పద్ధతుల అవలంబించి ఫలసాయాన్ని పెంచేందుకు ప్రయత్నించాలి. ప్రజలు తమ ఆహార అలవాట్లు మార్చుకొని ఎక్కువగా వండ్లను కూరగాయలను తిన ప్రయత్నించాలి.

పాటిల్ దృష్టిలో ఇప్పుడు ఆహార ధాన్యాల ఉత్పత్తి క్రింద ఉన్న భూమిని కొంత తగ్గించి వాడిజ్య పంటల పండించడానికి వాడివాడ కావాలేదు. వాణిజ్య పంటలు విదేశ మారక ద్రవ్యాన్ని సమకూర్చేవి కావున వానికి ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇవ్వాలని పాటిల్ అభిప్రాయము. మన దేశములో జనపనార ఉత్పత్తి 80 లక్షల బేళ్ళకు చేరుసెనగకాయ మూడు లక్షల టన్నులకు గోధుమ 10మిలియన్ టన్నులకు బియ్యం 35 మిలియన్ టన్నులకు పెరిగింది ఆహార ధాన్యాల దిగుమతులు పెరిగినా అవి కేవలము అవసర సమయంలో వాడుకొనేందుకై నిలువ చేయడానికే కాని మనము వాని పూర్తిగా వాడుకోవడములేదు. పుచ్చిపోయేవి పోగా ఎలుకలు ఇతర క్రిమికీటకాలు తినేవి తినగా మనకు మిగిలేవెన్ని లేండి?

వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గాలనే వారితో పాటిల్‌కు ఏ మాత్రము సానుభూతిలేదు. ఎందుకంటారా? దేశములోని 70 శాతము ప్రజలు ఆహార ధాన్యాల కొనుక్కోరట. కేవలము పట్టణాలలో వాళ్ళే ఆహార ధాన్యాల కొనుక్కుంటారట. అందువల్ల 80శాతం ప్రజలకై 70 శాతము ప్రజల ప్రయోజనాల నేలరాయాలా? ఆహార ధాన్యాల ధరలు ఎప్పుడైనా పెరిగినా అవి కేవలము కాశ్మీరికమని వెంటనే తగ్గి కూర్చుంటాయని కావున అప్పుడప్పుడు ఆ మాత్రము పెరిగంది ఉత్పత్తి దారులకు ప్రోత్సాహము అనేది లభించక అసలు ఉత్పత్తే కుంటుపడుతుందని వ్యాఖ్యానించారు.

ఒక్క ఆహారమంత్రి మాత్రమే కాదు ప్లానింగ్ మంత్రి నందా, ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి మొదలగు కేంద్ర మంత్రులంతా ధరలు పెరగకుండా ఎప్పుడూ చేయికండ్లతో కనిపెట్టుతూ ఉన్నారు వారి జాగ్రత్తవల్లనే ఏ వస్తువుల ధరలు గూడా వెంటుకవాని ముందుకు గాని వెనక్కుగాని జరగడంలేదు. పెరుగుడు విరుగుడులేక యథాస్థితిలో చచ్చినట్టు పడి ఉన్నాయి. ఒకవేళ ధరలు పెరిగినా మహా ఎంతని పెరుగుతాయి? అవసరమైన వస్తువుల్నే కొనుక్కొని అనవసరమైన ఖర్చుల తగ్గిస్తేచాలు. కొనే వాళ్ళుండబట్టే ధరలు పెరుగుతున్నాయి. కాని అవసు కొనకపోతే వాని అంతట అవేతగ్గి ఊరుకుంటాయికదా? వలుమార్లు మన మంత్రులు ఈ విషయాన్ని చెప్పారు గూడా.

మన దేశములో ధాన్యపురాశులు కోకొల్లలుగా ఉన్నాయి. అవికొనగల శక్తిగలవారికి మాత్రమే లభిస్తాయని అంటారా? అది వేరే విషయము. దేశపు అన్నిప్రాంతాలకు ఆహార ధాన్యాల కొరత లేకుండా రవాణా సంతృప్తికరముగా జరుగుతూనే ఉన్నది. ధరలు సరసంగా సజావుగా ఉన్నాయి. గడచిన రెండేళ్ళనుండి ఏ మాత్రం పెరగడములేదుకూడా. 1959-60 లో 76మిలియన్ మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు పండగా 1960-61 లో 80.54 మిలియన్ మెట్రిక్ టన్నులు పండాయట. ఈ విధంగా ఏడాదికి 6 శాతము వ్యవసాయ ఉత్పత్తుల పెంచుకుంటూ 1965 66 ఆఖరువరకుసాలీనా 110మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని అందుకోవచ్చని ప్రభుత్వము ప్లానింగ్ కమీషన్ ఆశిస్తున్నది.

శ్రీ పాటిల్ ఆహార వ్యవసాయ మంత్రిగా ఉండటంవల్లనే ఇదంతా సాధ్యమవుతున్నది కాని లేకపోతే దేశము ఈస్థితిలో ఉండేదా? అనే శంకనపరులుగూడా లేకపోలేదు. అంతకుముందు పెక్కుమంది హామాపామీలు ఈశాఖను తీసుకొని సమర్థవంతంగా నిర్వహింప లేక రప్పన్ అయిపోయారు కదండి. పాటిల్ విదేశాలకు ముఖ్యముగా యునైటెడ్ స్టేట్స్‌కు వెళ్ళి ఆహార ధాన్యాల దిగుమతికి ఒప్పందము చేసుకోవచ్చిన విషయము ఇంకా ఎవరు మరచి పోలేదు. గడచిన కొన్ని సంవత్సరాలనుండి కరువులు కాటకాలు ఏమీ రాకపోవడము ప్రకృతి చల్లని చూపు చూడటము వల్లనే ఆహార పరిస్థితి ఈ మాత్రమైనా సంతృప్తికరముగా ఉన్నది. ఇంకొక రెండు సంవత్సరాలయితే మనకు అమెరికానుండి ఆహార ధాన్యాల దిగుమతులు నిలిచిపోతాయి. ఇప్పటి ఒప్పందపు కాలము ముగుస్తుంది. అప్పటివరకు విదేశాలనుండి ఆహార ధాన్యాల దిగుమతి చేసుకొనే అవసరము తీరిపోగలదా? ఆహార రంగములో మనము స్వయంసమృద్ధతను అందుకోగలమా? అని. మన దేశములో ఆహార ధాన్యాల ఉత్పత్తిని తీవ్రతరముగా పెంచితేనే తప్ప లేకపోతే మూడవ ప్రణాళికాంతానికి గూడా 28 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల కొరత ఉండగలదని నిపుణులు అంచనా వేశారు. ఇంకొక విషయము దేశములో జనాభా తీవ్రగతిన పెరిగి పోతున్నది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణముగా ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగనిది స్వయము సమృద్ధం కావడము అసాధ్యమనే చెప్పాలి.

మన దేశములో ఇప్పటికే ప్రజలకు చాలినంతగా ఆహారము లభించడములేదు. ఇక పోషకాహారము పుష్టికర ఆహారము అని చెప్పే మాటలకు చేసేఉపన్యాసాలకు విలువేం ఉంటుంది? ఒకవేళ ఆహార ధాన్యాల ఉత్పత్తి బాగానే ఉన్నది. మార్కెట్‌లో కావలసినంత సరుకు మూల్గుతున్నదని అన్నా వాని ధరలు సామాన్యునికి అందుబాటులో లేనప్పుడు కలిగే ప్రయోజనము శూన్యం. అంగట్లో అన్నీ ఉన్నాయి. కాని అల్లుని నోట్లో శని ఉన్నది అన్నట్టు పరిస్థితి మారుతున్నది. పాటిల్ చెప్పినట్టు మనదేశములో ఇప్పటికే ఎక్కువ భూమి నేద్యము క్రింద ఉన్నందున ఇంకా ఎక్కువభూమిని వ్యవసాయము క్రిందికి తెచ్చే అవకాశము లేదు.

సాంద్ర వ్యవసాయమువల్ల ఫలసాయాన్ని పెంచాలి. మంచిరకము విత్తనాలు ఎరువులు వాడటము అభివృద్ధికర వ్యవసాయ పద్ధతులు అవలంబించడము నేద్యపు నీటి సౌకర్యము మొదలగు అన్నిహంగులు ఉండాలి రైతులకు ఇట్టి సౌకర్యాల ప్రభుత్వము సరైన అదనులో కల్పించాలి. మూడవ ప్రణాళికాంతానికి ఏటామిలియన్ టన్నుల రసాయనిక ఎరువుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడము వ్యవసాయోత్పత్తుల పెంపుదలకు అవసరము. శ్రీ పాటిల్ వర్ణించినంతసుందరంగా దేశ ఆహారపరిస్థితి లేకపోయినా సమీప భవిష్యత్తులో ఇంకా మంచిరోజులు రాగలవని ఆహార స్వయం సమృద్ధత సాధింపబడగలదని ఆశిద్దాం

[సిహెచ్]

సహకార సేద్యము శిక్షణ విభాగాలు

ఆంధ్రప్రదేశ్‌తోపాటు యేడురాష్ట్రాలలో యేర్పాటుచేయనున్నట్లు సమాజాభివృద్ధి ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 26

7 సహకార సేద్యము శిక్షణ విభాగాలు 196-63 లో రాష్ట్రానికొకటి చొప్పున ఆంధ్రప్రదేశ్, మద్రాస్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మైసూర్ రాజస్థాన్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలందు యేర్పాటు చేయబడును.

సమాజాభివృద్ధి ఉపమంత్రి శ్రీ ఎస్. డి. మిశ్రా లోకసభలో ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు పై సమాధానమిచ్చారు. మద్రాసులో సహకార సేద్యశిక్షణ విభాగం యిప్పటికే పనిచేయుట వారంభించింది. 1961-62లో యితర రాష్ట్రాలందు నెలకొల్పబడిన 7 శిక్షణవిభాగాలు 1962-63లో అధికార, అనధికార కార్యకర్తల కుశిక్షణనిస్తాయని మంత్రి తెలిపారు.

సహకారసేద్య ప్రచారకార్యక్రమ వివరాలను తెలియజేస్తూ 1962-63 లో 83 జిల్లాలందు నూతన పైలెట్ పథకాలు ప్రారంభింపబడునని, 542 సహకారసంఘాలు నిర్వహింపబడునని, 1961-62లో ప్రారంభించబడిన పైలెట్ ప్రాజెక్టుల క్రింది 244 సంఘాలు పూర్తిచేయబడాయని శ్రీ మిశ్రా శెప్పారు.

"పైలెట్ ప్రాజెక్టులందలిసంఘాలు గాక యితరప్రాంతాల్లో 1015 సహకార సేద్యం సంఘాలు ప్రారంభింపబడతాయి విజయవంతంగా పనిచేయు సహకార సేద్యము సంఘాలకై విజ్ఞాన పర్యటనలు నిర్వహింపబడుతాయి. ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయు విధానం విశేషీకరించ బడుతుంది.

థాయిలాండ్‌కు అమెరికా సేన సంపుట

లావోస్ పరిష్కారానికి తీవ్ర విఘాతంకల్గించిందని క్రుశ్చేవ్

మాస్కో, మే 26

అమెరికా థాయిలాండ్‌కు సేనల నంపినందున లావోస్ సమస్య పరిష్కారానికి తీవ్రవిఘాతం కలిగిందని రష్యా ప్రధాని క్రుశ్చేవ్ అన్నారు.

లావోస్‌లో పరిస్థితి విషమించి యుద్ధానికి దారితీయకుండా రష్యా ప్రభుత్వం కృషి

సీరియల్ ★ నవల

"బ్రతుకుబాట"

★ రచన: "భరణి" ★

5

ప్రకాశరావు ఉద్యోగంలో చేరి పక్షంరోజులు దాటింది. ఒక్కొక్కరితో పరిచయం ఏర్పడుతోంది. విద్యార్థులకి కూడా యిప్పుడిప్పుడే మంచి అభిప్రాయం కుదురుతోంది. బడుట ప్రపంచ శాన్ని చూస్తూ సాధక బాధకాలు ప్రత్యక్షంగా అనుభవిస్తుంటే కొలుగు పీడలను విడదీయటం వీలుకాని సమస్య అనిపిస్తుంది ప్రకాశరావు- మరచీ చెడూ పాలుపిళ్ళు మాదిరిగా కలిసిపోతున్నది. ప్రొద్దున్నుంచి సాయంత్రం వరకు వరుసగా అన్ని తరగతులలో ఎడతెరిపి లేకుండా పాఠాలు చెప్పటం వలన అలసటనిపించింది. అయితేనేం కొత్త ఉద్యోగం- పరిచయ పుస్తకాలు పుచ్చుకొని ఉపాధ్యాయుల విశ్రాంతి గదిలో కాలుపెట్టాడు.

గది మధ్యన గుండ్రని బల్ల, దాని చుట్టూ అందరూ కుర్చీలు వాల్చారు. రెండు మూడు అలమార్లనిండా ఏవో పుస్తకాలు, విద్యార్థుల నోటుబుక్కులు, ఉపాధ్యాయుల కాఫీ ప్లాస్కులు, టిఫిన్ కారియర్లతో నిండివుంది. ద్వారకాశిలికి ఎదురుగ్గా రావుబహద్దూర్ వేంకటరావుగారి పెద్ద ఫొటో గోడకు తగిలించబడివుంది. ఆ చిత్రపటానికి రెండువైపులా; భూత కాలపు, వర్తమాన కాలానికీ నాయకుల ఫొటోలు వ్రేలాడుతూ ఉన్నాయి. అన్నిటిమీద అరంగుళం మందన దుమ్ము కొట్టుకొని వుంది. తమ తీరికాలకి కాలం కాను నరిపోకపోతే ఈ చిత్రపటాల సేవకూడా? అనిఅనుకొని వుంటారు అధికారులు. కొందరు ఉపాధ్యాయులు కిటికీలదగ్గర కూర్చొని కబుర్లు చెప్పుకొంటూ; సిగరెట్లు కాగిస్తూ కాలక్షేపిస్తూ కాలావధిక కుదుపుతూ కూర్చున్నారు. ఒకరిద్దరు ఈ [illegible] కలలు కంటున్నారు. మరో ముగ్గురు గుండ్రని బల్లమీద కూర్చొని [illegible] చెప్పుపంటూ కాంపోజిషన్ పుస్తకాలు దిద్దుకొంటున్నారు. సరిగ్గా [illegible] పెట్టిపేయబడ్డ కుర్చీలన్నీ ఆక్రమించి ఉత్తరీయంతో [illegible] బల్లచిగ్గరికి [illegible] కూర్చొని [illegible] ప్రకాశరావు.

"ఏమండి ప్రకాశరావుగారు [illegible] పాలేమిటి" అన్నాడు [illegible] తిట్టూ పిలుస్తూ. రామమూర్తి గారు ఉపాధ్యాయుడు. యాభై సంవత్సరాలకి పైగా వుంటుంది వయసు. పాతికేళ్ల సర్వీసు మూటగట్టేసుకున్నాడు. వయసుకు తగ్గ గంభీరత వుంది. విశాలమైన ఫాలంమీదవరుసబొట్టు,అదొరకమైన ఆహంభావ చిరునవ్వు మొహాన కాండవిస్తూ ఉంటుంది. అతనిని గురించి ప్రత్యేకంగా తెలుసుకొనే అవసరం యిక్కడలేదు.

"అ.....అంతా క్షేమమే" అన్నాడు ప్రకాశరావు ముక్తసరిగా.

"ఊ" కాంపోజిషన్ పుస్తకాలు ప్రక్కకి పెట్టుతూ "అబ్బ...అబ్బా" ఈ అడ్డగాడిదలకి మాతృభాష ప్రస్తుతం రాజకీయ భాష తెలుగు వాళ్ళయటంకూడా రాదండి" అన్నాడు రామశాస్త్రి. ప్రకాశరావువైపు నగారవంగా చూస్తూ. ప్రకాశరావు నవ్వి ఊరుకొన్నాడు.

"నే చెప్పేదిమిటంటే స్కూల్ ఫైనల్ ప్యాసయినా ఈ గాడిదలకి ఒక్క వాక్యంకూడా రాయడంరాదు" నుందరం. "అవును శాస్త్రి... అంతేకా...దైవ బి. ఏ. ప్యాసయిన మొనగాళ్ళకి మాత్రం వచ్చునంటావా" అన్నాడు నుందరం ప్రకాశరావుని పిరగా చూపించి కన్ను గీటుతూ. "తేమగ్గా వుంది నుందరంగారు గాడిదలకి కూడా చదువొస్తే మన ఉద్యోగాలు మానేసి వాటిదగ్గరకే విద్య వర్ధిల్లేందవలసిన అవసరం కలిగేది" అన్నాడు అప్పుడే గదిలోకి అడుగు పెట్టిన రామరావు. రామారావుని చూసి శాస్త్రి మొహం చిట్లించుకొన్నాడు. రామారావు ప్రయాసకుడు. పాతికేళ్ళ ప్రాయం ఉంటుంది. బి. ఏ. పూర్తి చేసి, ట్రయినింగ్ కూడా చదివి ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించాడు. కొద్దిగా ఆస్తిపరుడు కూడా.

"విద్యార్థులకి చదువు రాకపోవటం ఎవరి తప్పుంటారు" అన్నాడు ప్రకాశరావు- శాస్త్రివైపు చూస్తూ. అంతా ఆదోలా ఒకరి మొహాలు ఒకరు చూసుకొన్నారు. ఈడి నైర్లో చదుకొని వార్తా పత్రిక తిరిగేస్తున్న గౌరీశాధం రామశాస్త్రి వైపు వక్రార్థంగా చూశాడు. ఎవరూ సమాధానం చెప్పలేదు. "అదేదో మీరే శెలవియ్యండి" అన్నాడు గౌరీశాధం వార్తా పత్రిక మడిచి పేలపాకేస్తూ. ప్రకాశరావు మాటకి అడ్డువస్తున్నందుకు క్షమాపణ కోరుతూ "పాఠాలు చెప్పవలసిన పద్ధతిలో చెప్పకపోవటంవలన" అన్నాడు రామారావు.

"వి. వి.....అంటే పాఠాలు చెప్పటం మాకు చేతకాదంటారా? అన్నాడు శివరావు. ఇక్కడ శివరావును గురించి కొంత టూకీగా తెలుసుకోవటం అవసరం. శివరావు ఇంగ్లీషు మేష్టారు. షెల్లీ, కీట్స్; అయన అభిమాన కవులు. ప్రపంచంలో ఉన్న సాహిత్యమంతా వీళ్ళలోనే కాబోలు పడిపోయుండింది. అని యితని అభిప్రాయం కొద్దిగా ఆస్తిపరుడు. ఆధునిక నాగరికతాపిశాచి, పది సంవత్సరాల సర్వీసు ఉంది"

"అదికాదు అసమర్థత మూలించటం లేదు. తన్ను విజ్ఞాన సంపత్తినిమూర్తిగా విద్యార్థులకి అందచేయటం లేదు" అన్నాడు రామారావు.

"ఛేవ్ రామారావు. యువకుడైనా మాట జేర్పతతి తనం కూడ వుంది" అన్నాడు గౌరీశాధం.

"రామారావు చెప్పిన అభిప్రాయం సమంజసంగా వుంది' అంటూ ప్రకాశరావు రామారావు వైపు అభినందన పూర్వకంగా చూశాడు.

"ఏకాభిప్రాయం కుదరటంలో గూడార్థం నే గ్రహించ లేకుండా ఉన్నాను" అన్నాడు సుందరం శాస్త్రి వైపు చూస్తూ.

"గూడార్థాలు, నిగూఢార్థాలు; యేవో ఉన్నాయని బాధ పడనవసరం లేదు నుందరంగారు! "అన్నాడు రామారావు సూటిగా సుందరం కళ్ళలోకి చూస్తూ.

"ఏకాభిప్రాయం అన్నా అభిప్రాయం అన్న ఉద్దేశంతో కాక; నాకు రామారావు చెప్పినదానిలో యెంతో నిజం ఉన్నట్టుగా తోస్తుంది" అన్నాడు ప్రకాశరావు.

"ఆ విషయాలు అలా ఉంచండి. నేనొక్క విషయం అడుగుతా చెప్పండి. వచ్చే డెబ్బై రూపాయలతో సంసారబాధలనుభవిస్తూ; యాభైమంది అడ్డపైన 'వెధవలకి చదువు చెప్పటం ఎలా సాధ్యమవుతుందో చెప్పండి?" అని గౌరీశాధం అందరివైపు గర్వంగా చూశాడు.

"ధళే ధళే అదిపాయింట్, ఆయువు పట్టుమీద దెబ్బ" అంటూ యెగిరి గంతేసి గౌరీశాధం పీపుమీద తట్టాడు మూర్తి. "ప్రకాశరావుగారు.....మా గౌరీశాధం యెప్పో డబ్బు విషయం చెప్పాడు. ఆ విషయం కూడా అలా వదిలేద్దా. ఇందాక మీరన్న విషయాన్నే తీసుకొండి చెప్పేవిధంగా చెప్పక పోవటం అశేషమంది ట్రయినింగ్ కాని ఉపాధ్యాయులు కూడా ఉపాధ్యాయ వృత్తికి రావటంవలన విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్నాయి. అని అంటే తప్పు లేదనుకుంటూ?" అని అన్నాడు సిగరెట్టు పొగలు దట్టంగా వదల్తూ "బరీనుడ్.....ఏబ్సలెంట్" అన్న అరుపులు. కరతళామరధ్వనులు మిన్నుముట్టినయ్-ప్రకాశరావు నివ్వెరపోయి అందరి మొహాలు కలియజూశాడు.

"ఓ హో మూర్తిగారా! ట్రయినింగ్, ట్రయినింగ్ అని అంటున్నది. మీ మనసు నొప్పించకపోతే ఒక్క విషయం సూటిగా అడుగుతా! మీరు రోజూ విద్యార్థులవ ట్రయినింగ్ పద్ధతులలోనే బోధిస్తున్నారా?" అన్నాడు రామారావు.

మూర్తి అటూ యిటూ చూశాడు. ఆలోచనల తుణపాటు స్ఫురించినయ్. "తూర్తిగా ట్రయినింగ్ పద్ధతుల్లోనే కాకపోయినా కనీసం అందుకు: పది సంవత్సరాల సర్వీసైనా వుండాలి"

"అంటే ట్రయినింగ్ అనేది కేవలం అలంకరణకోసమేగాని ఉపయోగార్థం కాదన్నమాట. అంతేకా అన్నాడు" రామారావు. మూర్తి కళ్ళలోకి చూస్తూ.

"అవును సర్వీసు యెంతఉంటే అంత అనుభవం వృద్ధి అవుతుంది" అన్నాడు శివరావు.

"ఓ హో.....అదా సంగతి- కేవలం సర్వీసునుబట్టి అనుభవజ్ఞానం వచ్చేటట్లయితే ఈ పాఠాల గోదలికి మనకన్నా ఎక్కువ అనుభవం వుందని గ్రహించండి" అన్నాడు రామారావు పక పకా నవ్వుతూ- శివరావుకి పళ్ళు మండిపోయింది- నోటమాట పెగల్లేదు- కొరకొరా చూస్తూ-వెళ్ళిపోయాడు- అందరూ శివరావుని పాషభూతితో చూశారు- "ప్రకాశరావుగారూ మీరు అన్ని పీరియడ్లు ఓపిగ్గా చెబుతున్నారని విద్యార్థులు మిమ్మల్ని అభినందిస్తున్నారని అంటున్నారు" అన్నాడు రామారావు, యెంతో అభిమానంతో ప్రకాశరావు మాట్లాడలేదు.

"అవును మరి పాపం కడుపుకోసే పోతుందా? కొత్త విద్వాంసుడు పొద్దారగడుట" అన్నాడు రామశాస్త్రి- గౌరీశాధం, మూర్తి ఫక్కున నవ్వారు- "అవును అంతా విద్వత్కళ్ళమే- కాకపోతే కొందరు సర్వీసున్న విద్వాంసుళ్ళు; మరికొందరు సర్వీసులేని విద్వాంసుళ్ళు- అంతేగా" అన్నాడు రామారావు- మూర్తి, రామశాస్త్రి, గౌరీశాధం మొహాలు తెల్లబారినయ్- ప్రకాశరావు తిరునవ్వుతో బయటికి నడిచాడు. అతను వెంటనే రామారావు బయలుదేరాడు- అంతామందు వెనకగా తలోదోవకా నిష్క్రమించారు-

6

ప్రకాశరావు ఉద్యోగంలో ప్రవేశించి నెలరోజులైంది. సంవత్సరంపాటు గాలించగా, గాలించగా ఉద్యోగం దొరికింది. కాధ్యతను గుర్తించి పనిచేసే వాళ్ళకి యెంత తిన్న ఉద్యోగమైనా యజ్ఞదీక్షవంటిదిగా వుంటుందిగా- వచ్చే జీతంతో తన సంసారాన్ని చక్కబెట్టుకోవాలి- అప్పుడొంక చినిగిన దుస్తులు, కుక్కిమంచం-యిదే జీవితంలో నిత్యం దర్శనమిచ్చేవి- భోగ విలాసాలు, ఆనంద వినోదాలు రహితమైన, నిరాడంబర జీవితం బడిపంతులుది- పూట, పూట, వెళ్ళబుచ్చుకొంటూ రోజులు వెళ్ళబుచ్చుతేనే బడిపంతులుకి జీవితం దొర్లిపోతుంది- ఎక్కడా ఏ ఉద్యోగం దొరకని వాళ్ళంతా ఉపాధ్యాయ వృత్తిలోకి దిగుతూంటారు- అందుకే ప్రతుకలేని వాడు బడిపంతులని అంటారు- సాధారణంగా ఉపాధ్యాయులలో, ఉత్సాహం నవచైతన్యం; విశాసం సాధారణంగా కనిపించవు- యుగయుగాల చానిసత్వంలో స్రుగ్గిపోతున్నట్టుగా కనిపిస్తారు- తొలాంటి విషయాలనుగురించి ప్రకాశరావు అప్పుడప్పుడూ ఆలోచిస్తూ వుంటాడు- కష్టాలను ధైర్యంగా అదుకొనేప్పుడే హృదయం వికసించి పరిమళించేది- దేనికి నాయకులు యెంత ముఖ్యమో; ఉపాధ్యాయులు కూడా అంత అవసరం-

"ఇదిగో శాంబూలం.....ఏకోదీర్ఘంగా ఆలోచిస్తున్నారే?" అంది శారద. ప్రేమ పూరితమైన చూపులతో ప్రకాశరావును చూస్తూ.

"ప్రత్యేకమైన విషయం గురించి కాదు శారద. ఉపాధ్యాయుడి కడగండ్లు తలుచుకొంటే నిద్రకూడా పట్టదు" అన్నాడు శాంబూలం అందుకొంటూ. వంకకి తగిలించి వున్న ఉత్తరీయం తీసి దులుపుకొని, చొక్కా చిరుగు కనిపించకుండా కప్పుకొన్నాడు. శారద హృదయం తివుక్కుమన్నది. "ఇలా చూడండి... ఒక్క విషయం" అంటూ శారద ప్రకాశరావు దగ్గరకి జరిగి ఉత్తరీయం సర్దుతూ. శారద కళ్ళలోకి కృతజ్ఞతగా చూస్తూ నిలబడ్డాడు ప్రకాశరావు. శారదలో సహజంగా వున్న రూపురేఖలు ప్రేమజీవిత ప్రభావంవలన యింకా చెరిగిపోలేదు. అమృత వర్షం కురుపించే నిర్మల ప్రేమమైన శారద చూపులు ప్రకాశరావుకి ఒక అనన్యమైన జ్యోతిగా కనిపించింది. "మీకు ఈ రోజు జీతం రాగానే రెండు ధోవతులు, చొక్కాలు మీరు కొనుక్కోవాలి. అదే నా కోరిక"

ఫక్కున నవ్వాడు ప్రకాశరావు. "ఏం అలా నవుతున్నారేం?" అంది శారద ఆశ్చర్యంగా చూస్తూ.

ఏంలేదు నీ కోరిక చెల్లిస్తే..... ఒక పక్షంరోజులు మాత్రం నవ్వూ పిల్లలు పస్తులుండాల్సి వస్తుంది".

"అంత అవసరమైతే అలాగే ఉంటాము"

"అవును నవ్వుంటావు. నన్ను లోకం ఆడిపోసుకుంటుంది. నవ్వూ పిల్లలు పస్తులుంటే; నేను మాత్రం పెళ్ళికొడుకులా పోయిగా కొత్త బట్టలతో తిరగగలనా?"

"మీరు నలుగురిలో తిరిగేవాళ్ళు; మేము నాలుగు గోడలమధ్య ఉండే వాళ్ళం. మేం యెలాగున్నా ఫరకా లేదు. అందుకే మీరు కొనుక్కోవాలని కోరేది" అంది శారద కేరింత మీదనున్న పుస్తకాలు చేతికి అందిస్తూ శారద మాటలకి ప్రకాశరావు నవ్వుకొన్నాడు. చిరిగిన చెప్పులు కాళ్ళకి తగిలించుకొన్నాడు. వీధిలోకి వెళ్ళబోతుంటే ఆడుకుంటున్న కాలు జారగెత్తుకొచ్చి; "నాన్నా...నాన్నా... నాతో ఆడాయివ్వవూ" అని నిలదీశాడు. ఒక్క తిరునవ్వు నవ్వి, కాలు తల నిమురుతూ చేబులో చేయిపెట్టి చిన్న గోనసంచీలాంటి కేబును గాలించాడు. అక్కరాలేదు-రెండు నయాపైసలిళ్ళ వచ్చింది. చేతికిచ్చాడు. "నాన్నా...ఖాదీ...చెల్లదు" అని బిక్క మొహంపేశాడు కాలు. "అంతే నాయింత్రం అణాయిస్తాలే" అని చెప్పి చెప్పి నడిచి వెళ్ళిపోయాడు. ఆ రోజు శనివారం కనుక మధ్యాహ్నం బడివుండదు. అందులో జీతాలు యిచ్చే రోజుకూడా. మూడు నెలలనుండి జీతం లేకపోవటంతో ఉపాధ్యాయుల ఆర్థిక చెప్పుతరంకాదు. పాత అప్పులు తీరుస్తేనేగాని కొత్త అప్పులు చేయటానికి వీలుండదు. పన్నెండు గంటలు దాటింది. విద్యార్థులంతా యిళ్ళకు పోయారు. ఉపాధ్యాయులంతా జీతాలకోసం హెడ్‌మాష్టారు గది మందు, మనుసుగా మాగారు. కొందరు జమాఖర్చుల పట్టిక తయారు చేసుకుంటున్నారు. కిల్లీ కొట్టుముండి; చెచ్చాల కొట్టువరకు చేసిన అప్పులు తీర్చాలి. జాబితాలో యెవరికీ పడిలి చెయ్యటానికి వీలుండదు. అప్పు యివ్వటానికి యెవరు నిరాకరించినా నిత్య జీవిత గమనంలో పట్టిష్టంధన యేర్పడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే అప్పు చెయ్యని ఉపాధ్యాయుడు పప్పు తినని బ్రాహ్మణుడు కనిపించడు. అప్పు పుట్టించ కలిగినవాడే ఈ రోజులలో బ్రతకగల్గినవాడు-

"నమస్కారం ప్రకాశరావుగారు. క్షేమమేనా?" అన్నాడు సుందరం పోడుంపీలుస్తూ.

"ఆ కులాసాయే"

"విశేషమేమిటి" ప్రకాశరావు యేమి మాట్లాడలేదు. ఏదో ఆలోచిస్తూ నిలబడ్డాడు.

"మొన్న మీరు శాస్త్రిగారితో వాదించిన విషయం గురించి యింటికెళ్ళి చాలాసేపు ఆలోచించాను. మీరు చెప్పింది. యెంతో సమంజసంగా వుందినుమా?" అన్నాడు సుందరం ప్రకాశరావువైపు ఆశ్చర్యకరంగా చూస్తూ.

ప్రకాశరావు సమాధానం చెప్పలేదు.

సమాధానం రాకపోవటం సుందరానికి నిరుత్సాహం కలిగించింది. మళ్ళీ యిలా అన్నాడు. "అసలు ఆ రామశాస్త్రిగారికి అమిత గర్వమండి. తనేదో అభినవ శ్రీనాధుడో లేక పోతన అనో నిరసిస్తుంటాడు. చక్కగా చెప్పారులెండి.....సమాధానం. ధళేగా తగిలినాయి చీవాట్లు"

"శారదా అనుకొంటే నేనూ రామారావు తమాషగా చెప్పుకుంటాము"

"కాకపోతే మీరు తమాషగా చెప్పుకోవటమా! మీరు గ్రాడ్యుయేట్- అతను పది తిరోమేగా"

"అలా అనకండి- ఆయన పండితుడు- పెద్దవాడు ఆయన వ్యక్తిత్వాన్ని గౌరవించాలన్న ఉద్దేశంతో నేనే మాట అనలేదు" అన్నాడు ప్రకాశరావు రామశాస్త్రిని నొప్పించినందుకు యెంతో విచారంగన బరుస్తూ-

"చాల్లేద్దురు మీ చాదస్తం- తిరోమణి, గిరోమణిన్నూ. ఈ కాలంలో ఓనమాలు రాని అన్నయ్యలంతా పండితులుగా చెలామణి అవుతున్నారు" ...అన్నాడు సుందరం విరగబడి నవ్వుతూ-

ఇక యెంత చెప్పినా లాభంలేదని గ్రహించి ఊరుకొన్నాడు ప్రకాశరావు-

తన మాటలు రుచింపలేదని తెలుసుకొన్నాడు సుందరం-

"ప్రకాశరావుగారు మీవల్ల కాకోచిన్న సహాయం కావాలి- అడగటానికి యెంతో సిగ్గుపడుతున్నాను." అన్నాడు సుందరం మొహం వేలాడేసి.

"సిగ్గు పడటమేమిటి? చెప్పండి వీలయితే తప్పక సహాయం చేస్తాను."

"మరేంలేదు- ఈ నెల మా అబ్బాయి పుట్టింటికి పంపించాలని అనుకొంటున్నాను. వాళ్ళ కాకగారికి సీరియస్‌గా ఉన్నదట. ఒక్క పది రూపాయిలు యిస్తే.....మళ్ళ వారంరోజులలో యిచ్చేస్తాను!"

"ఇంత భాగ్యానికి మీరుఅంత ఫీల్ అకాలా. అవసరం యెవరికైనా కలుగుతుంది- జీతంపుచ్చుకుని ఇస్తాను లెండి" అన్నాడు ప్రకాశరావు.

లోపలినుంచి గుమాస్తా కర్ర పిలవగానే వెళ్ళాడు- ప్రకాశరావుకి. "ప్రకాశరావుగారు యిక్కడ యీ బిళ్ళమీద సంతకంపెట్టి జీతం పుచ్చుకోండి" అని కర్మకలం అందించాడు. సంతకంపెట్టి జీతం అందుకొన్నాడు ప్రకాశరావు. రెండుసార్లు లెక్కపెట్టాడు. సరిగ్గా అరవై రూపాయలు ఉన్నాయి- ఆశ్చర్యం వేసింది- సంతకంపెట్టింది ఎనభై రూపాయలకి పుచ్చుకొంది అరవై రూపాయలు.

"కర్మగారు యిది మీరు లెక్కపెట్టండి యిరవై తక్కువుగావున్నట్టుంది-" ప్రకాశరావు వైపు తలెత్తి చూచి చిరునవ్వు నవ్వాడు. "మీరు యిలారండి" అని చేయిపుచ్చుకొని పక్కకు తీసుకెళ్ళి రహస్యంగా ఇలా అన్నాడు." కష్టపడి హెడ్‌మాష్టారు మీకు ఉద్యోగం యిప్పించారు. మీకు వచ్చే జీతంలో మీరు వారికి యిరవై రూపాయలు యిస్తే సేం? మీకు మిగిలినంతే మీజీతం అయికూంటే సరిపోతుందిగా?: రెండు మూడు నెలలు మాత్రమే వారు పుచ్చుకొనేది. కొత్తగా కేరిన వారికందరికీ యింతే- యీ విషయం యెవరికీ తెలియనివ్వకండి. వెళ్ళండి."

ప్రకాశరావు నివ్వెరపోయాడు- కోట్టే చేతిలో పడకముందే గ్రద్ద కొంత తన్నుకు పోయింది- సుందరం గేటులో కాపలా కాస్తూనిలబడ్డాడు- ప్రకాశరావును చూసి నవ్వాడు-

ప్రకాశరావు నవ్వలేదు- మరో మాట మాట్లాడకుండా చేతిలో పది రూపాయలు పెట్టి యింటి ముఖం పట్టాడు.

(ఇంకావుంది)

శ్రీ చిలుకూరి రామమూర్తి శాస్త్రి మృతి

నిడదవోలు, మే 26

కొవ్వూరు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలో అధ్యాపకులుగా 20 యేండ్లు పాటు పని చేసి ప్రముఖ ఉపాధ్యాయులుగా పేరుపొందిన శ్రీచిలుకూరి రామమూర్తి శాస్త్రి యీనెల 15 న మృతి చెందారు. ఆయనకు భార్య, యిద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కలరు.

చిత్తూరుజిల్లా నరహరిపేటలో హైస్కూలు భవనానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ నెల 18 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తున్నారు. ఈ చిత్రంలో వ్యవసాయ మంత్రి ఎ. బలరామిరెడ్డినికూడా చూడవచ్చును.

ద్వంద్వాతీతమ్

శ్రీ కమ్మిశెట్టి వేంకటేశ్వరరావు

పక్షాలు విప్పుకుని పంజరాలెత్తుకుని
ఎటటికో ఎగిరిపోతున్నాయి విహంగాలు
కళ్ళాలు త్రెంచుకుని రౌతులను వంచుకుని
ఎక్కడెక్కడో త్రిప్పుతున్నాయి గుర్రాలు

మానవుని చేజారి పారదంలా పారి
పోతున్నది మనస్సు
పరుగెత్తి వేసారి విసుగెత్తి దిగజారి
పోతున్నాడు మానవుడు

లోకం రోగాల పుట్ట
లోకానికి అశాల వార్ధక్యం
లోకానికి చత్వారం
ఇది వెలుగుకాదు చీకటికాదు

రెంటికి అతీతమైన ఎదో వింత శాంతి
శాంతి కాని శాంతి జల్లు కురుస్తోంది
సమత కాని సమత వెల్లి విరుస్తోంది
సుఖ దుఃఖాలు వసంతాలాడుకుంటున్నాయి

సత్యా సత్యాలు ఊరినీరాలవలె ఏకమైనాయి
న్యాయా న్యాయాలు ప్రేమించుకుని
అద్వైత గీతాలు ఆలపిస్తున్నాయి
అందమైన అవ్యక్తమైన

శాంతి ముసుగు కప్పుకుంది
అందరూ దొంగలై పోయారు
హాయిగా దోచుకుంటున్నారు
మనిషి ఇక అజ్ఞాని కాలేడు

మనిషి దివ్యజ్ఞాని కాబోడు
మనిషి మనిషిగనైన మనలేడు!!
మనిషి మనిషిగనైన మనలేడు!!

నానా జాతి జంతు వర్గం

హెంబర్గ్ జూవిశేషాలు

హెంబర్గ్(జాద్) మే 25

హెంబర్గ్ నగరం చక్కని జర్మనీకి ముఖ్యద్వారం. నగరం జనసమ్మర్దంతో కూడుకుని యున్నది. పైగా ప్రఖ్యాత రేవుపట్టణం అవడం వల్ల ఎల్లప్పుడు వచ్చే పోయే జనాభాకూడా ఎక్కువయే. అట్టిపగరంలో సూరేళ్ళనుండి జన బాహుళ్యాన్నాకర్షిస్తుంది. "కార్ల హెగెన్ బేక్‌జూ" ఈ జూప్రపంచంలో పేరుపడ్డ జూలన్నిటిలోనూ అగ్రస్థానం వహించింది. ఇది చరిత్ర ప్రసిద్ధం లేకుండా నిర్వహించబడే వైయక్తిక సంస్థ. అతి చాకచక్యంగా నడుపబడుతున్నది. ప్రతిఏడాది ఏవో కొత్త కొత్త జంతువులు జూ సంపదలో చేర్చబడుతూనే ఉంటాయి. కార్ల హెగెన్ బేక్‌కంటెనికి చెందిన వేటగాండ్రు, జంతువిజ్ఞానులు ప్రపంచం ఎక్కడ ఎప్పుడు కొత్త జంతువు దొరుకుందా అని చూస్తూనేఉంటారు. కొలెంబో దీవుల్లో ఉండే పెద్ద ఎలుగుబంట్లను, జపానులో దొరికే ఫ్లామింగో పక్షుల్ని, దక్షిణాఫ్రికాలో లభించే వైల్డ్‌బీస్ట్‌ని, ఉష్ణమండలపు టడవుల్లో ఉండే కొండ చిలువల్ని సేకరించి జూలలో ప్రత్యేక స్థలాల్లో పోషిస్తారు. ఒక్కొక్కప్పుడు నిర్బంధించబడిన జంతువులు జూలో గర్భం దాల్చి ఈనడంకూడా పరిపాటి. జూ నిర్వాహకులు విదేశాలలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి ఆయా దేశాల్లో ఉండే జంతువుల్ని వినిమయపద్ధతిని సేకరిస్తూ ఉంటారు. ఈ విధంగా జూలోని జంతుసంపద సాధారణ వైవిధ్యంతో పెరిగిపోతుంది.

హెగెన్ బేక్ జూలోజంతువుల్ని ఆరు బయట ప్రదేశంలో జాలి ఇష్టం వచ్చినట్లు తిరిగ నివ్వడం జూ నిర్వహణలోనే ఒక విశిష్టత. జూలోమధ్య "జపానదీవి" అనుపదేశం ఉంది. పాదల మధ్యనుండి ఎరుపు రంగు ద్వారం దూరానికి కనిపిస్తూ ఉంటుంది. ఆ చుట్టుప్రక్కల దృశ్యం అంతా సులాబీరంగు ఫ్లామింగోలతో తెలుపు-పసుపు పెన్గ్విన్ పక్షులతోను నిండి చూడ్డానికి మనోహరంగా ఉంటుంది. అటు వెళితే "జాడీ"అనే పేరుగల వాల్‌రస్, అరవైపాలున కేల డచ్ సూర్యులు విలువగల ఇండియన్ యానీకార్న్ జిరాఫీ కాంపౌండ్‌లో ఉన్నాయి. ఒక ప్రక్కనురాతితో చెక్కబడిన రాక్షసుల్లా అనుపడే అడివిమానుల ప్రతిమలున్నాయి. మరొక ప్రక్క పెమర్లు అడవి కోళ్లు, కొండగలు, అందవికారంగా ఉండే పంపా కుందేళ్లు, నిప్పుకోళ్లు, దుప్పులు, ఇండియను ఆఫ్రికను ఏనుగులు తిరుగుతూ ఉంటాయి. ఉష్ణమండల జంతువులకై ప్రత్యేకించబడిన "ట్రోపేరియమ్"లో గజ కూర్మాలు, ఊసరవెల్లులు, బల్లి, విషసంబంధమైన పాలెపురుగులు, పాములు ఉంటాయి.

ఈ "జూ" వ్యవస్థ కార్ల హెగెన్ బేక్ పేరుతో నుడిపబడి ఉంది. ఈయన 1844 లో హెంబర్గులో జన్మించాడు. అతిలో హెగెన్ బేక్ ఒక పెంపుడుజంతువులు దుకాణాల్ని నిర్వహించాడు. ముఖ్యంగా సీలు చేపల్ని అమ్మేవాడు. కొన్నాళ్లకిఅతను "సర్కస్"ను కొనడానిని నిర్వహించాడు. 1907 లో "స్టెల్లిన్గర్ జూ కార్ల హెగెన్ బేక్"గా రూపొందించాడు. అతిలో ఈజూని "ఆఫ్రికన్ దృశ్యం" "ఆర్కటిక్ దృశ్యం" అని రెండు భాగాలుగా చేసాడు. ఇది క్రమాభివృద్ధి జెందినది. నేడు జూ నంతా చూడ్డానికి మనుషు బదుపైళ్లువడతాయి. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు ప్రపంచ పలుమూలలనుండి అనేక రకాలుగా విజ్ఞానాన్ని కల్పించే జంతువుల్ని కార్ల హెగెన్ బేక్ సేకరించాడు. కార్ల హెగెన్ బేక్ జూ నిర్వాహకుడుగా ఖ్యాతినొందేడు. ఈయన కుమారులు దీని గుర్తితిని ఫ్రాంక్‌ఫర్టు ఆక్ మెయిన్, కోపెన్ హేగన్, లండన్, పారిస్, అమస్టర్‌డామ్,న్యూయార్కు జూ లాటిక్ సొసైటీలలో నర్యత్యం ఇచ్చి గౌరవించారు. కోమనగరంలోని జూ నిర్మాణంలో అయనకుమారుడు పాల్గొని చక్కని కార్యాన్ని నిర్వహించి నిర్మాతల మన్ననలకు పాత్రుడైనాడు. షికాగో, పెయింట్ అయిన నగరాల్లో నిర్వహించబడిన ప్రపంచ ప్రదర్శనలకు కార్ల హెగెన్ బేక్ మరుగుపెయ్యి జంతువుల్ని పంపేడు.

గత యుద్ధసమయంలో మనుగడ జూసంపదలో 80 c/o వినాశనిధ్వంస పర్యవసానాలకు గురియైదచ్చిపోయాయనీ, అయితే 1948 లో కార్ల హెగెన్ బేక్ కుటుంబమువారు శతవార్షికోత్సవ సందర్భంలో జూ సంతతిని పునర్నిర్మించి మరల క్రొత్త క్రొత్త జంతువుల్ని సేకరించారు.

1950 నుండి హెగెన్ బేక్ జూ ప్రతినిధులు ప్రపంచ పలుమూలల్లో క్రొత్త క్రొత్త జంతువులకై గాలిస్తున్నారు. 1956 లో నిర్మించిన "పక్షి గృహము" చూపరుల మన్ననలందుకుంది. భారత ప్రభుత్వంచే కూడ ఈ జూ నిర్వాహకుల న్యూఢిల్లీ జూ నిర్మాణంలో సలహాలివ్వడానికై నియోగింపబడినాడు. తొలిసంవత్సరం క్రితంగా జూలో పొట్టి ఆంబోతు, పర్షియన్ గాడిదల్ని సేకరించి ప్రదర్శిస్తారు. వైయక్తిక రంగంలో నిర్వహింపబడే జూ ఇది ఒక్కటే. వ్యవస్థాపకుని సంతతి వారు జూని యథేచ్ఛగా ఖర్చుపెడుతున్నారు. అనేకద్వీపాలు దుల్ని, చతుష్పాదుల్ని పోషించడానికి అవసరం సంవత్సరానికి మనుగడ ఒక లక్ష డెబ్బై కిలోగ్రాముల ధాన్యం, మాంస్పేశీల కిలోగ్రాముల బంగాళదుంపలు, రెండు లక్షలఏభైకేల కిలోగ్రాముల కూరగాయలు, డెబ్బైవేల కిలోగ్రాములచేపలు, రెండులక్షల కిలోగ్రాములగడ్డి, ఒక లక్షకిలోగ్రాముల మాకలు, ఎనిమిదివందల కిలోగ్రాముల ప్రొద్దుతిరుగుడు గింజల పప్పు కావాలి- (యు పి-యస్-)

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు 14/-
మూడు నెలలకు	...	రు. 7/
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువ కాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,

గోలకొండ పత్రిక.

మహిళా లోకం

మహిళలు: పుస్తక ప్రపంచకము

ఆధునిక మహిళ తాను కూడా ప్రపంచంలో పురుషునితో పాటు, గృహ విషయాలలోనే కాక, చాలా యితర రంగాలలో పాల్గొని, తన శక్తి ప్రభావములు నిరూపించుకుంది. నేడు కొన్ని దేశాలలో, కొన్ని రంగాలలో వారు ప్రత్యేకమైన విశిష్టత సాధించి, ఆ రంగం అంతటిలోనూ తమ ప్రాబల్యం ఏర్పాటు చేసుకుంటున్నారు. పశ్చిమ జర్మనీలో ముఖ్యంగా వారు, పుస్తక ప్రచురణ, విక్రయ రంగాలలో ప్రధాన స్థానం గడించుకున్నారు.

పశ్చిమ జర్మనీలో చాలా పుస్తక విక్రయశాలలను, ఒకే ఒక వనిత నిర్వహిస్తుంది. పుస్తకాలు అమ్మడంలో వారు కొనుగోలుదారుల మనస్తత్వాలు చక్కగా గ్రహించి, వారికి కావల్సిన పుస్తకాల గురించి వారితో చర్చించి చాలా పుస్తకాలను అమ్మగల్గుతారు.

యుద్ధానంతరం దేశంలో కల్గిన సాంఘిక పరివర్తనల ఫలితంగా, జర్మన్ మహిళలు, అంతవరకూ పూర్తిగా పురుషులే నిర్వర్తిస్తున్న చాలా రంగాలలో ప్రవేశించారు. ఆ దేశంలో ప్రాథమిక పాఠశాలలు, పుస్తకశాలలు నేడు పూర్తిగా మహిళల వశం అయ్యాయనే చెప్పవచ్చు. పదేళ్ళ క్రితం, పెద్ద కుటుంబాలకి చెంది, ఇంట్లో పనిలేక, కాలక్షేపానికి ఏదో పని చేస్తూ కూర్చోవచ్చునని, కొద్దిమంది మాత్రమే పుస్తకశాలలలో అప్రెంటిస్‌లుగా పనిచేసేవారు అటు వంటిది నేడు వీరిలో కాల్గింట మూడు ఎంతవరకూ సామాన్య కుటుంబాలకి చెందినవారు వృత్తికోసం పనిచేస్తున్నారు.

నేడు అన్ని వయస్సులకీ, అన్ని తరగతులకీ చెందిన యింతమంది కాలికలు, మహిళలు, ఎందుకీ పుస్తక ప్రచురణ, విక్రయశాలలకి ఎగబడుతున్నారో తెలియడంలేదు. బహుశః అది కూడా ఒక "ఫేషన్"గానో జ్ఞానసంగరంగానో తయారయి, జర్మన్ మహిళలని ఆకర్షిస్తోంది. అంతేకాక వారి అభిరుచులకు అణుగుణ్యమైనదిగా కనబడుతోంది. విశ్రాంతి కుదిపల్సిన మనస్తత్వాలు, పిరిమి, కొనుగోలు దారుల ఆభిరుచులు గ్రహించేశక్తి, చాకచక్యము మహిళలకి ఎక్కువగా ఉందేమో? జర్మన్ మహిళలు తీరంగములో ప్రత్యేకమ ఉద్యోగంగా కాక, తీవర్తకములోనే పాల్గొని ప్రచురణ శాలలని, పుస్తకాలాలని నిర్వహిస్తున్నారు. న్యూనిచ్ సంస్థలని మహిళలే నిర్వహిస్తున్నారు.

పుస్తకాల ముద్రణ సంస్థలలో మాత్రము ఆడవాళ్ళు ఎక్కువగా లేరు. కాని ఇక్కడ కూడా తమ భర్తలు నిర్వహించిన సంస్థలని వారు చనిపోయిన తర్వాత భార్యలే నిర్వహించడము జరిగింది. కాని వీటిలోకూడా ప్రూఫ్‌రీడర్లుగా చాలామంది మహిళలు పనిచేస్తున్నారు. జర్మనీలో లిక్కల ప్రకారము, అసలు పురుషుల కన్న స్త్రీలే ఎక్కువ పుస్తకాలు చదువుతారు- అందుచేత కొనుగోలు దారుల జాబితాలలో ఎక్కువగా స్త్రీలు పేర్లే కనబడతాయి- ఈకారణం చేతనే పుస్తకాలు ప్రచురించేసంస్థలు, ఏరకము పుస్తకాలు ప్రకటిస్తే అమ్మకము అవుతాయన్న విషయము నిర్ణయించడానికి మహిళలనే నియమిస్తారు

అంతేకాదు ఇతర భాషలనుంచి జర్మన్ భాషలోనికీ జర్మన్ భాషనుంచి ఇతర భాషలలోనికీ అనువదించే వారిలో మహిళలు ఎక్కువగా ఉన్నారు- పుస్తక ప్రచురణలో మహిళలు నిర్వర్తిస్తున్న ఈ ముఖ్య పాత్రవల్ల సాహిత్యములోనూ, సంస్కృత సాంప్రదాయాలలోనూ ఏమైనా మార్పులు ఉంటాయా అని అవి చాలామంది ప్రశ్నిస్తున్నారు. ఏవో కొద్దిమార్పులున్నా, మొత్తముమీద ఆడవారికి అభిరుచిమైన విషయాల మీద పుస్తకాలు ఎక్కువగా ప్రకటించడము జరుగుతోందన్న విషయం నిర్వివాదాంశం.

ఆత్మవికాసం

(శివ పేజీ తరువాయి)

తెలియజాలవు. కనుక వ్యక్తియోగ్యతలు, వాదాలు, సంఘ సంబంధాలు మొన వాటిని తీర్చి ముందుకు నడపించేది. ఆత్మవికాసమే. ఇది ఒక పాటితో వచ్చేదికాదు. ఆ జన్మాంతరం చేయవలసిన కర్మ ఇది. భారత సాంప్రదాయం దీని పూర్వజన్మ సంస్కారంగాకూడా ఎంచుతుంది.

ఇక చివరఒక్క ప్రశ్న వేసుకుందాం. ఏ స్థానంలోవున్నా వ్యక్తి ప్రవర్తనకు సూత్రాలేమైనా వున్నాయా అని. ప్రతి వ్యక్తికి తప్పనిసరియైన ధర్మాలు న్నాయి. వీటిలో స్వధర్మం మొదటిది. వ్యక్తి ఏ స్థానంలో వుండనీ స్వధర్మ నిర్వహణలో యోగ్యత, నిజాయితీ, అంకిత భావము చూపవలెను. డిగ్రీలు అనుభవం మొదలైన యోగ్యతలు కలవారు నిజాయితీ లేనివాళ్లుగా వుంటుంన్నారు. మంచివారు, యోగ్యులు అనబడే వారు పనిలో నైపుణ్యం లేని వారుంటుంన్నారు. అలాగే ఇది సాంస్థ అని దానికి తన జీవితం ఇవ్వ జూసేవారు చాల అరుదైపోతున్నారు. స్వధర్మాన్ని నిందుగా పాలించ దలచిన ఆత్మవికాసి ఈ మూడు సూత్రాలను అనుక్షణం అనుసరిస్తాడు- యోగ్యత నిజాయితీ; అంకిత భావము. ఈ ధర్మము మీదనే ఆర్థశాస్త్ర మోక్షములు ఆధారపడి వుంటాయి-

రెండవది, గృహధర్మము. సంఘమునకు ఆది, అంతము కుటుంబమే. కట్టుబాట్లు సాంప్రదాయము అక్కడే నిర్ధారణ కావాలి. శివరకు విశాల ప్రపంచంలో ఎన్ని ఎన్ని విప్లవాలు చెలరేగినా- అని కుటుంబ సంబంధాల్లో విలీనం కావాలి- కనుక వ్యక్తి తన కుటుంబంయెడల తన శ్రద్ధ తీసుకుంటాడు. పిడ్డల్ను యోగ్యులుగాను అర్హులుగాను చేసి వారి వారి జీవనాలకు పంపించే నిత్య విద్యాలయం ఆది. నిజంలో మన విశ్వవిద్యాలయాలకు తీసిపోనిది కుటుంబం. దీని పవిత్రతను, విశాలత్వాన్ని, విశాసాన్ని తండ్రి, తల్లి దీక్షతో పోషించవలసి వుంటుంది. స్వధర్మం ఎంత ముఖ్యమో గృహధర్మం గూడ అంత ముఖ్యమే-

మూడవది-సంఘధర్మము దేశధర్మము, స్వధర్మము, గృహ ధర్మము ప్రతివాడు చేయవలసి యుండగా, సంఘధర్మము, దేశ ధర్మము వ్యక్తి చేయ ప్రయత్నించవలసిన ధర్మములు. వ్యక్తి పరిమితులనుబట్టి స్వధర్మ నిర్వహణ సంపూర్ణ దక్షతతో నిర్వహించినవాడు తప్పనిసరిగా ధన్యజీవియే. దాన్ని ఆశ్రయించి, సంఘ ధర్మాన్ని దేబ్బట్టేవాడు. ఆ సంఘ ధర్మం ఎంత ఆడంబరమైనదైనా, లోకానికిలోకువేకాగా, స్వధర్మ నిర్వహణచేస్తూ సంఘ ధర్మాలకు పాటుబడేవాడు విశాల హృదయుడు. ఒక వైద్యుడు, వ్యవసాయదారుడు, ఉపాధ్యాయుడు మొదలైనవారుకలసి గ్రామరాజ్యాన్ని నడిపించవచ్చు, మత బోధన చేయవచ్చు, రాజకీయవాదాలలో ప్రబోధం చేయవచ్చు. ఇంతకంటే పైకిపోయి, సంఘ, దేశ, జీవితమే తమ జీవితాలుగా భావించగలరు. కొంతమంది నేతలు. అని వారికే చెల్లును. వ్యక్తి సంకుచితాలను పటాపంచలు చేసి, సూక్ష్మంధర్మత్వాన్ని కూల్చివేసి దేశకాల హద్దులను చేతవచ్చు ఆ కార్యకర్తలు. అన్ని దేశాలలో అన్ని కాలాలలో అన్ని రంగాలలో ఈలాటి పుణ్య పురుషులు జన్మించి తరిస్తారు- ఇలాటి వారిపేర్లు కొన్ని పైన చెప్పనే చెప్పాం.

ఆ పైన, దైవ ధర్మంగూడా వున్నది- అంతా ప్రకృతియే, అంతా మానవ మేధస్సే, అంతా శాస్త్ర బంధితమే అని హేతువాదం చేయవచ్చు, నియాపించవచ్చు గూడ- కాని ప్రపంచంలో దైవభావాన్ని నిర్మూలం చెయ్యజాలడెవడూను- మానవసేవ, సంఘసేవ, ఆత్మచింతన, ఆత్మార్పణ మొదలైనవన్నీ కలిసి దైవ ధర్మంలో సంగమిస్తాయి-

బుద్ధి వికాసానికి జ్ఞానము, శాస్త్రము ఎలాగో ఆత్మ వికాసానికి దైవ చింతన అలాగ- సృష్టిలోని విశాలతను, నిత్య నూతనత్వాన్ని, భిన్నతను ఐక్యతను, శక్తిని, దైవ భావనకు రూపగుణ విశేషాదులుగా ఆత్మవికాసి తెల్సుకుంటాడు- దైవత్వం తనలో స్పందిస్తున్నట్లు చూస్తాడు- తరతరాలుగా తన మతంలో వస్తూన్న మూఢత్వాన్ని పారద్రోలి, క్రొత్తదనాన్ని ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టుకుంటాడు ఆత్మవాది ఇతర మతాలు విభిన్న మార్గాలుగా చూచుకుంటాడు, గౌరవిస్తాడు- పెద్ద చదువులు చదివినవాడు, శాస్త్రజ్ఞుడు నేటి కాలంలో మతానికి అతీతులుగా భావించుకుంటున్నారు; మతమంతా మాధ్యమని భావిస్తారు- తనకు సంబంధించినంతవరకు ఈ మార్గం వక్రమని ఎంచుతాడు ఆత్మజ్ఞాని-

ఈ రీతిని వ్యక్తి కాలుగు ధర్మాలను పాటించుతాడు- స్వధర్మం, గృహ ధర్మం, సంఘ, దేశ ధర్మాలు, దైవ ధర్మం, వీటిని ఈ చతుర్విధ ధర్మ నిర్వహణద్వారా తన జీవితాన్ని సార్థక పర్చుకుంటాడు-

మధ్యాసియాపై భారతీయ ప్రభావం

(శివ పేజీ తరువాయి)

మవుతున్నది. మన శకాబ్దపు తొలి దశాబ్దాలలో బౌద్ధం కూడా ఈ ప్రాంతాలకు పరివ్యాప్తమైనదని కొన్ని నిదర్శనలనుబట్టి తెలుస్తున్నది.

బౌద్ధలాయాల శిథిలాలు

తెర్మెజ్‌లో లభ్యమైన ఒక చిత్ర ఫలకంపై భారతీయ గాయకులు చెక్కబడి ఉన్నారు. మధ్యాసియాలో అనేకచోట్ల తెర్మెజ్, కిర్గీజియా, తియన్‌షాన్ ప్రాంతాలలో పరిశోధకులకు బౌద్ధాలయాల శిథిలాలు కోకొల్లలుగా దొరికాయి. అనేక బౌద్ధవిగ్రహ శకలాలుకూడా దొరకాయి. మధ్యాసియా కళకూ, భారత దేశానికీ వున్న సాన్నిహిత్యాన్ని ఇవి వ్యక్తపరుస్తున్నాయి కూడా. కొంత కాలానికి ఈ ప్రాంతాలమీద చైనా బౌద్ధ ప్రభావం కూడా పడ్డది.

ప్రొఫెసర్ సెర్గీ తోల్‌స్టోవ్, ఖోరోజమ్‌లో కొనసాగించిన త్రవ్వకాలలో 6,7 శతాబ్దాల బంకమట్టి వస్తువులు కొన్ని దొరికాయి. వాటిలో ఒకటి నాలుగు చేతులున్న దేవతా ప్రతిమ. ఈ దేవత పేరు ఏమైనా, ఇది భారతీయ సంస్కృతిని పుణికి పుచ్చుకున్న ప్రతిమ అనటానికి సందేహంలేదు. విష్ణువు, శివ, సరస్వతి విగ్రహాలు మొదలైనవి. దూరస్థమైన ఈ ఖోరోజమ్‌కు, భారతదేశం, మధ్యాసియా ప్రాంతాలనుంచి భారతీయ కళాకారులు, మతాచార్యులతో పాటు వచ్చినవే.

నాలుగుచేతుల దేవతా ప్రతిమ

వరహ్రత్వశాలు జరుగుతున్న తోజులలోనే, అలెగ్జాండర్ యక్సోవ్‌స్కీ, మిహైజాల్ ద్యకొనోవ్ అన్న సోవియట్ ప్రముఖ చిత్రకారులు ప్రాచీన నగరం పెంజికెంట్‌లో పరిశోధనలు మొదలుపెట్టారు, ఈ నగరం 8 వ శతాబ్దాంతంలో, అరబ్ దండయాత్రలకు గురియై, విధ్వంసమైంది. ఈ పెంజికెంట్‌లో మధ్యాసియాలోని తదితర ప్రాంతాలలోవలె బౌద్ధమతం అంతగా వ్యాప్తికి రాలేదు. ఇక్కడి ఆలయాలు జొరాస్ట్రియన్ సంప్రదాయాలకు చెందినవి. భారతదేశపు కళా శిల్పాలు ఏవీ ఇక్కడ దొరకడం దుర్లభమనిపించింది. కాని పెంజికెంట్ ఒక ఆలయంలో ఒక నాలుగు చేతుల దేవతామూర్తి దొరికింది. మూర్తి శిరస్సుచుట్టూ పెద్ద తేజోమండలం ఉన్నది. జుట్టు బుజాలమీద పడుతున్నది. మృతుడైన ఒక వ్యక్తి శిత్రం చక్కన ఈ దేవతామూర్తి ఉన్నది.

దీనినిబట్టి పెంజికెంట్ ప్రజలు కొంతకాలం భారతీయ దేవతలను ఆరాధించినట్టు అర్థమవుతున్నది. మధ్యాసియా దేవతా ప్రతిమలపై భారతీయ ప్రభావం అమోఘంగా ఉన్నది. ఈ సంస్కృతి ఈ ప్రాంతాలకు గంగా, సింధులోయ ప్రాంతం నుంచే వచ్చి ఉంటుంది.

పతక్షులో కనుపించిన ఏనుగుల వంటివి, పెంజికెంట్ శిత్రాలలోనూ కనుపించాయి- ఒక శిత్రంలో సేవకులుమందు-ఏనుగులు మందుగా పోతుండడం కనుపిస్తుంది. ఈ శిత్రం బహుశా ఒక దాడికి సంబంధించినదయి ఉండవచ్చు- ఒక చిత్రములో ఒక వీరుడి కవచం మీద గజ శిహ్నం ఉన్నది. పెండికెట్ రాజుల రాజ ముద్రికమీదకూడా భారత దేశపు గజ శిహ్నం ఉన్నది.

ఈ మధ్యాసియా శిత్రకళాకారులు భారత దేశపు ఏనుగలను స్వయంగా చూడనప్పటికీ, వినికిడిని బట్టి వాటికి అందరూ ఒకేవిధమైన రూపు రేఖలను సంతరించి పెట్టారు.

రాముడు, హనుమంతుడు

పంజికెంట్‌లోని కొన్ని గృహ, ఆలయ శిథిలాలలో దొరికిన చిత్తరువులను చరిత్రకారులు ఆసక్తితో పరిశీలిస్తున్నారు. ఇటీవల స్థానిక మహిళలు, ఒక దేవతకు ప్రణమిల్లుతున్న ఒక పురాతన శిత్రం కనుపించింది- ఆ దేవత రూపు, శిరస్సు, ముఖ్యంగా కాళ్లు చక్కగా కనుపించటం లేదు. దేహం నీల వర్ణం. శిత్రకారుడు ఈ దేవతా మూర్తిని నృత్యభంగిమలో శిత్రించాడు. చేతులునడుములకు తాకుతున్నాయి. ఆ మూర్తికి చేరువలో, హనుమంతుడు ఉన్నాడు.

ఈ మూర్తికి డయొనీసియస్ అనే స్థానిక దేవతా? రాముడు, ప్రక్కన హనుమంతుడూ ఉన్నట్టా? రామరూపు నీలివర్ణంలో శిత్రించటం సంప్రదాయమైనట్టు తెలుస్తున్నది కూడా. కాగా హనుమంతుడుంటే రామురు ఉన్నట్టు ఊహించుకొనటములో అసహజమేమీ కాదు.

అనేక కళాత్మక నమస్యలు ఈ పెంజికంట్ పరిశోధనల చుట్టూ పరిష్కృతం కావలసి ఉన్నప్పటికీ, భారతదేశపు మత సంప్రదాయాలు కళారీతులు మధ్యాసియాను ప్రభావితం చేసినవన్న నిర్ధారణకురావచ్చు. "నార్దీ" అన్న ఆట కూడా ఒక చిత్రములో కనుపిస్తున్నది- బౌద్ధ జాతక కథలలో ఈ క్రీడకు సంబంధించిన ప్రస్తావన విపులముగా ఉన్నది- ఒక పెంజికెంట్ ఉబ్బెత్తు కుడ్య చిత్రంలో గంగా, యమున- నదీ దేవతలు ప్రతిరూపిరమైనాయి. ఇక్కడి దేవతా కథ దృశ్యాలు ఆసక్తిదాయకమైనవి.

అపురూప నిధి

పెంజికెంటు శిథిలాలలో ఒక నగర గృహంలో నృత్యకారిణులుదారు విగ్రహాలు కొన్ని దొరికాయి. వీటిని చెక్కిన శిల్పులు భారత దేశం నుంచి ఈ ప్రాంతాలకు వచ్చి ఉంటారని- అ బొమ్మలే చెబుతున్నాయి- ప్రతిమల దుస్తులు, వర్ణాలు, రూపురేఖలు ఉత్తర భారత అష్టనిస్తానపు బౌద్ధ శిల్ప రీతుల వ్యక్తం చేస్తున్నాయి. కళా సారూప్యతను బట్టి ఆ నాటి ప్రజల జీవన రీతులు, సంస్కృతీ కొంతవరకు అర్థమవుతున్నది. ప్రాచీన కాలంలో హిందూలయాలు, భారత సంస్కృతీ పవనాల వ్యాప్తికి ఎన్నడూ అవరోధం కాలేదు. వాటి వెండి వెలుగులు సర్వత్రా ప్రసరించాయి.

మధ్యాసియా ప్రజలకూ, భారత ప్రజలకూ వున్న సాన్నిహిత్యం ఈనాటిది కాదు. ప్రాచీన కాలపు చిత్ర, వాస్తు, సాంస్కృతిక రీతులను భారతదేశం మహత్తరంగా ప్రభావితం చేసింది. మధ్యాసియా కళలు- భారత సాంస్కృతిక, కళారీతులకే ఒక కొత్త వన్నెను తీర్చిదిద్దాయి. మన శకంలో ఈ ఉభయ ప్రజల మధ్యనున్న తరతరాల సంబంధ బాంధవ్యాలు పుంజుకొని కొత్త తొడుగు తొడుగుతున్నాయి.

విజయా వారి గుండమ్మ కథలో ఒక సన్నివేశం

సామాన్యుని స్వగతం

భారత దేశం ప్రజాస్వామ్యాన్ని వరించి పుష్కరం దాటింది. రెండు బృహత్తర పంచవర్ష ప్రణాళికలను దిగ్విజయంగా అమలు జరిగినట్టి (అని ప్రభుత్వం అంటుంది), సామ్యవాద సమాజ సంస్థాపనే మన దేశ లక్ష్యంగా, పరమాశయంగా ప్రమోదంతో స్వీకరించి నప్పటికీ, దరిద్ర నారాయణుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చటానికి మన నాయకులు విదేశాలకు వెళ్ళి "భిక్షాం దేహీ" అంటూ చేయి చాపి కోటాది కోట్ల రూపాయలను తెచ్చుకొని, పలు భారీ ప్రణాళికలు, వ్యవసాయోత్పత్తులకు, ప్రాజెక్టులకు వినియోగించినా, ఇంకా ఎన్నెన్నో చేసినప్పటికీ, సామాన్యుడు జీవితం కొనసాగించడం దుర్భరంగా, దుస్తరంగా, దుస్సాధంగా నేడు పరిణమించింది. అనుదినమూ, అతని జీవితం అధ్వాన్నముగా, అధోగతికి పాలవుతున్నది. ఇందుకు కారణమేమిటి? దీనికి పరిష్కార మార్గము లేదా? ప్రభుత్వం, నాయకులు దీని గురించి ఆలోచించడం లేదా?

భారత సమాజ ఆర్థిక జీవితాన్ని అభివృద్ధి పర్చటానికేమి, సముద్ధరించటానికేమి మన ప్రభుత్వం అనేక బృహత్తర పథకాలను అమలు పరిచింది. సూత్ర ప్రాయంగా అనేక సత్ఫలితాలను ఆశించింది. కానీ, వాస్తవముగా కళ్ళకు కనిపిస్తున్న ఆర్థిక పురోగతి శూన్యం.....

ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికలను అధికారులు సక్రమంగా, నిజాయితీతో అమలు జరపటంలేదు.

వారి దోపిడీ స్వేచ్ఛకు అంతూ వంతూ హద్దూ పద్దూ లేకుండా పోతూంది.

ప్రజల ఉపయోగార్థమై వినియోగించాల్సిన డబ్బును తమ స్వార్థం కోసం దుర్వినియోగం చేస్తున్నారు. (నీతి, భీతి లేకుండా, నిర్భయ నిడగా సాధుడు లేక ప్రజల డబ్బును అధికారులు వారి ఆప్త మిత్రులు (కాంట్రాక్టర్లు) కొల్లగొట్టుతున్నారు. ప్రణాళికల పుణ్యమా అని ధనికులు మరింత ధనికులు, దరిద్రులు మరింత దరిద్రులు అవుతున్నారు. అనునిత్యం మన కళ్ళెదుట వీరిని చూస్తూనే ఉన్నాం.

ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు ఇలా పెడదారి పట్టున్నాయి.

మహా నాయకుల నుండి, చిన్న అధికారులవరకు ఈదోపిడి స్వైర విహారం చేస్తున్నది. పెద్ద పెద్ద ప్రాజెక్టులనుండి చిన్నరకంకుంటలమరమ్మతువరకు కేటాయించిన డబ్బును వీరు అక్రమంగా, అన్యాయంగా, అనూనమంగా దోచుకుంటున్నారు.

ఏదేశ ఆర్థిక అభ్యున్నతి అయినా దాని ప్రణాళికలను సక్రమంగా, నిజాయితీతో నిరంతరం అమలు పరచడం మీదే ఆధారపడి వుంటుంది.

ప్రణాళికల ద్వారా ప్రపంచంలోని కొన్ని దేశాలు సత్వర ఆర్థిక పురోభివృద్ధిని పొందాయి. అందుకు కారణం ఆ దేశం అదంచల కృషితో, నిస్వార్థంతో, నిజాయితీతో కృషి చేయటమే ప్రధాన కారణం.

భారత దేశంలో అమలు జరుగుతూన్న ప్రణాళికలూ పథకాలు సత్ఫలితాలు పొందటం లేదన్న విషయం నిర్వివాదాంశం. ఇది విజ్ఞానులకు, నిజాయితీగల రాజకీయవేత్తలకు తీవ్ర ఆవేదనను కలిగిస్తున్నది. ఆలోచనలను రేకెత్తిస్తున్నది. ఈ ప్రణాళికలను రూపొందించిన మన ప్రధాని కూడా ఈ విషయమై ఆందోళనపడుతున్నట్లు అస్మదీయుని భావన.....

ఇటీవల మన ముఖ్యమంత్రిగారు తమ 50వ జన్మదినోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ ఈ విషయాన్నే చూచాయగా హెచ్చరించారు.

ఆర్థిక శక్తి కొద్ది మంది పెట్టుబడిదారుల చేతులలో కేంద్రీకృతమై వుందనీ, ఆశక్తులు మరింత శక్తిమంతమైతే దేశంలోని ప్రజాస్వామ్యానికే తీరనిదెబ్బఅనీ, ఆయన హెచ్చరించారు.

అందుకు భవిష్యత్పౌరులైన యువకులు సడుంబిగించి అప్రమత్తులై తగు చర్యలు తీసుకొని, దేశానికి ఉజ్జ్వల భవిష్యత్తు కలిగించాలని ఆయన ఉద్బోధించారు.

ప్రస్తుతము దేశములో విశృంఖలంగా కొనసాగుతూన్న ఈ అన్యాయాన్ని అరికట్టకపోతే దేశానికి ఉజ్జ్వల భవిష్యత్తులేదు. ఆర్థిక ప్రగతికి ఆధారములేదు.

ప్రభుత్వ పథకాలన్నీ పరిపూర్ణముగా విఫలము అవుతున్నాయని చెప్పలేం. నూటికి పదో, పరకో సుఖవనులుకూడా అక్కడక్కడ, అప్పుడప్పుడు జరుగుతున్నాయి.

ప్రజలడబ్బు దుర్వినియోగం జరుగుతున్నదన్న నిర్వివాదాంశాన్ని సర్వులూ సమర్థించినదే సర్వజ్ఞులైన నాయకులూ తెలుసూ, ఏమీ తెలియని నా బోటోసామాన్యునికీ తెలుసు.

ప్రభుత్వము ఇప్పటికైనా తేరుకొని అప్రమత్తత వహించకపోతే దేశానికి వినాశనము తప్పదు.

కొన్నేళ్ళు రాజకీయ జ్ఞానసత్యానికి మనము ఎర అయ్యాం. ఇక ఆర్థిక జ్ఞానసత్యానికికూడా మనము పర దేశీయులకు ఆహుతి అయ్యేమూడనలు విశేషముగా, సుస్పష్టముగా గోచరిస్తున్నాయి.

ప్రధానముగా, అధికారులు తమ దుర్బుద్ధులను, దురాశలను, దురాక్రమణలను వీడి దేశ ఆర్థిక అభ్యున్నతి సాధనలో తాముకూడా ప్రముఖ పాత్రవహించవలసి ఉందన్నసత్యాన్ని గుర్తెరిగి ప్రజలతో మమేకం కావాలి.

అజ్ఞానులైన అమాయక ప్రజలను విజ్ఞాన పథములో నడిపించే బాధ్యత అధికారులది. అది వారి కనీస విధి.

దురాశలకు పాల్పడిన అధికారులపైకఠిన చర్యలు తీసుకుంటే తప్ప మరోమార్గములేదు.

లేదా, ఆళుకులో సామాన్యుడు నిరాశా, నిస్పృహలకు గురియై తమకులు తాయి. అతని జీవితము అంధకార బంధురం అవుతుంది. సామాన్యుని భవిష్యత్తు శూన్యమే అవుతుంది.

—శ్రీ బాసాని సుదర్శనరెడ్డి

మేఘ సందేశము

శ్రీ బాలాంత్రపు వీర్రాజు

శ్రీ కుబేరుని యలకాపురీ పరిలబు,
స్మరణోహరభావ సంచారరాగ
సుమధుర మిధున సంభ్రమ సుందర రబు,
వెలయు; నొకయక్షుడా రాజుకొలువైనాడు 1

స్వాధికార ప్రమత్తుడై స్వామియాజ్ఞ
నేకవర్ష ప్రవాస శిక్షేక పళకం
గాఢత్వ నెడబాసి, చిత్రకూటాంతరస్థ
చారుభూప్యాశ్రమ ప్రదేశములయందు. 2.

జానకీ స్నాన పుణ్యావ గాహదముల
నలరితా మేరుతరు ఘనచ్ఛాయలందు
మాహాగలగించు శాంతా వియోగభార
గురుతరం గృశిలంచి, వశియించుం గరుణదోప 3.

అహములయ్యు నిమేషంబు; లట్లు యుగము
లయ్యునహములు; మాసములరిగెం గొన్ని;
అంత నాషాఢ ప్రథమ దినాగమమున
జారి ధరమ్రుర్వి ధరముపై వచ్చి నిలచె! 4

క్రుమ్మి గోరాడు గజము సొంపిమ్మ గొల్పు
నలస మాశ్లిష్టసాను నవాంబుదంబు
దృష్టిం బడెం, గాతుకంబు లేకత్తి యొడద
నలచె; యక్షుడదరె నంకర్షణుడగుచు. 5.

జలధరమాం జూడనంగ నా సహితులకను
జూపలంబున మన సస్యపరణిం బోవుం;
గౌగిలిం జేర్చదగు ప్రియకాంత యెడ య
నేకతంబున్న యువకున కేమిచెప్ప! 6.

పురుషు డాతడు ప్రణయావ బోధుడగుచు,
నెట్టకేలకుం దెరవి యూహించం దొడగె.
"వచ్చునది శ్రావణంబు, దుర్వదనుగాదె
విప్రయుక్తల్లకక్కటా! ప్రేమ మూర్తి
కాంత యనువుల రక్షింపగావలయును
క్షేమమును దెల్పి మేఘను చేతనైన! 7.

అనుచు నూహించి ప్రియమార నంబువాహుం
గొండ మల్లెలం బూజించి కొమరు మిగుల.
స్వాగతము ప్రీతి పూర్వక వచనమాడి
ఆత్మ సందేశ విషయము నపుడు చెప్పె. 8.

సలిల ధూమ తేజోవాయు సన్నిపాత
మైన మేఘ మెక్కడ, జనులందదగిన
వార్త గొనిపోవు టేడ? సంభవ మిదెట్టు
లనుచు యోచించకుండ నా యక్షుడపుడు. 9.

సమధికోత్సు కత్వంబున సలిలవాహు
ననుచం బూనెను దూతకృత్యంబు నేయ;
వనుధచేరా చేతన ప్రకృతి భేద
మరయ నేర్తురె కామార్తులైన జనులు? 10.

పుట్టుక నీకెన్న భువన ప్రసిద్ధమా
పుష్కలా వర్తకాం భోదకులము.
ఇష్టమూపుడవు దేవేంద్ర ప్రధానివి
తెలియుదునయ్యయో జలద నిన్ను.
నట్టి జాడవు గాన నర్థించం బూనెద
దూరబంధుడవైన కారణమున;
భార్యభావము నీవి పాటింపు నామాట
నుపకార మొనరింపు ముచితరీతి; 11.

యాజ్ఞయ ప్రాప్తఫలమయ్యు నది వరంబె,
యధిక సద్గుణ సంపన్ను నందు; నదియు
నులభ సంప్రాప్త మయ్యెను తలంచియాడ,
హీనునికిం జేయు సాయట హితము గాదు. 11.

ధరణి సంతప్తులకు నీవె శరణమగుచు;
రాజరాజాగ్రహోగ్ర ప్రవాస
కనిక కాంతా వియోగాగ్నిం గ్రాగుజాను
వార్తం ప్రియురాలి కందింపు పరమయోగి! 12

అందుకై నీవు పోదగునట్టి దేశ
మనుపిడి యుత్కృష్టతావాన నుడియు వెలయు
బహిరు పవనస్థిత గిరీశ భవ్యశీర్ష
చంద్రికా హాస్య హర్మ్యనిస్తంద్ర మగుచు 13.

అభ్రపథమునందు బయనమై యరుగు నిన్ను
నరసియాశా సమాశ్వాసి తాత్మలగుచు,
పుష్ప ఫల్లవములెత్తి యుపకరాజిం;
బ్రీతి వనితలు మాతుదు భావి ప్రీతి. 14.

ఈవు వ్యాపించు సమయమే తేరనెడదు
విప్రియత్వత ప్రవసించు పతి యొడుగుండు
విసము నియ దరాక్షీవ వృత్తి నరయు
నట్టి నాబోటివా డెవడైనం దగు! 15

కొమరుగా ముంయు మారుత మనుచు; నీవు
దక్షిణంబునం జాతక పక్షి వలుకు;
నమవుగా, మంచి శకునంబు లబ్జ! ఇవిగొ
గర్భ మెనరూర్చు హర్షపోత్కంఠం జేసి
యలబలాకలు గుంపుగ్రైవ యనుసరించు
గగనపథమున మందర గ్రాము నిన్ను. 16

అవిహత ప్రయాణుండవై యలక కేగి,
యుపటం గాంతువశ్యంబటు నఘమూర్తి
మత్ప్రియోదార వక్త్ర; నెమ్మదినిగల్గు
భావి సౌఖ్యాకరం ప్రాణములబలిమి నిల్పి
జారములు గణించుచు నవా పన్నయుండిన
యామె; నగజ పత్ని నీవరయగలవు. 17

ఆశ యనియెడు వృంత మేపారు బిగిని.
ప్రణయమకరంద పూర్ణ పుష్పంబు వోని
గరిత హృదయంబు విప్రయోగంబు నందు
రాలిపోవక యుండంగ రక్షసేయు. 18.

ఏది నేల శివీంద్రాలి నీనఁజేసి,
[illegible] నీవు
గర్జ నెవిసోక మానసోత్కంబులొచు
దారి బత్తెంబు బిరుదాండ తతులుగాఁగఁ,
జెలగు హంసలు కైలాస శిఖరి దాక,
నీకు మార్గసహాయులై నెగడఁ గలవు. 19.

ప్రియసఖుం డున్న తుండును నివిధలోక
వంద్యమాన రఘూద్వహ పాదపద్మ
యుగ్మకాంకిత మేఖలం డుర్విధరుడు.
చిరసమాగత మిత్రు నిష్ఠురసి, మనను
వొంగ జానంద బాష్పంబు బొరయుజాపు
నైన యీ గిరి నేమంబు జరయుమబ్ద! 20

ఈవు పోదగు తెరువు మాంధేర్పరింతు;
నవలసుందర సందేశమది వచింతు;
దారి వలసటం బొడమిం దేరి నిలచి
విశ్రమించు బొంద శిఖరులు వెలయుం జాల;
నీరసంబైన యెడల నిండారం ప్రాప
సదుద భోజ్యల ఘాదక నదులు గలవు. 21

సరస నిచుళాన్వితమగు నీ స్థలము నుండి
గగమున కుత్తర ముఖంబుగా గనెగయ,
నలిబ ద్రజిత్కుంగమునెత్తి కొనముం బోవు
పనెడి శ్రాంతికి జానకంబయిన నిన్ను. 22.

(ఇంకా వ్రాయ)



సాంద్ర వ్యవసాయ పథకం మూలముగా తంజావూరు జిల్లా రైతులు నేరు పొద్దు దిగుబడులను పొందుకలుగుతున్నారు. జాగా సండిన పరిచేస్తున్నారు.

గోలకొండ పత్రిక
వ్యాసానుబంధం
హైదరాబాదు 27-5-1962 ఆదివారం

ఆత్మ వికాసం

★

శ్రీ టి. సూర్యనారాయణరావు

ప్రపంచము అతివిశాలమయినది- అత్యాశ్చర్యకరమయినది. కండ్లుమూసి అతర్లోకాలు చూచినా, కండ్లు తెరచి అష్టదిక్కులను వెదకినా దిగ్భ్రమ కలుగుతుంది- స్థూలదృష్టితో, ఒకడు రూపంచూస్తాడు' మరొకడు శబ్దం వింటాడు, ఇంకొకడు రుచి, వాసన చూస్తాడు- ఇలా ఒక్కొకడు ఒక్కొక్కసారి వివిధాలయిన అనుభూతులను పొందుతాడు- ఈ అనుభూతులన తనివిదీర - అనుభవించినప్పుడు వ్యక్తి చింపులు త్రొక్కుతాడు. తాండవం చేస్తాడు. ఒక్కక్షణం ఆగి ఆలిస్తే తనకు తానే ప్రశ్నించుకుంటాడు:

ఈ ప్రపంచాన్ని, అనంతమైన ఈ జీవితాన్ని అర్థంచేసుకోవడం ఎలాగ? ఈ అనిమధ్యాంత రహితంగా కన్పించే లోకంలో వ్యక్తి స్థానం, గతి తెల్సుకోవడమెలాగ?

తనగమ్యగమనాలను తెల్సుకున్నట్లయితే తనచిన్న బాడలో, నడిపెలో, కుటుంబంలో తదనుగుణంగా జీవించే దెలాగ? జీవనసాఫల్యం పొందే దెలాగ?

ఆలోచనలాపి మానవకోటినిచూచి పట్లయితే కోటిమార్గాల్లో జీవనంసాగిస్తున్న మానవులు కనపడతారు. బహుళత్రాణవం పెద్ద పెద్ద ఆలోచనలు చేయక, అందని వాటికి ఆశలు చాచక ప్రత్యక్ష కర్తవ్యాలలో, మక్కువకు నూటిగావున్న ధర్మాలతో కాలంగడుపుకున్నారు. పుట్టుకతోతల్లి నొడిలో, తర్వాత పిడి బడిలో, ఆపైన చిన్నదాని అందాల ఆకాశాల్లో క్రమంగా వృత్తి వుద్యోగాల్లో-ఇలా కాలయాపన చేస్తున్నారు. అన్ని రుచులు అట్టిపోసాలు చూస్తారు. సుఖ దుఃఖాలను అనుభవిస్తారు. చివరకు నింపుజీవితం అనుభవించి, బిడ్డలు, మనుమలు, మనిమనుమలు చుట్టూవుండగా హరీ అంటారు. జీవితంలో ఎన్నడూ, ఏమీనూంసా చేయక పోయినా, ఏపుస్తకంచదవకపోయినా ఏఅధికారం చేపట్టకపోయినా వీళ్ళు ధన్యజీవులనే అనాలి. వాళ్లుపటాటోపంతో దైవచింతన చేయకపోవచ్చు. కానిక్రమంగా జీవితంలో తల్లికి, తండ్రికి, స్నేహితునికి, గురువుకు, ప్రేయసికి, బిడ్డలకు, యజమానికి, దైవభావం ఆపాదించి వారి కనుసన్నలలో మనుతారు. తరతరాలుగా సాంప్రదాయం చూపిన మార్గాలను మారుమాట్లాడక చేపట్టారు. జీవితాశాశాలో ఉడ, యింది, తీక్షించి, అస్తమిస్తారు. వీళ్లు స్వసంతృప్తిగా ధన్యజీవులే.

పైనదహరించిన వ్యక్తులకు పూర్తిగా భిన్నమైన పురుషులూ ఈ లోకంలో లేకపోలేదు. ఆయా కాలాలకతీతులై, అపూర్వులై, వేగు చుక్కలై నిలుస్తారీలోకోత్తములు. వీళ్లు లోకం లోతులు సాధిస్తారు అంతర్లోకాలను శోధిస్తారు. చుట్టు నున్న ప్రపంచానికి, సంఘానికి, వ్యక్తి సమూహానికి మార్గదర్శకాలను చూపిస్తారు. వ్యక్తులుగా గౌతమబుద్ధుడు, ఆదర్శ మూర్తులు. బుద్ధుడు, శంకరుడు, ఆశోకుడు అలాంటివాళ్లు. మనకాలంలో మహాత్ముడు ఆశోకుడు చెందినవాడు. వారి కార్యాలకు వాద్దులు కాలాలే. ఆయాకాలాలను అరచేతిలోనికి తీసుకుని క్రొత్త అంతస్థులకు తీసుకుపోతారు. వాళ్లు శిక్షిస్తారు, రక్షిస్తారు. కాదనుకున్నదాన్ని కాలరాసి దుమ్మా చేస్తారు. కావలసినదాన్ని చేతులారా నిర్మిస్తారు. జగన్నాథుని రథచక్రాలు వాళ్లు. కారణజన్ములు. జన్మ కార్యాలను సాధించి అస్తమిస్తారు, నిర్గమిస్తారు, నిర్యాణంపొందుతారు. వీళ్లు జగద్గురువులు, జగద్వీరులు, ధన్యజీవులు మహాత్ములు.

కాగా మధ్యజీవులున్నారు. సామాన్య జీవితం గడుపుకొంటూ ఆదర్శాలంటే ఆపేక్ష చూపిస్తారు వీళ్లు. తమకు, తమకుటుంబానికి కొంచెం మించిన వ్యక్తి తనలో వున్నట్లు అనుభూతి పొందుతారు. సంఘసేవలోను, కళారంగాల్లోను, మతికరచివయాల్లోను, తమచేతనైన కార్యాలు ఉత్సాహంతో చేస్తారు ఒక ఆదర్శాన్ని, ఆదర్శపురుషుణ్ణి నమ్ముకుని ఆ అడుగు జాడలలో నడుస్తారువుద్యోగం, ఆస్తిపాస్తులుకుటుంబగౌరవం-ఏవీ పోకుండా, మరి కష్టపడకుండా అదర్శాలకోసం పాటుపడతారు, తద్వారా ధన్యతకు దారి చేసుకొంటారు. వీరు ఆలోచించే బుద్ధి కనుక అర్థంచేసే కూడ కొద్ది మాత్రమే. ఇందులో న్యూనత గాని నిందగాని లేదు. పైగా ఓపికసంతవరకు సేవతోబాటు పేరు ప్రఖ్యాతులు నిలబడతాయి.

ఇక భగ్న జీవులున్నారు. ఒకప్పుడు ఆదర్శాలతో ఎగిరి, పతికిలబడి నిరాశతో వీరుతారి పోతుంటారు. శృంగార వైరాగ్యంలాగ ఆదర్శవైరాగ్యంలోబడి కొట్టుకుంటుంటారు. సహజంగా వ్యసనాలకులోనై పైకి ఆడంబరాల చాటున బ్రతుకుతుంటారు స్వలాభం, స్వేంద్రియోపాసన, స్వప్రతిభా ప్రచారం - వీటికలవాటుపడి భేషజంచేస్తూ జీవనం సాగిస్తూవుంటారు. ఆదర్శాలనడ్డంగొట్టి చేతికందిన పారపుచ్చుకుని డబ్బు, పేరు పోగు చేసుకుంటారు. లంచాలకు పెనుదీయరు వీళ్లు, పరువు ప్రతిష్ఠలకు తిలోదకాలు వదలినవాళ్ళు వీళ్ళు-

ఈ విధంగా ప్రపంచంలో మన చుట్టుపట్ల ఆదర్శ మూర్తుల దగ్గర్నుంచి భగ్నజీవుల వరకు చూస్తున్నాం- అయితే మనసంగతి ఏమిటని బుద్ధి వికాసం వున్నవాడు ప్రశ్నించుకుంటాడు. అలాంటి ప్రశ్న తీవ్రంగా వేసుకున్నవాడు జ్ఞానోదయం ఆరంభమైనదనవచ్చు- ఆత్మవికాసానికి అంకురార్పణ అనాడు అయిందనవచ్చు-

ఇప్పుడు మొదట్లో మనము వేసుకున్న ప్రశ్నకు సమాధానం: ఈప్రపంచాన్ని ఈ జీవితాన్ని అర్థంచేసుకోడం ఎలాగ? మానవుడు సహజమైన పెరుగుదల ద్వారా, సహచర్యం వల్ల, చదువుసంధ్యల వల్ల, జీవితంలో పొందే సుఖ దుఃఖాల మూలముగా, లోకము సంగతి, తనసంగతి తెలుసుకుంటాడు- వీటన్నిటికంటె ఆత్మవికాసముతో మరింత క్షుణ్ణంగా ప్రపంచానుభూతినీ, అనుభవాన్నీ పొందగల్గుతాడు. ఈ ఆత్మవికాసానికి కూడా మార్గాలు వేర్వేరు- ప్రకృతిలోని జీవరాసులలోని కదలికలు తనలోనూవున్నట్లు ఆత్మవికాసి తెల్సుకుంటాడు. జగత్తు వ్యక్తికంటె సజాతి నమ, ప్రకృతి శక్తిలోని పరమాణువు మానవాత్మ- ఆ శక్తి తనలో భాగంగాను, తను ఆ అనంతరూపంలో భాగంగాను భాసిల్లుతారు- ఏ ఒక్కడికీ అందక, మరి అందరిలోను స్పందించే గాలిలాగ, ధ్వనిలాగ, కదలికలాగ ఆత్మఅనేది సర్వాంతర్యామిగా తెల్సుకుంటాడు ఆత్మవికాసి- దీన్ని దైవంగా భావిస్తాడు మానవుడు- అయితే ఆత్మసాక్షాత్కారం సాధన చేతగాని లంపటం- దీనికి జ్ఞానం, కర్మ, ధ్యానం, మొదలైన యోగ మార్గాలు సాధనాలు. సామాన్య జీవితంలో వివిధ కళల ద్వారా, వ్యవసాయాది వృత్తులద్వారా, కుటుంబానికి, సంఘానికి సేవద్వారా, వివిధ శాస్త్రాల కంటితమవడము ద్వారా, ప్రేమ పురస్సరంగా-విశ్వరూప సందర్శనం చేయగలడు ఆత్మవికాసి-

మరి ప్రతి ఒక్కడూ అన్నిమార్గాలను చేపట్టవసరంలేదు- ఒకమార్గం గొప్ప, మరొకటి కొద్ది అని అనడానికి వీల్లేదు; లేక, పదిమార్గాల పోయినవాడు గొప్ప, ఒక్క తోవన పోయిన వాడు తక్కువ అనడానికీ వీల్లేదు- భిన్న మార్గాలకు ఎక్కువ తక్కువలను ఆపాదించడమూ కేవలమూ మూఢమని ఆత్మవికాసి నమ్మతాడు. ఇంతకూ తేలిన పారాంశం: తెలివసారాంశం: లోకాన్ని, జీవితాన్ని తెల్సుకునే సాధనాలు చాలవున్నాయి. వాటిలో ఆత్మవికాసం మార్గం సర్వసంపూర్ణమైంది. దాని వెలుగులోవెయ్యిమార్గాలు జేయవచ్చు. వెయ్యిబాహాబాలు ప్రయాణించవచ్చు. ఎవరి మార్గాలవారు, ఎవరి పూరికి వారు చేరి శాంతి పొందవచ్చు.

ఇప్పుడు రెండవ ప్రశ్నకుపద్దాం- ఈ ప్రపంచ రంగంలో వ్యక్తి తన పాత్ర తెలుసుకునే దెలాగ? ఇంత ప్రపంచంలో అందరం నివసిస్తున్నాం. ఎవరి ప్రపంచంవారిది. వారికొకరి గుణ, స్థాన, సంపత్తిని బట్టి కొందరి లోకాలు పరిమితాలు, కొందరివి విశాలాలు. మానవప్రవృత్తి అర్థ సౌలభ్యంకోసం మూడు రకాలుగా విభజించవచ్చు: (1) సాంప్రదాయ సిద్ధంగాగాని, తదితరంగాగాని తనకు లభ్యమైన దాన్ని స్వీకరించి, అదే సర్వ ప్రపంచమని భావించి, మసుగడ సాగించేవారు. ఈ హద్దుల దాటాలనిగాని; విస్తృత పర్చాలనిగాని. శుద్ధ పర్చాలని గాని అను పించదు వారికి. ఆ ప్రపంచంలో అన్ని రుచులను అనుభవించి తనువు చాలిస్తారు. పల్లెటూరి రైతు బిడ్డ దీనికి ఉదాహరణగా తీసుకోవచ్చు. పట్నవాసాల్లోనూ మన చుట్టు ఇలాటి వారెందరో వున్నారు- గమ్యం, గమనం, స్థానం మొదలనవి స్థిరాలు వీళ్ళకి. (2) కోరి వాద్దులను మార్చుకుని; స్థానం చేసుకుని నూతన మార్గాలకు చేరుకుంటారు రెండో రకం వారు. చైతన్యం, ఆలోచన, ఉన్నతంలో తారతమ్యం- వీటిని చూస్తాం వీరిలో చదువు సంస్కారం పెంపొందుతున్న మన సమాజంతో వీళ్ళ సంఖ్య హెచ్చుతావులలో వుంటుంది. అధునిక ప్రజా స్వామ్యానికి వీరే జీవగర్రలు- మంచికైనా, చెడుకైనా వీరే తనుదురు వేటి కాలపరిస్థితులనుబట్టి వీరు పాఠశాలలు కళాశాలల్లోంచి ఉత్పన్నమౌతారు! ఇక్కడ పొందిన లక్షణాల మీదనే మనుగుంది. జీవితంలో వారి స్థానాలా ధారపడి వుంటాయి- (3) పోతే వుత్తరములున్నారు. వీరికి వ్యక్తి నుండువెనకలు పెద్ద విషయాలు కావు చుట్టూ వున్నకులు, గుణ, మతాలను పరికిస్తారు. దాన్ని బట్టి తమ ప్రపంచాలను, సంఘాలను నిర్ణయించుకుంటారు. తప్పులను సహించరు. రంకు వేసి జలగమన్నాని జబ్బరించ జేస్తారు. అవసరాలకొద్ది పరశురామావతారం పెత్తుతారు' బుద్ధవతారం దాల్చుతారు; మహాత్ము లవుతారు.

అయితే వ్యక్తి తన ప్రపంచమేదో, అందు తన స్థానమేదో తెల్సుకోగలడా? నిస్సంశయంగా తెలుసుకోగలడు, ఆత్మ వికాసంద్వారా. తప్పకుండా తనకు తెలియని శక్తులు అతనిలో బలీయంగా వుంటాయి. వాటిని మార్చితే పోవచ్చు [illegible] అంతశ్శక్తులను వ్యక్తి తెలుసుకోగలడు. ఈ శక్తిని అహంకారంగా తీసుకొనక శిక్షణగాను, సాధనగాను పరిశోధనగాను తీసుకోవాలి వ్యక్తి. లోకానికి పరిచితమైన తన మూర్తిని, ఆత్మ ధర్మపెట్టక, దగ్గరికి తీసి ఒంటరిగా, శాంతముగా పరీక్ష చేస్తుంది. సామదాన భేద దండోపాయాలు వరయోగించి ఆత్మబహిర్మూర్తిని దారినపెట్ట ప్రయత్నిస్తుంది. కర్మాన్ని స్థానాన్ని ఏనాటికానాడు నిర్ధారించి వ్యక్తికి చెప్పేది. అంతరాత్మ మూర్తమే. కాని దాన్ని ధిక్కరించే వాళ్ళెంతో మంది వున్నారు. వాళ్లకు జాల్ల వాసాలు

(6వ పేజీ చూడండి)

తంజవూరు జిల్లాలో సాంద్ర వ్యవసాయ పథక పురోగతి

'నీరుంటేనే వ్యవసాయం చేయటానికి వీలుపడుతుంది. నీటి పారుదల' సౌకర్యాలు' సమృద్ధిగా, ఏప్రదేశంలో వుంటాయో, అదట ప్రజలు, అత్యుత్తమ రీతులలో వ్యవసాయం చేసి' ఎక్కువ లాభాలు పొందగలరని తాము. వారు అందరికంటె సాగరికతను శీలికగా అలవరచు కొంటారు. ఒక ప్రదేశంలో గల నీటిపారుదల సౌకర్యాలను బట్టి, ఆప్రదేశ ప్రజల సాగరికతను' శీలికగా అంచనాకట్టవచ్చును!' అని ఒక మహాశయుడు చెప్పినది అక్షరాలా నిజం!

కృష్ణా,గోదావరీ నదుల పుణ్యమా అంటూ. ఆంధ్రప్రదేశ్‌లోని' ఈ డెల్టాల ప్రజలు అభివృద్ధి కరమైన పద్ధతుల నవలంబించి వ్యవసాయం చేస్తున్నారు. మరి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా, గోదావరీ నదీ మైదానాలు ఎలా ప్రశస్తమైనవో' మద్రాసు (తమిళనాడు) రాష్ట్రంలో కావేరీ డెల్టా అంతప్రశస్తమైనది. కావేరి నది వారికి కల్పవల్లి. ఈ నదిమూలంగా తంజావూరు డెల్టాకు నీటి కొరతలేదు. తంజావూరు జిల్లాలో మూడు తాలూకాలు తప్ప, మిగతా అన్ని తాలూకాలకు కావేరినది నీరు అందించబడుతోంది. కృష్ణా, గోదావరీ డెల్టాలలో పండించే వరి, చెఱకు అరటి, కొబ్బరి మొదలైన పంటలనే యిచట కూడా పండిస్తున్నారు.'

తంజావూరు చరిత్ర

ఆదిమండి తంజావూరు జిల్లా చరిత్ర ప్రసిద్ధి కెక్కినది. తంజావూరు అనే పేరు ఆ జిల్లా రాజధానిదో ఒక పురాణకథ చెబుతారు. పురాణకాలంలో శ్రీ మహావిష్ణువుకూ, [illegible] రాక్షసునికి ఘోర, [illegible] జరిగిందట! ఆ యుద్ధంలో [illegible] కోల్పోయాడు. తంజనుడు మరణించేముందు తనకోర్కె నొకదానిని తీర్చమని శ్రీ మహావిష్ణువుని అర్థించాడట. అదేమంటే మీ విజయ సూచకంగా యీ పట్టణం పేరు నా పేరు కలిగి వుండాలి" అని ధర్మంగా ప్రజలు కలకాలం నన్ను గుర్తుంచుకుంటూ, మీ విజయాన్ని కొనియాడుతూ వుంటారు" అని తంజనుడు ప్రార్థించడగా విష్ణువుసరేనన్నాడు. అప్పటి నుండి ఆపట్టణం తంజావూరు అని పిలువబడుతోందని పురాణకథగా చెప్పుకుంటారు.

తంజావూరు ముఖ్య పట్టణగా చోళ రాజులు, 12 వ శతాబ్దం వరకు పరిపాలించారు. వారిలో రాజరాజ చోళ మహారాజు తంజావూరు నందు కట్టించిన దేవాలయం చాల ప్రసిద్ధి చెందినది.

తంజావూరులోనే జరస్వతి మహాల్ అనే ప్రాచీన గ్రంథాలయ మొకటుంది. ఇది నిజంగా సరస్వతీ నిలయమనే చెప్పాలి- అనేక వందల అతి ప్రాచీన శాస్త్రగ్రంథులు వివిధ భాషలకు చెందినవి సేకరింపబడి అందు నిక్షేపంచేయబడ్డాయి. దక్షిణ భారతదేశంలో ఇలాంటి గ్రంథాలయం మరొకటనూ లేదనే చెప్పాలి.

ఆంధ్రదేశంలో పుట్టి తమిళ దేశంలో స్థిర నివాసం స్థిరపరచు కొన్న గాయకబ్రహ్మ త్యాగయ్య (త్యాగరాజాను)కు తెలియనివారెవరూలేరు- అనేక కృతులకు సృష్టికర్త అయిన ఈ త్యాగరాజా తంజావూరు పట్టణానికి ఏడుమైళ్ళ దూరంలో నున్న తిరువయ్యూరు నందు పరమపదించిన సంగతి అందరికీ తెలిసినదే! తిరువయ్యూరు నందు త్యాగరాజు ఆరాధనోత్సవాలు పెద్ద ఎత్తున జరుపుతారు ప్రముఖ వాగ్గేయకారులందరు అచటకు చేరి ఆసంగీతోత్సవాలలో పాల్గొంటారు.

అల్లికపనులకు అత్తరుల తయారీకి తంజావూరుజిల్లా ప్రసిద్ధి కెక్కినది. దేశంలో అనేకరకాల ఆటవస్తువులు తయారు చేసే కేంద్రాలు యీ జిల్లాలో పెక్కుగా వున్నాయి. ఇలాంటి విశేషాల మూలంగా తంజావూరు పేరు గుర్తుంచుకోటానికి వీలుపడుతోంది మన ఆంధ్ర ప్రదేశ్‌లో సాంధ్ర వ్యవసాయ పథకం అమలు పర్చటానికి పట్నంగోదావరి జిల్లాను ఎన్నిక చేసినట్లుగానే మద్రాసు రాష్ట్రంలోతంజావూరు జిల్లాను యిందుకెన్నుకున్నారు- అయితే పట్నంగోదావరిజిల్లాలో1960 డిసెంబరులో యీపథకానికి ప్రారంభోత్సవం జరుగగా తంజావూరు జిల్లా అంతకంటే నెలరోజుల ముందే అంటే ఏప్రిల్ (1960) నెలలో సంవత్సరాలజాబితాను యీ పథకానికి ప్రారంభోత్సవం జరిగింది.

సాంద్రవ్యవసాయ పథకం ద్వారా పట్నం గోదావరి జిల్లా రైతులు ఏవిధంగా అధికోత్పత్తిని సాధిస్తున్నారో తంజావూరు జిల్లా రైతులు కూడా ఇదే పథకం మూలంగా ఎన్నో నూతన విషయాలు నేర్చుకుంటున్నారు. కాటిని ఆధలంబించి అధికోత్పత్తిని సాధిస్తున్నారు.

రెండు వరి దుబ్బులు, (ఎడమ) దుబ్బు 1. జపాన్ పద్ధతిని సాగుచేసిన వరి మడినుండి తీసినది. (కుడి)దుబ్బు-2. మామూలుగా నాటిన మడినుండి తీసిన దుబ్బు! ఈ రెంటికీగల తేడాను మనం తేలికగా గ్రహించవచ్చు!

తమిళనాడు ధాన్యాగారం

తంజావూరుజిల్లా తమిళనాడు ధాన్యాగారం అని చెబుతారు ఈజిల్లాలో వరిదాపు 15 లక్షల ఎకరాలలో వరి పండిస్తారు. కొన్ని ప్రాంతాలలో రెండు పంటలు, మూడుపంటలు కూడాఒకే సంవత్సరంలోపండిస్తారు. అంటే కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో కలిపి పండించే మొత్తం ధాన్యం, యీ ఒక్కజిల్లాలోనే పండించబడుతోంది. దక్షిణ భారతంలో యింత విస్తీర్ణంలో ధాన్యం పండించేజిల్లామరొకటిలేదనేచెప్పాలి. అందుకనే ఈజిల్లాకు తమిళనాడు ధాన్యాగారం అని పేరు వచ్చింది.

సాంద్రవ్యవసాయ పథకం అమలు పరచక ముందు, ఈ జిల్లాలో వరి సరాసరి ఎకరాదినుండి 2840 పౌనులు మాత్రమే వుంది. కాని యీ పథకం అమలు పరిచిన తర్వాత ఎకరాదినుండి 3300పౌనులకు పెంచకలిగారు నిజంగా యిది ఎంతో గర్వించదగిన విషయం.

రైతులకు సౌకర్యాలు

వరి పండించే 15 లక్షల ఎకరాలలోనూ మొదటి సంవత్సరంలో 3వ్వర లక్షల ఎకరాల మేరకే యీ పథకం అమలుపరచ పడింది. అధికోత్పత్తిని సాధించడానికి గాను యీ పథకం క్రింద 1200 టన్నుల అభివృద్ధి చేసిన మేలురకపు విత్తనాలు, 4,500 టన్నులు రసాయనికపు పెరుపులు, 6,000 మేలురకపు వ్యవసాయ పనిముట్లు రైతులకు సరఫరా చేయబడినవి.

దాదాపు 53,000 రైతు కుటుంబాలకు విపివిడిగా ఉత్పత్తి ప్లానులను తయారుచేశారు. ఆప్లానుప్రకారం పథకం అమలు పరిచే, అధికారులు రైతులు కవసరమైన మేలురకపు విత్తనాలు, రసాయనికపు పెరువులు, పనిముట్లు విరివిగా సరఫరా చేయబడినాయి.

మేలురకపు వ్యవసాయ పద్ధతులు రైతులు తేలికగా అవగాహన చేసుకోటానికి వీలుగా, అప్పటికప్పుడే, ఈ జిల్లాలో దాదాపు 1,800 ప్రత్యక్ష ప్రదర్శనల నేర్పాటుచేశారు.

ఇక సస్యరక్షణ విషయంలోకూడా ఎంతో కృషి సాగిస్తున్నారు. గత సంవత్సరంలో దాదాపు 400 టన్నుల మందులను పైరులపై చల్లి, క్రిమికీటకాదుల నుండి, రోగాల నుండి పంటలను రక్షించగలిగారు.

ఆర్థిక స్థోమతలేని రైతులు- మేలురకపు పనిముట్లు, రసాయనికపు పెరువులు, విత్తనాలు, మందులు, అయితిజను పంపు పెట్లు వగైరా కొనడానికే నిమిత్తం 54 లక్షల రూపాయలు అప్పుగా యివ్వబడింది.

వరిపైరుకు పట్టిన పురుగులను నాశనం చేయడానికి పైరుపై మందును చల్లుతున్న రైతు.

మధ్యాసియా వాస్తు, చిత్ర కళా రీతులపై భారతీయ ప్రభావం

[యస్. ఖెమిల్నిత్స్కి,]

మధ్యాసియా ప్రాచీన నగరాలలో నుపసిద్ధమైనది. బుఖారా ఇదిఒక ఎడారి అంచున ఉన్నదని చెప్పుకోవచ్చు. జెరవ్‌షాన్ నదివొడ్డునవున్న ఒక ఓయాసిస్, ఆ పచ్చనిచోటు దీనిని, పామలకూ, విశ్రమించిన బల్లులకూ నిలయమైన, మనిషి పొలంకన్నా లేని భయంకరమైన ఎడారినుండి వేరు చేస్తున్నది.

ఆ ప్రాచీన నగరపు శిథిలాలున్నాయా?

బుఖారాకు నలభై కిలోమీటర్ల దూరాన, పల్లపు ప్రాంతంలో ఒక కొండల వరుస ఉన్నది. ఈ కొండల వరుస జానుకొనినా ఒక పెద్ద గోడ కనుపిస్తుంది. ఈ గోడ బంకమట్టితో, పెద్ద పెద్ద మట్టి ఇటుకలతో కట్టబడ్డది. ఆ ప్రాకారాన్ని దాటి లోపలికి వెళ్ళినట్లయితే పురాతనపు బుఖారా నగరపు శిథిలాలున్నాయి. నగరపు వాడలు, బజారులు, చౌకలు, ఆ దిబ్బలలో స్పష్టంగా కనుపిస్తాయి. ఒకవాడు ఈ నగరం అనేక గృహాపాళికలతో, ఆలయాలతో, విపణులతో శోభిల్లినదే.

మధ్యాసియాకు మణి

రెండువేల సంవత్సరాల క్రితం ఈ బుఖారా, వర్షా అని వ్యవహరించబడుతూ ఉండేది. గోధుమ, వరి పొలాలు, ద్రాక్షతోటలు, చక్కని ఉద్యానాలతో, నీటి వనరులతో సస్యశ్యామలంగా ఉండేది. అక్కడక్కడా కొన్ని గ్రామాలు. నగర ప్రాకారాలు ఈ సుఖక్షేత్రానికి రక్షిస్తూ ఉండేవి కన్నాకులాగా. ఆకాశాన్ని తాకుతున్న ప్రాకారపు బురుజులు గాలి గోపురాలని అనిపించేవి. మహాపురుషుడు అలెగ్జాండర్ ప్రతిష్టాపించిన ఈ నగరం. కుషాన్ చక్రవర్తుల పాలనవరకూ ఒక మణి దీపంలా వెలుగొందింది. కుషాన్ చక్రవర్తుల పాలనలో మధ్యాసియా, అఫ్ఘనిస్థాన్, ఉత్తర భారతదేశాలు ఏక ఖండమైనాయి. కుషాన్ ప్రభువుల పాలన అంతరించిన తరువాత మళ్లీ ఈ ప్రాంతాలు విడివిడిగా చీలిపోవటం జరిగింది. వరహా ఆ కాలంలో ఒక మణిలా ఉండేదని, సుప్రసిద్ధ చరిత్రకారుడు నెర్షఖీ రాశారు. ఆరు, ఏడు మధ్య శతాబ్దాలలో వెలిసిన ఈ నగర పాలకులు బుఖారా-ఖుదత్స్ అనబడేవారు. సోవియట్ ఉజ్బెకిస్తాన్‌కి చెందిన చరిత్ర పరిశోధకుల అపార కృషి ఫలితంగా ఈ నగరపు జాడ, మరొకమాటు వెలుగుకు వచ్చింది.

ఈ నగరపు రాజమందిరం- ఒక పెద్ద రాతిదంతపు ధనవం ధవనపు సింహద్వారంముందు ఒక చక్కటి నడవఉన్నది. చక్కటి ఎత్తైనస్తంభాలతో, పైన చక్కటి దంతెలు వేసిన కట్టు స్తంభాలమీద, గోడల మీద చెక్కడాలు ఆశ్చర్యచకితమైనవి. గోడలమీది ఉత్సవాలలో సుధాలు పెద్దపులులు, చిరుతపులులు, లేళ్ళు, వాటిలో కొన్నింటికి మంచి మంచి అలంకారాలు- మరి మామూలుగా పరుగెత్తుతున్నట్లుగా సజీవంగా కనుపిస్తాయి. కొన్నింటికి అందమైన జీనులు ఉన్నాయి.

ప్రాంగణంలోని ఒక గోడ దిగువ భాగాన- మృగయా వినోద దృశ్యం ఒకటి ఉన్నది. తల పాగలు ధరించి వున్న, అర్ధవస్త్ర ధారులు ఏనుగులను అంకుశాలతో దోలుతున్నారు. ఒక వేటకాడు ఏనుగుపై పోతూ, మంచు ప్రాంతపు చిరుతపులిని తంపుతున్నాడు. ఇంకొక వేటకాడు ఒక రెక్కల సింహాన్ని చంపటానికి బాణాన్ని ఎక్కుపెట్టి ఉన్నాడు. ఒక ఏనుగు తొండంతో సింహాన్ని చుట్టివేసి, సింహపు వెనుక కాళ్ళను పట్టి ఊపుతున్నది, అది దంతాలతో మర్దిస్తున్న దృశ్యం వింతగొలుపుతుంది.

భారతదేశపు అడవులలో వుండే ఏనుగులను గురించి వరహా చిత్రకారుడు చెప్పుకోగా విని ఉంటాడు. ఏనుగ దేహాలను మహా స్థూలంగా, పొడుగ్గాచేసి, వాటి చెవులను రకరకాల రేఖలతో అలంకరించాడు. గంగా, సింధు లోయ ప్రాంతాలనుంచి వచ్చినవారు చెప్పిన వర్ణనలను ఆధారం చేసుకొని ఆ చిత్రకారుడు ఈ మత్తగజాలను చిత్రించి ఉంటాడని భావించవచ్చు. వరహా గోడలమీది ఈ తెల్ల ఏనుగులు, సోవియట్ శాస్త్రజ్ఞుల దృష్టిని ఆకర్షించాయి. వీటినిబట్టి మధ్యాసియా కళా రీతులపై భారతీయ ప్రభావం ఉన్నట్టు గోచర

(8వ పేజీ చూడండి)

మేలురకపు వ్యవసాయ పనిముట్లను గురించి గ్రామసేవక్ రైతులకు వివరించుట!

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

27-5-1962 ఆదివారమునుంచి 2-6-1962 శనివారము వరకు

గ్రహగతి: మేషములో కుజుడు-వృషభములో రవి, బుధులు-మిథునములో శుక్రుడు - కర్కాటకములో రాహువు - మకరములో శని, కేతువులు - కుంభములో గురుడు - కుంభ, మీన, మేష, వృషభములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభము ఇనుమడించియుంటుంది. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కలహము, భీతి వైరము, ఖేదము సంప్రాప్తమవుతవి. అశ్విని- ఈప్సితకార్యవిఘ్నము, 30 బంధుదర్శనము పుణ్యకథా శ్రవణము ఇష్టమిత్రగోష్ఠి బభ్రకము. భరణి రాజకీయ వ్యవహారభీతి, 30 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము 31 ఇష్టమిత్రగోష్ఠి విచిత్రవస్తు సందర్శనము. కృత్తిక రాజకీయవ్యవహారాటంకము. 27ఇష్టమిత్రగోష్ఠి బింతవార్తలను వినుట 31 బంధుదర్శనము సంఘములో గౌరవముఇష్టమిత్రగోష్ఠి మందవ్యవహారాలు

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. అదృష్టము కలసివచ్చే రోజులు, సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది- కాని కలహము, కుటుంబ అరిష్టము, స్థానచలనము, నిర్బంధ పరిస్థితి, ధనహానము, సంతాపము సంప్రాప్తమవుతవి. 27వ తేదీ మంచిది. రోహిణి- మిత్రజనవశ కార్యానుకూల్యము. 27 బంధుదర్శనము, ధనవ్యవహారములో అలోచన, ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తు ప్రాప్తి, 31 బంధుదర్శనము, ధన విషయమై ప్రయత్నము. 28 ఇష్టమిత్రగోష్ఠి కాసుతింత- 1 ఇష్టమిత్రగోష్ఠి క్రియాయత్న [illegible]

మిథునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు,

ఈ వారము జ్యాకుటిల్యముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతాప యోగక్షేమములు మేలుగా ఉంటవి. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి- ఆరోగ్య మెుక్కవంక- ఆహారోగ్య మెుక్కవంక ఉంటూ ఉంటవి-కలహము, దుఃఖము, హాని, విదువని వ్యయము సంప్రాప్తమవుతవి. 28, 29 తేదీలు మంచివి- అర్ద్రా- మిత్రజన సహాయము. 28బంధుదర్శనము ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష. 1 బంధుదర్శనము శుభకార్యాలు వినుట- పునర్వసు- మూలకార్యనిర్మాణము. 28 బంధుదర్శనము ధనలాభము- 29 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యాను కూల్యము. 2 ఇష్టమిత్రగోష్ఠి చిత్ర వస్త్రధారణ.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. విశ్రాంతి అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. కాని ఇనుమడించిన భీతి, ధనవ్యయము, హాని, దండుగలు సంప్రాప్తమవుతవి. 30, 31 1 తేదీలు మంచివి. పుష్యమి- మిత్రజన సల్లాపము. 29 బంధుదర్శనము అపేక్షిత కార్యాగ్రహణము. ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము- 2 బంధుదర్శనము మానసోల్లాసము. ఆశ్లేష- అకారణ శత్రుత్వము- 29 బంధుదర్శనము అనవసర సంగమములు- 30 ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము- సంతోషము ద్విగుణీకృతముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగాఉంటుంది. కార్యజయము ఒనగూడుతుంది. శత్రువులు నశించిపోతారు. కాని విడువని వ్యయము, హాని, సంప్రాప్తమవుతవి- 27, 1, 2 తేదీలు మంచివి. మఘ- కించిద్ధన లాభము- 30 బంధుదర్శనము; సాధుజన సందర్శనము, ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము. పుబ్బ- యత్నీకృత కార్యాలస్యము- 30 బంధుదర్శనము చంచల మనస్సు- 31 ఇష్టమిత్రగోష్ఠి, ధనలబ్ధము. ఉత్తర- క్రియ విక్రియ మూలక ధనలాభము- 27 ఇష్టమిత్రగోష్ఠి, ఘనకార్య ప్రయత్నము. 31 బంధుదర్శనము, దూరప్రాంతాగమనము- ఇష్టమిత్రగోష్ఠి, కలిసిన సంభాషణ.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త, 1, 2 పాదములు.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని కార్యవిఘ్నములు, దుఃఖము, దరిద్రదశ క్లేశము, అవమానము, పీడ, భీతి సంప్రాప్తమవుతవి. 27, 29, 29 తేదీలు మంచివి. హస్త- నూతన వ్యాపార ప్రయత్నము- 27 బంధుదర్శనము, ధనప్రాప్తి, ఇష్టమిత్రగోష్ఠి, శౌర్యము- 31 బంధుదర్శనము, సత్కథాశ్రవణము- చిత్త- యత్నకార్యదీక్ష- 27 బంధుదర్శనము, ధనలబ్ధి- 28 ఇష్టమిత్రగోష్ఠి, సాహస కార్యాచరణము- 1 ఇష్టమిత్రగోష్ఠి, నిర్మల మనస్సు.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము- స్త్రీలాభము సమకూరుతుంది- సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది- కాని విరోధము, హాని, ద్విగుణీకృత అనారోగ్యము- కలహము సంప్రాప్తమవుతవి- 27, 2 తేదీలు తప్ప తక్కిన అన్నిరోజులూ మంచివే. స్వాతి- సుఖసహాయమైత్రి. 28 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, తొందరపనులు- 1 బంధుదర్శనము, ధనలాభము- విశాఖ-సంగీత సాహిత్య సరళసల్లాపములయందు ఆసక్తి- 28 బంధుదర్శనము, ధనలాభము- 29 ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము- 2 ఇష్టమిత్రగోష్ఠి, శిల్పివిలాసము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారం ఆరోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము- సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది- సుఖముఎడతెగకుండా ఉంటుంది- కాని విడువని వ్యయము, సంతాపము, ఆరోగ్యము, భీతి, వ్యసనము సంప్రాప్తమవుతవి. 31, 1, 2 తేదీలు మంచివి- అనూరాధ- ప్రయత్నముతో కార్యసాధనము- 29 బంధుదర్శనము, అధిక వ్యయము, ఇష్టమిత్రగోష్ఠి, శుభకరమైన విస్త్రధారణ- 2 బంధుదర్శనము, ధనలాభము. జ్యేష్ఠ- పంచకులైన మిత్రుల వల్ల మోసము- 29 బంధుదర్శనము. వ్యర్థముగా తిరుగుట- 30 ఇష్టమిత్రగోష్ఠి, వృథాశ్రమ.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము లాభముతో ప్రారంభమై ధనప్రాప్తితో అంతమవుతుంది అభరణప్రాప్తి యుండగలదు- శత్రువులు నశించిపోతారు- కాని ఆపద, హాని, వైకల్యము, అపరాధము, క్లేశము సంప్రాప్తమవుతవి. 27, 2 తేదీలు మంచివి. మూల- ఆత్మబంధు వైనమ్యము- 30 బంధుదర్శనము, శరీరశ్రమ ఇష్టమిత్రగోష్ఠి, కలసివచ్చిన పని చెడుట- పూర్వాషాఢ- ప్రాణమిత్రవైషమ్యము- 30 బంధుదర్శనము, ప్రయాణతొందర. 31 ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన శ్రమ. ఉత్తరాషాఢ- ధనవిషయమై ప్రయత్నము- 27ఇష్టమిత్రగోష్ఠి, కార్యవైకల్యము- 31 బంధుదర్శనము దేవతారాధన- 31 ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ వివాద.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము-కాని దరిద్రదశ, ఇనుమడించిన భీతి, క్లేశము, చిత్తచాంచల్యము, ఆపద, శత్రుభీతి సంప్రాప్తమవుతవి- 28, 29 తేదీలు మంచివి- శ్రవణం- రాజకీయ వ్యవహారజయము- 27 బంధుదర్శనము ధనవ్యయము- 29 బంధుదర్శనము, ధనలాభము- పూర్వాభాద్ర- స్వాధీనాభివృద్ధి. 28 బంధుదర్శనము, పుణ్యకార్యాచరణ. 29 ఇష్టమిత్రగోష్ఠి మధుర పదార్థ భక్షణము- 2 ఇష్టమిత్రగోష్ఠి విశోద క్రీడాసక్తి.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది- లాభప్రదమైన కాలము- సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది- సుఖము ఎడతెగకుండా ఉంటుంది- శుభప్రాప్తి యుండగలదు- కాని ద్విగుణీకృత వ్యయము, హాని, దుఃఖము సంప్రాప్తమవుతవి- 2వ తేదీ మంచిది. ఉత్తరాభాద్ర- స్వప్రజ్ఞా కార్యాలో చనము. 29 బంధుదర్శనము, అమితాహార భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి, శుభియైన వస్త్రధార. 2 బంధుదర్శనము, ధనలాభము- రేవతి- అకస్మాత్ ధనవ్యయము- 29 బంధుదర్శనము, అన్యకులజులతో పరిచయము- 30 ఇష్టమిత్రగోష్ఠి, బద్ధకము.

నెల్లూరు సాంస్కృతిక మరియు విద్యాభివృద్ధి సంస్థ బాలబాలికల బృందం తిరుమల్లెలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని ఈనెల 19వ తేదీన కలసినప్పటి చిత్రం.

వరిసాగు

ప్రపంచంలోని ఇతర దేశాలకన్న భారతదేశంలోనే హెచ్చు విస్తీర్ణంలో వరి పండించబడుతూవుంది- భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ ధాన్యాగారమని ప్రసిద్ధి- ఈ రాష్ట్రములో యేటా రమారమి 72 లక్షల ఎకరాలలో 36 లక్షలటన్నుల ధాన్యం పండించబడుతూవుంది. అనగా దేశం మొత్తంలో వరిసాగు చేయబడే విస్తీర్ణంలో సుదవవంతు భూమి, దేశ ఉత్పత్తిలో ఎనిమిదవవంతు ఉత్పత్తి ఆంధ్రకు చెందివున్నవి.

వరిసాగులో ఎకరానగటు దిగుబడిని హెచ్చించడం మన ప్రధాన సమస్య. ఆంధ్రలో ఎకరా సగటు దిగుబడి 1167 పౌనులు. భారతదేశ ఎకరా సగటు దిగుబడి 772 పౌనులు. జపాను దేశంలో ఎకరా సగటు దిగుబడి 2350 పౌనులట.

మన దేశంలో పంట దిగుబడి తక్కువగా వుండడానికి నీటివసతి సరిగా లేకపోవడం, వాతావరణ స్థితిగతులు, తగురకపు విత్తనం వాడకపోవడం, ఎరువులు తక్కువగా వాడడము, క్రిమి కీటకాదుల నుండి పైరును రక్షించక పోవడం, మేలురకపు సాగు పద్ధతుల వలంబించక పోవడం ముఖ్య కారణములై వున్నవి- కలపెట్టిన ప్రొజెక్టులన్నీ పూర్తి అయితేనే నీటి సక్కచ్చి- ఇష్టమిత్రగోష్ఠి, ధనవ్యయము- 31 బంధుదర్శనము, నీటికి సంబంధించిన వస్తులాభము. ధనిష్ఠ- రాజకీయ వ్యవహారజయము, 27 బంధుదర్శనము, రాజకార్యార్థ ప్రవసంగములు- 28 ఇష్టమిత్రగోష్ఠి, నిర్హేతుక శత్రుత్వము- 1 ఇష్టమిత్రగోష్ఠి శిల్పిలోలత్వము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం- పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు,

ఈవారము సుఖముతో ప్రారంభమై ఆరోగ్యముతో అంతమవుతుంది- శుభప్రదమైన కాలము సౌఖ్యము ద్విగుణీకృతముగా ఉంటుంది- లాభము ఎడతెగకుండా ఉంటుంది- కాని త్రిపుట, లోకుల దృష్టిలో తేలికతనము, క్లేశము, శోకము సంప్రాప్తమవుతవి- 30, 31, 1 తేదీలు మంచివి- శతభిషం- యత్నీకృత కార్యసాధనము- 28 బంధుదర్శనము, పుణ్యకార్యాచరణ. ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము- 1 బంధుదర్శనము' ధనలాభము- పూర్వాభాద్ర- స్వాధికారాభివృద్ధి. 28 బంధుదర్శనము, పుణ్యకార్యాచరణ. 29 ఇష్టమిత్రగోష్ఠి మధుర పదార్థ భక్షణము- 2 ఇష్టమిత్రగోష్ఠి విశోద క్రీడాసక్తి.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది- లాభప్రదమైన కాలము- సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది- సుఖము ఎడతెగకుండా ఉంటుంది- శుభప్రాప్తి యుండగలదు- కాని ద్విగుణీకృత వ్యయము, హాని, దుఃఖము సంప్రాప్తమవుతవి- 2వ తేదీ మంచిది. ఉత్తరాభాద్ర- స్వప్రజ్ఞా కార్యాలో చనము. 29 బంధుదర్శనము, అమితాహార భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి, శుభియైన వస్త్రధార. 2 బంధుదర్శనము, ధనలాభము- రేవతి- అకస్మాత్ ధనవ్యయము- 29 బంధుదర్శనము, అన్యకులజులతో పరిచయము- 30 ఇష్టమిత్రగోష్ఠి, బద్ధకము.

ఇలా వరుసలలో నాటితే జపానుపైపాటు పనిముట్టును వరుసల మధ్య నడిపి కలుపు బాగా తీయవచ్చు. కలుపుతీయని పైరు కర్ర చేయదని సామెత. పైగా ఇందువల్ల నేలంతా కదుపబడి పైరుబాగా దుబ్బుచేస్తుంది. పెరికిన గడ్డిగాదములను మళ్ళలోనే తొక్కితే కొంతబలం చేస్తుంది.

వరిసాగుకు నీరే ప్రాణం. సకాలములో నీరు తగినంత లభించాలి. నీటి నుంపు లేకుండాలి. నీరుతీసివేయదలచినప్పుడు పూర్తిగా వెళ్ళిపోయ్యే వీలు ఉండాలి. నేల లోతులకూడా నీటి కదలిక కొంతవరకుండాలి. వీటిపైనే వరిపంట మంచి చెడ్డలు ఆధారపడి వున్నవి. నేలను ఎప్పుడూ గట్టిపడుట్లుగాని, బీటలు తీయునట్లుగాని అరగట్ట కూడదు. నేల ఆరిపోతే కలుపు బడుతుంది. ఆరినకొద్దీ పాత నీటిని తీసివేసి కొత్త నీటిని పెడుతూ రావాలి. ఎంత సత్తువగల నేల అయినా నీరు చెల్లిపోవడానికీ, నీటి కదలికకూ తగు వీలు లేకపోతే మంచి పంట పండే అవకాశం వుండదు.

[illegible] రాజేంద్రనగర్, ఐచ్చిరెడ్డి పాలెం కేంద్రములు ముఖ్యమైనవి. పైరు పడిపోకుండా వుండుటకు 1781, 3282 రకములు మంచివని తేలినది. అగ్గి తెగులు పట్టకుండుటకై 6517, 6522, 5852, 5392 రకములు సాగుచేయాలి. ముందుగు భూములకు పి-ఎల్-ఎ-2, 3, 4 రకములు తగినవి. పి-ఎల్-ఎ-2 రకము ఐదడుగుల లోతు నీరువున్నా తట్టుకొని నిలిచి ఎకరాకు రెండువేల పౌనులవరకు పండగలదు. చవిటి నేలకు కొత్తగా ఎంచితీయబడ్డ 10029, 10034 రకములు అనువైనవి. కనుక రైతులు తమ భూములకనువైన మేలు రకములనే సాగుచేయాలి.

వరిసాగుకు అభివృద్ధి కరమైనసాగు పద్ధతు లవలంబించడం ఎంతైనా అవసరం. విత్తనములు పొలంలో నాదజల్లి పైరు పెట్టడం కంటే నారు పోసి పెంచి పొలంలో నాటినందువల్ల ఎక్కువ పంట పండుతుంది. నాటిన పైరుకు నష్టం లేదని పెద్దలు చెప్పారు. నారుమడిలో దృఢమైన విత్తనములనే విత్తాలి. విత్తుటకు ముందు నాటిని ఆగ్రోసాన్ అను మందులో కలిపినట్లయితే విత్తనం ద్వారా సంక్రమించే మొదలు చీడను, మాచిక తెగులువంటి వాటిని నివారించవచ్చు- నారుమడిలో హెచ్చు విత్తనం వేయకూడదు. తక్కువ విత్తనం చల్లినందువల్ల నారు మొక్కలు బలముగావుండి పండ దిగుబడి హెచ్చుతుంది. ఎకరాకు 10 మొదలు 15 పౌనుల విత్తనంచాలు- దీనిని 5 మొదలు 7 సెంట్ల నారుమడిలో చల్లాలి. పొలమును బాగా దమ్ముచేసి మెరక చల్లములు లేకుండా సమముట్టం చేయాలి. వంగ చుదురు వరి లేత అన్నారు. నాటువరికి నారు పొడవుగా ఎదిగివుంటే చివళ్ళను కొంతవరకు కోసివేయుట మంచిది- వరిని ఎంత ముదర నాటిన అంత ఎక్కువగా పంట చేతికందుతుంది. నాటు ఆలస్యమైనకొలది పంట క్షీణిస్తుంది- ముదురున వేసిన పంట, మునుమున పుట్టిన కొడుకు వర్షాలు కురిసినకొద్దీ నేల భౌతికస్థితి మారిపోయి పైరుకంతి అనుకూలముగా ఉండదు. చీడలు, తెగుళ్ళు హెచ్చుతాయి. పైరు పెరుగుటకు గల కాలం తక్కువై పోతుంది. నారు బలిష్టంగా ఆరోగ్యంగావుంటే కొంచెం దూరంగా నాటినా దగ్గరగా నాటినా, ఒక్కొక్క మొక్క నాటినా, రెండు మూడు నాటినా పంటలో అంతగా వ్యత్యాసముండదు. నారు నెంత శ్రద్ధగా పెంచినా కొన్ని నీరసపు మొక్కలుండకపోవు. వాటిని తీసివేసి నాటాలి. వరుసలలో నాటాలి. ఇందుకు ఇటీవల మార్కర్ అనే పనిముట్టు వాడకంలోకివచ్చింది. దీనితో వరుసలలో నాటితే జపానుపైపాటు పనిముట్టును వరుసల మధ్య నడిపి కలుపు బాగా తీయవచ్చు. కలుపుతీయని పైరు కర్ర చేయదని సామెత. పైగా ఇందువల్ల నేలంతా కదుపబడి పైరుబాగా దుబ్బుచేస్తుంది. పెరికిన గడ్డిగాదములను మళ్ళలోనే తొక్కితే కొంతబలం చేస్తుంది.

వరిసాగుకు నీరే ప్రాణం. సకాలములో నీరు తగినంత లభించాలి. నీటి నుంపు లేకుండాలి. నీరుతీసివేయదలచినప్పుడు పూర్తిగా వెళ్ళిపోయ్యే వీలు ఉండాలి. నేల లోతులకూడా నీటి కదలిక కొంతవరకుండాలి. వీటిపైనే వరిపంట మంచి చెడ్డలు ఆధారపడి వున్నవి. నేలను ఎప్పుడూ గట్టిపడుట్లుగాని, బీటలు తీయునట్లుగాని అరగట్ట కూడదు. నేల ఆరిపోతే కలుపు బడుతుంది. ఆరినకొద్దీ పాత నీటిని తీసివేసి కొత్త నీటిని పెడుతూ రావాలి. ఎంత సత్తువగల నేల అయినా నీరు చెల్లిపోవడానికీ, నీటి కదలికకూ తగు వీలు లేకపోతే మంచి పంట పండే అవకాశం వుండదు.

[illegible] పైరు పెరుగుటకు గల కాలం తక్కువై పోతుంది. నారు బలిష్టంగా ఆరోగ్యంగావుంటే కొంచెం దూరంగా నాటినా దగ్గరగా నాటినా, ఒక్కొక్క మొక్క నాటినా, రెండు మూడు నాటినా పంటలో అంతగా వ్యత్యాసముండదు. నారు నెంత శ్రద్ధగా పెంచినా కొన్ని నీరసపు మొక్కలుండకపోవు. వాటిని తీసివేసి నాటాలి. వరుసలలో నాటాలి. ఇందుకు ఇటీవల మార్కర్ అనే పనిముట్టు వాడకంలోకివచ్చింది. [illegible] ఎరువులు చాలా ముఖ్యమైనవి. మన దేశ భూములలో నత్రజని తక్కువ. కనుక నేంద్రియపు ఎరువులు, రసాయనిక ఎరువులు వాడి ఉత్పత్తిని అధికం చెయ్యాలి. నత్రజనిని యే రూపమున సప్లయిచేసి నప్పటికిని వరి పైరు బాగా తీసుకుంటుంది. ఎంచి తీసిన వరికరములు ఎరువులు బాగా వేస్తే అధికంగా పంట నిస్తాయి. వరికి అమోనియం సల్ఫేటు తగినరసాయనిక ఎరువు. ఇందులో 25 శాతం నత్రజని కలదు. వేసిన వెంటనే ఇది నేలలో కలిసిపోయి పైరుకు అందుతుంది. ఒక మాదిరి భూములకు ఎకరాకు 150 నుండి 200 పౌనుల అమోనియం సల్ఫేటువేస్తే 400 నుండి 500 పౌనుల పంట అదనముగా పండుతుంది దీనిని, నాట్లువేయుటకు వారంరోజులముందు మెట్టదుక్కి సమయంలో నాగటి చాలులో రెండు మూడు అంగుళాల లోతునవేస్తే చాలాలాభం.అలా వీలు కానప్పుడు పైరుపైయాలంటి మందిని అరగట్టి వేయాలి. లేకపోతే నీటిలో కొట్టుకుపోతుంది- ఆంధ్రలో వరికి ఎకరాకు 150 పౌనులనూపర్ ఫాస్ఫేటులోగాని, ఎమ్మకలపొడిగాని వేయవచ్చు. తుమధ్య యూరియా అనేమోటాణిన ఎరువు వస్తూవుంది- ఇది యెకరానికి 66 పౌనులు చాలు-ఇందులో 33 పౌనులు నాట్ల సమయములో వేయాలి- తక్కిన దానిలో 16 స్నుర పౌనులు దుబ్బుకట్టునప్పుడు, తక్కిన 16 స్నుర పౌనులు పూత సమయమున వేయాలి- మడిలోద అయితే రైతులీదే!

ఇంతవరకూ చేసినకృషి అంతా ఒకయెత్తు. పెరిగే పైరుకు పడే తెగుళ్ళను, కీడరను నివారించడం ఒకయెత్తు అరిష్టములవల్ల పంటదిగుబడి చాలా కగ్గుతూవుంది- అగ్గి తెగులుకు నత్రజని ఎరువులు వాడుట మంచిదికాదు- కాటు కాలమునుమార్చాలి- తెగులు పొడసూపగనే బోర్డో మిశ్రమము వల్లి నీరుకట్టాలి. దుంప తెగులు పట్టిన దుబ్బులను పెరక వాల్చాలి. నుసిపుర్గు పడ్డచిలుకలు కన్పిస్తే డి-డి-టి- పల్లాలి వరిచేలకు బి-హెచ్-సి- కలిపినపిటిని చేనుపై చల్లితే అ చీడ నశిస్తుంది.మళ్ళలోనుర్పరుపుసాము విస్తారము పట్టితే గుడరాల్ అనుమందు పిచికారీజాడితే జాముకగ్గి పంట బాగా పండుతుంది- నారుమళ్లలో పచ్చపురుగు కనిపిస్తే గామెక్సీన్ పొడిచల్లాలి- కొరుం తొలకు గామెక్సీన్ పొడిచల్లిబలమైనఎరువు వేయాలి- ఎలుకల చెడదను జింక్ ఫాస్ఫైడ్ కలిపిన ఎరలుపెట్టి నివారించాలి- మిడతలనూ గామెక్సీన్ డి. 120 పొడిచల్లి నివారించవచ్చు-

పంటకు వచ్చేసరికి చాలా వరికరాలు పడిపోతాయి-ఇలా పైరు పడిపోవడం నష్టమేకదా- పైరుపూతకు రాకముందే అధికంగా పెరిగిపడిపోతే నూటికి 50 పాళ్ళ వరకు పంటనష్టముంటుంది తొలిన తరువాత పడిపోతే కష్టం తక్కువ కనుక నే పడిపోకుండా వుండే వరికాలు ఎంతితీయబడుతూవున్నవి- వరిని వరుసలలో నాటినప్పుడు నాటిన 6 లేక 7 వారాలకు వరుసల ప్రక్కనున్న మట్టిని మొక్కల మొదళ్ళపైకి ఎగదోసి చిన్నగట్టుగా చేస్తే మొక్కలకు మంచి పుష్టాదియోర్పడుతుంది- పైరు పడిపోకుండా కొంతవరకు నివారించవచ్చు.

ఇంతజాగ్రత్తగా వరిపైరును పెంచితే పల్లంలోనున్నవాడూ, పల్లకీఎక్కువాడూ ఒకటేనన్న సామెత అక్షరాలా నిజమవుతుంది.

(వి.సి.ఎ.ఆర్)

రీటాదేవి నాట్యం

పశ్చిమ జర్మనిపౌరుల మన్నన లందుకున్న భారత నర్తకి

న్యూరెంబర్గు (డాక్టి)మే 26 పశ్చిమ జర్మని పౌరులకు భారతదేశం అంటే స్వప్నసీమ. ప్రాచీన గాథల్ని బట్టి వారు తెలుసుకున్న దానిని బట్టి ఆ అభిప్రాయానికి వచ్చేరు. పేరుపొందిన భారతీయ నర్తకులు పశ్చిమజర్మని సందర్శించినప్పుడు ఆ సదభిప్రాయానికి వచ్చేరు. పేరు పొందిన భారతీయ నర్తకులు పశ్చిమ జర్మనీ సందర్శించినప్పుడు ఆ సదభిప్రాయం కళ్ళకు కట్టినట్టు అనుభవిస్తుంది. వారు ధరించే నాట్య దుస్తులు జర్మనుల తన్మయత్వంపొందేటట్టు చేశాయి. ప్రపంచంలో భారతీయ నాట్యము అందుకున్న స్థానం మరో దేశం అందుకోలేదు. ముఖ్యంగా భావ ప్రకటనలో భరత నాట్యం పేరుమోసింది. ఇది అనాదిగా వస్తున్న సంస్కృతి-సంప్రదాయం; భరతనాట్యం చూచిన ప్రతి జర్మను పౌరులను ఇండియా గౌరవ భావం సంపాదించుకున్నది-

రీటాదేవి భారతీయ నాట్యమందరి. ఇటీవల ఈమె బవేరియాలోని న్యూరెంబర్గులో నాట్య ప్రదర్శన ఇచ్చింది. ప్రేక్షకులు ప్రదర్శనమొదటి నుండి తిరవరకు కిక్కురు మనకుండా చూచేరు. ఈ నాట్యకర్త్రి ఇండో-జర్మను సాంస్కృతి ఆహ్వానంపై నిర్వహించబడినది. "రీటాదేవి నాట్యం" అనిపోస్టరు చూడగనే ప్రతివాడి మనస్సు మధ్యదానులోని భరతనాట్యం, అస్సామలోని మణిపూరి, కేరళలోని కథాకళి, ఆంధ్ర నుండి కూచిపూడి జ్ఞప్తికి వచ్చాయి- ఆమె శివుడినికలుచుకుంటూ కీర్తన పాడింది. తరువాత విద్యావతి అను మైథిలి కవి రచించిన భావగేయాన్ని శృంగార చేష్టలతో "అభిసారిక" పాత్రఅభినయించి ప్రేక్షకుల మన్నన పలందుకుంది. భరత నాట్యశాస్త్రములో చిత్రించిన నవభావాల్ని అతిచాతుర్యంగా ప్రకటించి జర్మను పౌరులకు భరతశాస్త్ర ఉత్కృష్టతను చాటింది-

భారతీయ జర్మన్ పత్రిక "నూరెంబర్గు జ్యాంటెంగు" నాట్యాన్ని వ్యాఖ్యానిస్తూ ఇలా పేర్కొన్నది- పాటకారి బద్ధమైన మృదంగధ్వనుల నృత్యభంగిమలలో నేర్పరించబడిన నర్తకి అభినయానికి మరింత చక్కదనాన్ని ఆపాదించాయి- రీటాదేవి నాట్యం లయబద్ధమై చక్కటి కల్పనలతో భారతీయ తత్త్వపారాన్ని ప్రకటించాయి." నాట్య భంగిమను భావప్రకటనతో లయముచేసి రీటాదేవి తన భరత నాట్య చతురతను దర్శింపించింది కూడ అపరిత్రవాసింది- మరొక నాట్య కళాకారుడు రాఘవన్ నాయర్ కూడ ఆ సాయంత్రం శాస్త్రప్రకారంలో పాల్గొని "శకుంతల" అను నృత్య నాటికను ప్రదర్శించాడు.

జయప్రదంగా భరతనాట్య కచేరి ముగియగనే ప్రేక్షక జనము ఉద్వేగపడ్డట్టుకొట్టి రీటాదేవి పట్ల మెచ్చుకోలు ప్రకటించారు- ఆ సాయంత్రము కచ్చేరివల్ల వచ్చిన రాబడిలో అధికభాగం జర్మనీలో సంభవించిన వరద బాధితులకు ఇచ్చివేసింది.

(యు-పి-యస్-)

.....

ఉంగుటూరులో వ్యవసాయ కళాశాల స్థాపనకు యత్నం

హైదరాబాద్, మే 23

పశ్చిమగోదావరిజిల్లా ఉంగుటూరులో వ్యవసాయ కళాశాల నేర్పాటు చేయుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి.

కళాశాల నిర్వహణ కార్యతను ప్రభుత్వం చేపట్టాలని లేకున్న కమిటికి అప్పజెప్పాలని అభ్యర్థించనైనది.

కళాశాల యేర్పాటునకు మూర్తిరాజు ఎం. ఎల్. ఏ. ప్రధాన పోషకులుగా నున్నారు.

పోవడం నష్టమేకదా- పైరుపూతకు రాకముందే అధికంగా పెరిగిపడిపోతే నూటికి 50 పాళ్ళ వరకు పంటనష్టముంటుంది తొలిన తరువాత పడిపోతే కష్టం తక్కువ కనుక నే పడిపోకుండా వుండే వరికాలు ఎంతితీయబడుతూవున్నవి- వరిని వరుసలలో నాటినప్పుడు నాటిన 6 లేక 7 వారాలకు వరుసల ప్రక్కనున్న మట్టిని మొక్కల మొదళ్ళపైకి ఎగదోసి చిన్నగట్టుగా చేస్తే మొక్కలకు మంచి పుష్టాదియోర్పడుతుంది- పైరు పడిపోకుండా కొంతవరకు నివారించవచ్చు.

ఇంతజాగ్రత్తగా వరిపైరును పెంచితే పల్లంలోనున్నవాడూ, పల్లకీఎక్కువాడూ ఒకటేనన్న సామెత అక్షరాలా నిజమవుతుంది.

(వి.సి.ఎ.ఆర్)

బాల విహార్

పండిత మూర్ఖుడు

ఏకాంతమున నేదియో చింతించు రావణుని నమీపించి, ప్రేమాతిశేకమున నాతని భుజముపై శ్రీలు మయు కుమారి.....

"నా నాథుడు పరాక్రమసంపన్నుడు కిక్కిన వారు. అధిక కీర్తి మానన్నులు- భృత్యులను పోషించువారు. మహా తపస్సంపన్నులు- మన్మథ రూపులు. ఏలనో మానము వహించియున్నారు?"

అవును ప్రాణేశ్వరీ!

శివ ప్రత్యర్థియై శిరస్సుల నగ్నియందు బ్రేల్చుట - మున్నగు భయంకర కర్మలగామించిన పీకులు!

అందుకు సందియమా?!!!

సమస్త వేదముల నధ్యయనించిన వారు. సకల ధర్మముల నెఱింగినవారు!

నాథా! సుందరీ!

రాజనీతి యందు పండితులు! దైవ భక్తులు; నీతి కోవిదులు, సకల భూత భయంకరులు.

అవును ప్రేయసీ, అవును. యేల యిట్లు ప్రియవచనము లాడెదవు?

సకల దేవతల మర్మములు నెఱింగిన వారు. మహాబలసంపన్నులు, పరస్త్రీల వాంఛించుట పాప హేతువని యెరుగరా ప్రభూ!

యెరుగగ యేమి!

అయిన తెలిసియే సీతాపహరణ మొనర్చితిరా! తొల్లి యెక్కడుపుడు విధాత "పర స్త్రీల బలత్కరించిన శిరస్సు ... "ప్రేయిప్రక్కలనునని శపించెన."

అసంగరము ప్రతిపాదమను గాథ- [illegible] సందర్శన మొందిన నాకు నాపూర్వ సంచిత కర్మలు తెలిసియేయున్నవి.

ప్రభూ! మీరు మే ధావులు! మదీయ ప్రాణేశ్వరులు, పూజ్యులు; సర్వమూ తెలిసియే అగ్నిజ్వాలను ఆలింగన మొనర్చ యత్నింతురా!

అవును దేవీ- అవును-

అట్లయిన సీత నాకన్న రూప వతియా!

ఆ సౌందర్యము, అఖిలవగు నీకేమి తెలియును. సౌందర్యోపాసకులైన మాబోటి ప్రభువులకు దక్క....

ప్రభూ (కోపముతో) కులమందు; ఐశ్వర్యమందు; సౌందర్యమందు; చాతుర్యమందు; జాతన్న అధికురాలా లేక సమురాలా!

ప్రియా!మండోదరీ! శాంతింపుము- నేను నిన్నవమాన పరుచుటలేదు- ఆ

వసంతకుసుమాకరము
అతిమోత్రము మధుపేయమునివారించినంచి
సిద్ధమకరధ్వజము
రక్తపుష్టి నరములబటుత్వము బలము
సంతోషముకలిగించును.
నిత్యరక్త వ్యాధిరసము
అగ్నిమాంద్యము అజీర్తి పోగొట్టును
శ్రీజయలక్ష్మీ ఔషధాలయము

ఈ రోజు మంగలివానితో సంప్రదించండి
డేవిడ్ కట్ ఏలా ఉంటుంది?
దానికి ప్రత్యుత్తరము రాని చో
బొంబై-కా-చోర్
చూడండి.
ఇది పొరలిపోయే నవ్వులతో నిండి ఉన్నది.
Cinecom.

నేటి రాత్రి నేటి రాత్రి
క్రిక్కిరిసిన ప్రేక్షకులతో థియేటర్లు నిండిపోవుచున్నవి.
శరత్‌చంద్ర ఛటర్జీస్ అలోక్ భారతీ ప్రొడక్షన్స్:
సాతేలాభాయ్
(హిందీ)
కా: గురుదత్, ప్రణతిఘోష్, రాజ్‌కుమార్, బిపిన్‌గుప్త, కన్హయ్యలాల్, ఎస్. ఎన్. బెనర్జీ, హనీఇరాని, పరోష్ ఇరాని మొ:
పాటలు: శైలేంద్ర సంగీతం: అనిల్ బిశ్వాస్ దర్శకత్వం: మహేశ్ కౌల్
బసంత్ - హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.
మరియు మోహన్ రాజ్‌మహల్ హనుమాన్
కరంగాబాద్ జాల్నా మహబూబ్‌నగర్
Bahar) రెమిసీ విడుదల.

6 వ సంయుక్త వారం

కా: ఎన్. టి. రామారావు, దేవిక, ఎస్. వి. రంగారావు, కన్నాంబ, నాగయ్య, బాలకృష్ణ, పద్మనాభం, రాజశ్రీ మీనాకుమారి.
సాగర్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-0, 9-30.
లక్ష్మి సుందర్ మోహన్
వరంగల్ ఖమ్మంమెట్ నిజామాబాద్.
రాజశ్రీ విస్తృత్ విడుదల.

12 వ సంయుక్త వారం:

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:
భీష్మ
అశోక్ మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-0, 9-30.
మార్కండేయ— వరంగల్
—పూర్ణా రిలీజ్.

హైదరాబాదు-ఎ

46.4 మీ (740 కిలోసై)

మే 29 సోమవారం

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని: శ్రీశైల మల్లికార్జున సుప్రభాతం, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శకలం: (విజయవాడ నుండి రిలే) 7-30 సంగూబాయ్ హంగల్: ఖయాల్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శకలం రాగకాఫీ. 8.45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే). 1.00 బుడ్డి లక్ష్మీనాయుడు, 1-30 విశ్వవిద్యాలయానికు 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి పరె 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి పరె, 2-30 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

సా: 6.00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (హిందీ) 7-00 తె-వా, 7-15 సోక్-ఓ-సాక్: కె ఎమ్ జేగ్, 7-30 కర్ణాటక సంగీత కచేరీ (విజయవాడనుండి రిలే), 8-45 ఢిల్లీనుండి రిలే, 9.00 అం-వా, 9-15 ఉ-వా: 9-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు (విజయవాడనుండి రిలే), 9-45 ధ్వని మాగజైన్ కార్యక్రమం విశేషలింగం "సంచిక" సంపాదకులు: వార్త వెంకటేశ్వరరావు, పాల్గొనువారు: ఎం. వీరభద్రశాస్త్రి, సి నారాయణరెడ్డి, కె. బాలేందు శేఖరం, గోరాశాస్త్రి, ఎస్. వి. గోపాలశాస్త్రి 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వరె, 7-45 ప్రసార సమాప్తి.

49.02మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవరె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాదు ఎవరె, 2-00 బుడ్డి లక్ష్మీనాయుడు, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాదు ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వరె, 9-15 లలిత్ సంగీత్: సౌమిత్రి. పి బి. శ్రీనివాస్, ఆర్. బాలసరస్వతి, 9-30 హైదరాబాద్ ఎ వరె, 10-30 వాతావరణసూచన. ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుభోదయం, 6.45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 ప్రసార విశేషాలు. 7-00 తె వా, 7-15 సంగీత శకలం. 7-30 హైదరాబాద్ వరె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 బి లక్ష్మీనరసిమ్మ వీణ, 1-30 విశ్వవిద్యాలయానికు (హైదరాబాద్ నుండి రిలే), 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 పేమవరంలో జరిగిన కచేరీల నుండి కొన్ని ముక్కలు, 9-00 అం-వా, 9-15 పాల్ఘాట్ టి ఎస్. మణి అయ్యర్: మృదంగం 9-30 ఆంధ్ర దేశపు జానపద గేయాలు 9-45 ధ్వని మాగజైన్ కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే). 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

గుండెజబ్బులవల్ల మరణాలు

నానాటికి అధికమౌతున్నవని

డా॥ సుశీలా నయ్యర్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 26

గుండెజబ్బులవల్ల మరణాలు నానాటికి పెరుగుచున్నవని నిన్న లోకసభలో ఆరోగ్యమంత్రిణి డా॥ సుశీలా నయ్యర్ వెల్లడించింది

ప్రపంచ మంతట యీజబ్బు పెరుగుచుండుటకు కారణాలేవో తెలుసుకొనుటకై పరిశోధనలు జరుగుచున్నవని డా॥ వి. శ్రీనివాసన్ కు ఆమె తెలిపింది

క్రైడ్ యూనియన్ మహాసభ

హైదరాబాద్, మే 26

ఆంధ్రప్రదేశ్ క్రైడ్ యూనియన్ మహాసభ వచ్చే సెప్టెంబరు మొదటి వారంలో జరుగుతుంది.

కార్పొరేషన్ చౌకదుకాణాలు మూసివేత

సమస్య

రాగల పరిస్థితులు వ్యవసాయ మంత్రికి నివేదన

హైదరాబాద్, మే 26

జంటనగరాలలో నిర్వహించబడుతున్న చౌక (విక్రయం) దుకాణాలను నగర మునిసిపల్ కార్పొరేషన్ మూసివేస్తే వాటిలో పనిచేయు 8 వందల మంది ఉపాధి కోల్పోయి నిరుద్యోగులవుతారు.

ఈ దుకాణాలలో మంచి పరుకు లభ్యమవుతున్నందున వాటిని యెత్తివేసినందుకు విరిమయదాన్లలో కొద్దినుండి నూతనంగా కార్పొరేషన్ వీనుకొనే చర్యవల్ల హక్కులను వెలిబుచ్చడానికి వీలేర్పడగలదని పేర్కొంటూ (తిండి గింజలు) ఆహారవస్తువుల ధరలు అదుపులో వుంచడానికి యీ పాపులు దోహదం చేస్తున్నాయని అవి మూతపడితే ఆహారపదార్థాల ధరలు అధికంగా పెరిగిపోవటానికి అవకాశ మేర్పడగలదన్న విషయాన్ని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీబలరామ రెడ్డికి కార్పొరేషన్ చౌకదుకాణాల విభాగం సంఘ రాయబారవర్గం నివేదించింది.

ఈ రాయబారవర్గంలో చౌకదుకాణాల ఉద్యోగులసంఘం అధ్యక్షులు శ్రీటి. గోవిందసింగ్ శ్రీయం.యం-హసీం ఎం. ఎల్ ఏ, కలరు. వీరు నిన్న వ్యవసాయ మంత్రి శ్రీ బలరామ రెడ్డిని కలుసుకొని చౌకదుకాణాలను యెత్తివేయుటవల్ల తలెత్తగల పరిస్థితులను పై విధంగా వివరించారు వ్యవసాయమంత్రితననుకలసిన రాయబారవర్గం తెలిపిన అంశాలను సావధానముగా విని యీ దుకాణాలకు తుదిప్రతిపత్తి స్థానే మధ్యప్రదేశ్ విధ్యం పరిధరా చేసేటట్లు చూడగలమని చెప్పినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం వీటికియిస్తున్న యీతిష్ఠ బి య్యము గురించి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పబడుచున్నది.

మెసర్స్ కల్పసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, మే 26

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పొలకుర్లు బియ్యం	55-00 18-00
గుజ్జాలు	59-00 63-00
నెం. 19 నెంబర్లు	51-00 58 00
దొడ్డు బియ్యం	47-00 52.00
గర్సాలు	50-00 58-00
హానకరాంలు	55-00 58 50
బంగారు తీగెలు	68-00 88-00
గొట్టెబియ్యం	48.00 46.00
24 నెంబర్లు	64-00 66.00
ఎస్. కె. బియ్యం	63.00 65.00
కొత్తసాంబర్లు	34 50 75-00
పాతసాంబర్లు	85-00 94-00
మసుమ బియ్యం	57-00 58-00
పచ్చళ్లొన్నలు	37-00 38 50
చప్పళ్లొన్నలు	38-00 41-00
తెల్లళ్లొన్నలు	48-00 47.50
పసుపు	175-00 178-00
కందులు పెద్దవి	58 00 56-00
కందులు చిన్నవి	49-00 51-00
మినుములు	76-00 79-00
సెనగలు	46-00 47 00
పెసలు	51-00 53-00
ఉలవలు	28-50 31-00
తెల్లం	44-00 50-00
తెల్లమిరపకాయలు	155-00 210-00
చింతపండు	64-00 90-00
వుల్లిగడ్డ	9-50 19-00
యెల్లిగడ్డ	65-00 75-00
తెల్లనువ్వులు	106-00 195-00
ఆముదాలు	62-00 68-00
పసియాలు	58 00 66-00
తుమసులు	57-00 61 00
ఇలాతిపల్కు పెద్దది	102-00 104-00
ఇలాతిపల్కు నం॥ 15	76 00 82-00
బన్సి గోధుమలు	58-00 68 00
శర్బతి గోధుమలు	59 00 65-00
పత్తిగింజలు	84.00 88-00
కందిపప్పు పెద్దది	78-00 75-00
కందిపప్పు చిన్నది	88-00 6 9.00
పెసరపప్పు	56-00 58-00
మినుపపప్పు	104-00 1 6.00
పెసరపప్పు	74 00 76-00
శనగపిండి 10 కిలో	18-60 18 56
పల్లిపిండి	24-75 26-00

వెండి, బంగారు ధరలు

కమ్ముదాల రామచలుగారిచందర్ యస్ ఫోన్ నెం. 4890

హైదరాబాదు, మే 24

బంగారం 10 గ్రాం	126 25
అశోక్ చిప్ ,,	126.50
వెండి	98-00
వెండి (100)	22500
వెండి చిల్లర	3-80

ముదికి పేటల గృహ నిర్మాణ కార్యక్రమం

పటేల్‌సింగ్ బోర్డు స్వీయ కృషి

హైదరాబాద్, మే 21

నగరములోని ముదికి పేటలలో పేదవారి గృహనిర్మాణముపట్ల పటేల్‌సింగ్ బోర్డు ప్రత్యేక కార్యక్రమము నేషనల్ హౌట్స్ యూనియన్ సహకారముతో తలపెట్టినది. నగరమున ఒక ఆధునిక సౌకర్యములతో తయారైన పేదవారి గృహమునకు రు. 500 వ్యయము అవటం వేయ బడినది. అవసరానికి ఉపయోగపడుటట్లు నల్లాల సౌకర్యములు స్నాన వాటి గదులు పాయఖానా మూత్రశాలలు మొదలయినవి ఏర్పాటు చేయబడును. సి-బి-బి- ఇళ్లకు మరామత్తుల విషయంతరుచు ఫిర్యాదులు వచ్చుచున్నందువలన, పటేల్‌సింగ్ బోర్డు మరమ్మతులు తమదేనని చేసి పనిని నిబ్బరికి ఆదేశించినది. పటేల్‌సింగ్ బోర్డు చైర్మన్ శ్రీ ఎ- రామచంద్రరెడ్డి జూన్ మొదటివారములో సి-బి-బి-ఇండ్ల మరమ్మతు స్వయముగా పరిశీలించనున్నారు. మునిసిపల్ వ్యవహారములు, పటేల్‌సింగ్ శాఖలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య యిటీవల సి-బి-బి-ఇండ్లపరిస్థితులను స్వయముగా పరిశీలించి పరిస్థితులను అభివృద్ధిచేయుటకు తగుఆదేశములిచ్చినారు- (ప్ర-వి)

బీదర్ జిల్లా సియాల్ గ్రామంలో పోలీస్ కాల్పులు

ఇద్దరు వ్యక్తులకు తుపాకిగుండ్ల వల్ల గాయాలు

బెంగుళూరు, మే 26

బీదర్ జిల్లా తప్ సియాల్ గ్రామములో గత బుధవారం అల్లరిమూకను చెదరగొట్టేందుకయి పోలీస్ రెండు పర్యాయాలు కాల్పులు జరుపగా ఇద్దరికి తుపాకిగుండు దెబ్బలు తగిలాయని యిచటి పోలీసు కేంద్ర కార్యాలయానికి సమాచారమందింది.

రెవిన్యూ అధికారులు భూమి శిస్తు వసూలుకై ఆ గ్రామానికి వెళ్ళగా గ్రామస్థులు రాళ్ళు విసరుటవారం భించారని, మొదట పోలీసు కాల్పు నాశ్రయించవలసి వచ్చినదని, పర్యాయాలు కాల్పులు జరిపవలసి, కొందరిని అరెస్టు కూడ చేసిందని యిచటికి వర్తమానమందింది.

జూన్ 1 నుండి సెలవుదినాల్లో ట్రంక్ కాల్స్ కునగంరేట్లు

లోకసభలో శ్రీ జగ్‌జీవన్ రాం వెల్లడి

న్యూఢిల్లీ, మే 26

జూన్ 1వ తేది నుండి ఆదివారాలలోను, టెలిగ్రాఫ్ సెలవు దినాల్లోను ట్రంక్ కాల్స్‌కు సగంరేట్లు మాత్రమే వసూలు చేయబడునని నిన్న లోకసభలో ట్రాన్సుపోర్టు, కమ్యూనికేషన్లమంత్రి శ్రీ జగ్‌జీవన్ రాం తెలియ జేశారు

సిలోన్, పాక్ ప్రభుత్వాలతో ఒడంబడికలు కుదరగానే ఆదేశాలకు ట్రంక్ కాల్స్ రేట్లు అమలు పరచబడునని కూడ మంత్రి చెప్పారు.

.....

హనుమాన్ వ్యాయామశాల నూతన పాలక వర్గము

హైదరాబాదు, మే 23

శ్రీ హనుమాన్ వ్యాయామశాల పాలకవర్గానికి యీనెల 22 న జరిగిన యెన్నికలలో సంస్థ కొత్త అధ్యక్షులుగా శ్రీ హనుదేవ్ నాయక్ యెన్నికైనారు. యీ క్రింది వారు నూతన పాలకవర్గానికి యెన్నికైనారు: ఉపాధ్యక్షులు శ్రీయుతులు టోకర్సీబాయ్ కపాడియా, మాధవరావు అల్వారీ, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీ యుతులు ఎస్. రత్నం, వానామాత్ కాతేర్, యం. ఎస్. హనుమంతాగౌడ్ మరో 9 మంది సభ్యులుగా యెన్నికైనారు.

అరబ్ రిపబ్లిక్ చేతి వృత్తుల మ్యూజియమ్‌కు భారత చేనేత వస్త్రాలు

భారత రాయబారిచే బహూకరణ

న్యూఢిల్లీ మే 26

కైరోలో నెలకొల్పబడాలి ఉద్దేశింపబడిన సంయుక్త అరబ్ రిపబ్లిక్ చేతివృత్తుల మ్యూజియమునకు అరబ్ రిపబ్లిక్‌లోని భారత రాయబారి శ్రీ ఎం. ఏ. హుస్సేన్ భారతదేశంలో తయారైన అందమైన చేనేత వస్త్రాలు బహూకరించారు. ఇదు నిమిత్తము ఏర్పాటైన ఉత్సవంలో ఈ వస్త్రాలను అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షులు, సాంఘిక వ్యవహారాల మంత్రి అయిన శ్రీ సాఫీ స్వీకరించారు. అందమైన బెనారస్ సిల్కు చీరలు, శాలువలు ఉన్నిశాలువలు మొదలైన వాటిని బహూకరిస్తూ భారత రాయబారి భారత అరబ్ రిపబ్లిక్‌ల మధ్య శతాబ్దాలుగా నిలచిఉన్న స్నేహసంబంధాలనుగురించి ప్రస్తావించారు అరబ్ ఉపాధ్యక్షులు శ్రీ హుస్సేన్ ఈ వస్త్రాల మూలముగా భారతదేశంలోని చేతి వృత్తులలో ప్రాచీన పద్ధతులను తెలుసుకోడానికి వీలుఅవుతుందని చెప్పారు.

.....

మదర్సా ఆలియా, మహబూబియా హైస్కూళ్ళలో తెలుగులో బోధన

ఈ యేడాదినుండి

ఏర్పాటవుతున్నట్లు వార్త

హైదరాబాద్, మే 26

ప్రభుత్వ నిర్వహణలో ఉన్న మదర్సా ఆలియా మట్టిపర్వస్ హైస్కూలులోను, మహబూబియా జాలికల ఉన్నత పాఠశాలలోను జూన్ నుండి హైస్కూలు తరగతులకు తెలుగు బోధనా భాషగా ప్రవేశపెడుతున్నారు.

ఇప్పటివరకూ యీ పాఠశాలలలో ఉర్దూ, హిందీ భాషలే బోధనా భాషలుగా ఉన్నాయి.

90 వేల విలువగల నగలకాజేసిన 4 గుర్రు దొంగలు

కలకత్తా పోలీసులచే అరెస్టు

కలకత్తా, మే 26

గత శనివారంరాత్రి యిచట ఒక ఇళ్ళు దుకాణంలో 90 వేల విలువగల నగలు దొంగిలించబడిన సందర్భాన్ని పురస్కరించుకుని మొన్న 4 గుర్రు అరెస్టు చేయబడ్డారు.

ఒకనిఇంటిపనిమనిషిగదిలో 6 అడుగుల గోయిదీసి ఒకమట్టి పాత్రలో నుంచి పూడ్చిపెట్టిన 75 వేల విలువగల నగలను కూడ పోలీసు వశపరచుకున్నది మిగతా నగలకయి అన్వేషణ జరుగుచున్నది.

.....

పశ్చిమ ఇండియా దీవుల సమాఖ్య యేర్పాటు

8 దీవుల ప్రభుత్వాలకు, బ్రిటన్‌కు మధ్య అంగీకారం

లండన్ మే 26

8 తూర్పుకారిబియన్ దీవుల ప్రభుత్వాలు, బ్రిటన్ నూతన సమాఖ్య నేర్పాటుచేయుటకు అంగీకారం కుదుర్చుకున్నవి.

రెండు వారాల పాటు జరిగిన రాజ్యాంగ సమావేశాంతమున నిన్న యీనిర్ణయం ప్రకటింపబడింది.

బార్‌బడోస్, అంటిగువా, డొమినికా, గ్రెనాడా, మాంట్‌సెర్రాట్, సెయింట్ కిట్స్, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్ అను యెనిమిది దీవులలో వేర్వేరు యీ పశ్చిమ ఇండియా దీవుల సమాఖ్యకు బార్‌బడోస్ రాజధానిగా నుంటుంది

చిన్నపిల్లల ప్రశ్నోత్తరాలు
1. ఏ బండమను నల్లబండమని పిలుతురు?
2. ఏ చుట్టబడిన పిల్లలు దుచికరంగా ఉంటాయి?
నైజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
హైదరాబాదు (ఎ.పి.)
NSZ 1311 TG

వివేకవర్ధిని ఎడ్యుకేషన్ సొసైటి
ఎక్సెల్సియర్ హైస్కూలు
15-6-1962 నుండి ప్రారంభం
గౌలిగూడ, అలోక్ థియేటర్ సమీపమున వి. వి. హైస్కూల్ ఆవరణలో తెలుగు బోధనా భాషతో ప్రాథమిక విభాగం యొక్క 4, 5 తరగతులు.
మే 29 నుండి ప్రవేశములు ప్రారంభించబడును.
వివరములకొరకు మాధ్యమిక పాఠశాల విభాగపు సూపర్ వైజర్‌తో పనిరోజులలో ఉ॥ 9-0 నుండి 11 గం॥ మధ్యన సంప్రదించవచ్చును.
(ఆర్. బి. మధేకర్)
గౌరవ కార్యదర్శి
(A. A)

తెలుగు మీడియం పాఠశాలకు ఉపాధ్యాయులు
కావలెను
దిగువ పదవులకు 1-6-1962 లోపు దరఖాస్తులు కోరబడుచున్నవి.
(1) ప్రధానోపాధ్యాయుడుగా పనిచేయుటకు అనుభవముగల బి. ఎ. బి ఎడ్.
(2) తెలుగు, ఇంగ్లీషు, హిందీ, లెక్కలు, చరిత్ర, సైన్సుల బోధించుటకు మెట్రిక్ లేక మెట్రిక్ ప్రెయిన్డు 2పదవులు. ప్రెయిన్డువారికి ప్రాధాన్యత.
(3) తెలుగు, హిందీ, డ్రాయింగ్, అల్లికపనుల బోధనకు మెట్రిక్ లేక మెట్రిక్ ప్రెయిన్డు అనుభవముగల ఒక ఉపాధ్యాయురాలు.
వెంటనే గౌరవ కార్యదర్శి వెంకట్రావు మెమోరియల్ స్కూల్ ఇన్‌సైడ్ లాల్‌దర్వాజా - హైదరాబాద్ - 2కు దరఖాస్తులు పంపవలెను.
(1) డ్రాయింగ్ మాస్టర్.
అభ్యర్థులు 5-6-1962 సా॥ 4-0 గం. స్కూల్ ఆవరణలో ఇంటర్ వ్యూ కొరకు తమ స్వంత ఖర్చులపై హాజరుకావలెను.

19 వ సంయుక్త వారం


మంచిమనసులు చూడండి
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు. 2-30, 6-00, 9-30.
శ్రీనివాస్ అశోక్
వరంగల్ నిజామాబాదు
"మంచి మనసులు" వెండితెర నవల అమ్మకానికి సిద్ధంగావున్నది.
వెల: 0-75 పోస్టేజి అదనం కాపీలకు: మధుబుక్స్
మొగల్ రాజపురం, విజయవాడ-4.
—శ్రీ ఫిల్మ్స్ విడుదల

నేటి రాత్రి నేటి రాత్రి
థియేటర్లు క్రిక్కిరిసిన ప్రేక్షకులచే నిండిపోవుచున్నవి.
శ్రావ్యమైన సంగీతము, ఇంపైన పాటలు, ఉత్తమ వినోదమునిచ్చు మహత్తర చిత్రం
ఉషా ఫిలిమ్స్ * భాగ్యవంతులు * జెమిని
కా: రాజసులోచన, ఇ. వి. సరోజ, లక్ష్మీరాజ్యం ఎమ్. జి. రామచంద్రన్, ఎమ్. ఆర్. రాధ, ఎమ్. ఎస్. నంబియార్.
సంగీతం: ఘంటసాల నిర్మాణం: కె. వి. ఆర్. చౌదరి దర్శకత్వం: పి. నీలకంఠం
దీపక్ మహల్ - హైదరాబాద్ చిత్రా - సికింద్రాబాద్
నేడు మూడాటలు: 3-00, 6-30 రాత్రి 9-30
ప్రభాత్ - ఖమ్మంమెట్. శ్రీ ప్రభాత్‌టాకీస్ - నిజామాబాద్ —వాణీస్ విడుదల.

దయానంద సరస్వతి గ్రంథాలయము
(బాగ్‌లింగంపల్లి, హైదరాబాదు)
సహాయార్థము
"భలేరాముడు"
(సావిత్రి, నాగేశ్వరరావు నటించు)
చలనచిత్రము, 8-6-62 తేదీ ఉ॥ 8-30 గంటలకు
కమల్ టాకీస్
(చాదర్‌ఘాట్, హైదరాబాదు) లో ప్రదర్శింపబడును.
(అందరు టిక్కెట్లు కొని సహాయపడగలరని మనవి)

31-5-62 గురువారం సా॥ 2-30 కు విడుదల
ఉత్సాహము, వినోదమునిచ్చు మహత్తర చిత్రం.
శాస్త్రీయమైన పాటలు: సొంపైన నృత్యములనుచూచి ఆనందించండి.
శ్యామ్‌ప్రసాద్ మూవీస్ సమర్పించు
స్వర్ణగౌరి (తెలుగు)

శా॥ కాంతారావు, కృష్ణకుమారి, పద్మనాభం, సంధ్య, లక్ష్మీదేవి, ఉదయకుమార్.
దర్శకత్వం: వై. ఆర్. స్వామి (ఎమ్. ఎ.)
సంగీతం ఎమ్. వెంకటరాజు
అశోక్ & మనోహర్
హైదరాబాద్. నిజాంబాబాద్.
త్వరలో మార్కండేయ వరంగల్ మోహన్ నిజామాబాద్
—జగన్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి
ప్రతి ఆట ప్రేక్షకులచే క్రిక్కిరిసిపోవుచున్నది.
రాజశ్రీ ప్రొడక్షన్స్
* ఆరతి *
దర్శకత్వం: ఫణి మజుందార్ సంగీతం: రోషన్ పాటలు మజ్రూ
శా॥ అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, శశికళ, పీస్‌కమల్, జాగీర్దార్, శాతేంద్రబాధ్, విజయచౌదరి, మహమూద్.
రాయల్ హైదరాబాద్ నేడు 4 ఆటలు: 12-0, 3-0, 6-15, 9-30.
మినర్వా నిజాంబాబాద్ నేడు 3 ఆటలు: 3-0, 6-15, 9-30.
రెండు థియేటర్లలోను ఆటల సమయములో అడ్వాన్సు బుకింగ్.

నేటి రాత్రి
ఆకర్షణీయమైన క్యాలెండర్లు
ఆరతి చిత్రంలో నటించిన మీనాకుమారి ఫోటో క్యాలెండర్లు థియేటర్ల ఆవరణలో 0-50 పైసలకు. ఆరతి సినిమా టికెట్లు కలిగి యున్నవారు 0-25 పైసలకు పొందవచ్చును.
మరియు స్టేట్ - పరంగుబాద్ తీరంబాజ్ - గుల్బర్గా దీపక్ - లాతూర్
—రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

దక్షిణ భారతదేశపు మహోన్నత సంస్కృతి, సంగీత, నృత్యకళా విశిష్టత, దైవభక్తి కన్నులకు కట్టినట్లు చిత్రీకరించిన చిత్రం 40 లక్షల రూపాయల వ్యయంతో వేలాది నటీనటులతో బ్రహ్మాండముగా నిర్మించబడిన పూర్తి పంచరంగుల చిత్రం.
దేవి ఫిల్మ్స్
మురిపించే మువ్వలు
(టెక్నికలర్) తెలుగు
నిర్మాత, దర్శకుడు: ఎమ్. వి. రామన్.
శా: సావిత్రి, జెమినిగణేశన్, కుచలకుమారి, కమలాలక్ష్మణ్.
రాబోవు మార్పు:
దీపక్ మహల్ హైదరాబాద్ చిత్రా నిజాంబాబాద్
—నవయుగ విడుదల.

జూన్ 22తో లోకసభా సమావేశం ముగింపు

లోకసభలో పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి సూచన

న్యూఢిల్లీ, మే 26

ప్రస్తుతలోకసభాసమావేశం జూన్ 22తో ముగియవచ్చని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు లోకసభలో సూచించారు.

శ్రీ హెచ్. ఎ. కామత్ పార్లమెంటు యెప్పుడు ముగియనున్నదో తెలుసుకొన గోరగా యివ్వడే చెప్పుటకు సాధ్యపడదని లోగడ నిర్ణయించిన సమయానికన్నా వారంముందే జూన్ 22 వరకు అంతము కావచ్చని ఆయన అన్నారు.

రక్షణమంత్రిత్వ బడ్జెట్ చర్చకు సమయాన్ని అధికంగా కేటాయించాలని కామత్ కోరగా స్పీకర్ పరిశీలిస్తానన్నారు.

ప్రస్తుతసమావేశం ముగియులోగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అంచనాల కమిటీ యితర పార్లమెంటు కమిటీలు యేర్పాటు చేయబడతాయని గూడ స్పీకర్ చెప్పారు.

ముఖ్యమంత్రి జన్మదినోత్సవ సభలు

పశ్చిమగోదావరిజిల్లాలో

తాడేపల్లిగూడెం, మే 26

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 65వ జన్మదినోత్సవ సభలు పశ్చిమ గోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాలందు జరిగినవి.

ఏలూరు, భీమవరం, ఉండి లందు జరిగిన ముఖ్యమంత్రి జన్మదినోత్సవ సభలకు శ్రీ కె. సుబ్బయ్య, శ్రీ ఎన్. వెంకట్రామయ్య ఎం-ఎల్-ఎ; శ్రీ బి. నరసింహరాజు ప్రభృతులు అధ్యక్షత వహించారు.

.....

అణ్వస్త్రపరీక్షలవ్యతిరేక విద్యార్థుల ప్రదర్శనలు

టోకియోలోని అమెరికా రాయబారకార్యాలయంముందు

టోకియో, మే 26

దాదాపు 2000 మంది విద్యార్థులు అణ్వస్త్ర పరీక్షలకు వ్యతిరేకముగా యిచట అమెరికా రాయబార కార్యాలయంముందు నిన్న ప్రదర్శనలు జరిపారు. రాయబార కార్యాలయాన్ని రక్షిస్తున్న పోలీసులతో ప్రదర్శకులు ఘర్షణపడగా 8 గురు పోలీసులు స్వల్పంగా గాయపడ్డారు. ఒక విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు.

మహారాష్ట్రంలో గోవా విలీనీకరణ

వెంటనే జరగాలని శ్రీ పీటర్ ఆల్వారిస్ విజ్ఞప్తి

సికింద్రాబాదు, మే 26

గోవా ప్రత్యేకరాష్ట్రంగా రూపొందాలన్న కోరిక మతస్వభావం కలిగిన కులతత్వ కోరకయేనన్న అభిప్రాయాన్ని గోవా జాతీయ నాయకుడు శ్రీ పీటర్ ఆల్వారిస్ నిన్న యిక్కడ వ్యక్తంచేశారు.

ఆయన నిన్న యిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ యీనెల 19, 20 తేదీలలో మట్సాలో జరిగిన గోవా జాతీయకాంగ్రెసు కార్యవాహక సదస్సుకు తాము హాజరై వామన్నారు. గోవాను పాలిస్తున్న మహారాష్ట్రస్టేట్‌లో అంతర్భాగంగా లీనంచేయాలని గోవా జాతీయభాషగా మరాఠీభాషను గుర్తించాలని మహాసభలో కోరబడిందని శ్రీ ఆల్వారిస్ వెల్లడించారు. గోవాకోరకు నిర్దేశించిన ప్రాంతీయ కౌన్సిళ్ళకు పార్లమెంటుకు నామినేషన్లలాంటివి పూర్తరాదని గోవాలో పబ్లిక్ ఓటింగ్ పద్ధతిపై (అన్నిస్థాయిలలోను) ఎన్నికలు జరిపాలనికోరుతూ మహాసభలో తీర్మానం చేయబడినదని ఆయన చెప్పారు. గోవాను మహారాష్ట్రంలో లీనంచేయకుండా ప్రత్యేకంగా వుంచాలన్న ప్రతిపాదన డా॥ సాలజార్ ప్రత్యేక గోవాకావాలని చేసినసూచన మాదిరిగానే రూపొందగలదని ప్రత్యేక రాష్ట్రంగా గోవాను వుంచాలను అభిలాషణీయంకాదని శ్రీ ఆల్వారిస్ అన్నారు. గోవాకు ప్రత్యేక ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం కల్పించే యెడల ఈ వ్యవహారంకూడ పంజాబీ సుబాగానూ లేక ద్రవిడ స్థాన్ డిమాండ్లుగానో రూపొందగలదన్న అభిప్రాయాన్ని ఆయన వెల్లడించారు.

క్రైస్తవులకు యేదైనా ప్రయోజనం వుంటుందనే వుద్దేశంతో గోవాకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తే గోవా శాశ్వతంగా విడిపోతుందని దీనిని కేథలిక్కులు భారత యూనియన్‌లో కలుపుటకు యెన్నడు సుముఖులుగా వుండబోరని శ్రీ ఆల్వారిస్ పొడుకథ చేశారు. (ఎ. ఎస్. ఎస్.)

జాతీయ, వర్ణవిభేదాలు తొలగింపునకు కృషిచేయాలి

విదేశీ విద్యార్థులకు ప్రధాని విజ్ఞప్తి

శ్రీనగర్, మే 26

జాతీయ, వర్ణవిభేదాలను రూపుమాపుటకు ప్రముఖపాత్రవహించాలని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ భారత విశ్వవిద్యాలయాలలోని విదేశీ విద్యార్థులను అభ్యర్థించారు.

రష్యా, బ్రిటన్, అరబ్ రిపబ్లిక్, జపాన్ దేశాలకు చెందిన విద్యార్థులు సాంస్కృతిక సంబంధాల భారతీయ కౌన్సిల్ జమ్మూ-కాశ్మీర్‌లో యేర్పాటుచేసిన వేసవి శిబిరంలో పాల్గొంటున్నారు. శ్రీ నెహ్రూ విదేశీ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రపంచము శీఘ్రగతిని పరిణామము చెందుచున్నదని, యువతరం వారు తమదేశాలకు మంచిపనులందు తోడ్పడుటకెన్నో అవకాశాలున్నాయని పత్రికలలో అందరూ అనుభవించ తగు మంచి వస్తువులెన్నో యున్నాయని, వివాదాలుపడి యుద్ధాలకు దిగక శాంతియుత జీవితాలను సాగించాలని కోరారు.

...—

సరవానేటౌన్ కమ్యూనిస్టు అనుకూల సైనికుల వశం కాలేదు

లావోస్ ప్రభుత్వ రక్షణమంత్రిత్వం ప్రకటన

వియంటియేన్, మే 26

దక్షిణ లావోస్‌లోని సరవానే టౌనును కమ్యూనిస్టు అనుకూల పాథెట్ లావో దళాలు వశపరచుకున్నాయను కాలగ్‌కాక్ వార్తను లావోస్ ప్రభుత్వ రక్షణ మంత్రిత్వం ఖండించింది.

సరవానే రాష్ట్రానికి సరవానే టౌన్ ముఖ్యకేంద్రము.

ఇది యిలా వుండగా జనరల్ ఫౌమీనోసావన్ ఆధిపత్యములో లావోస్ ప్రభుత్వ దళానికి చెందిన 5 గురు సైనికులను పాథెట్ లావో గోరిల్లాలు నేడు ఉదయము సంహరించారు. సైనికులు ప్రయాణిస్తున్న ట్రక్కు ప్రేల్చివేయబడినందున వారు మరణించారట. ఈ ప్రాంతములో పాథెట్ లావో గోరిల్లాలు విజృంభించుట యిది రెండవ పర్యాయం.

...—

అల్జీరియాఘర్షణలలో 18 గురి మృతి

అల్జీర్స్, మే 26

గతశుక్రవారంఅల్జీరియాలో జరిగిన విప్లవచర్యలకు 18గురు బలిఅయ్యారు. 18 గురికిగాయాలు తగిలినవి.

చిన్న సంస్థల సిబ్బందికి జీతాల నిర్ణయ సంఘం

నియమించాలని రాష్ట్ర టీచర్స్ యూనియన్ కార్యవర్గతీర్మానం

హైదరాబాద్, మే 26

రాష్ట్ర టీచర్స్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం యీనెల 16 నుంచి మూడు రోజులపాటు శ్రీ మఖ్దూం మొహిద్దీన్ అధ్యక్షతన ఇక్కడ జరిగింది. కొత్తగూడెం, విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాదు, నెల్లూరు వరంగల్ తదితర ప్రాంతాలకుచెందిన ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు. ఆసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, కమ్యూనిస్టు అగ్రనాయకులు ప్రత్యేక ఆహూతులుగా సమావేశంలోపాల్గొన్నారు.

సమావేశంలో చర్చలు ప్రారంభం కావడానికిముందు కార్యవర్గ సభ్యులు అజయ్‌ఘోష్, బిరు ముఖర్జీ, శ్రీనివాసరావు మోతుగుండం విశ్వేశ్వరయ్య, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రభృతుల మృతికి సంతాప సూచకంగా 2 నిమిషాలపాటు మౌనాన్ని పాటించారు. తర్వాత సంతాప తీర్మానము చేయబడింది.

సంస్థ కార్యదర్శి శ్రీ కె.ఎల్. నరసింహం యు.పి. యూనియన్ కార్యకలాపాలను సమీక్షిస్తూ అరోని, చిట్టివలస, గుంతకల్లు ప్రాంతాలలోజాతీయ కార్మిక సంఘం జరిపిన హింసా చర్యలను వివరించారు. కార్మికుల కోర్కెలను విశేషంగా ప్రచారం చేయాలని అనుబంధ సంస్థలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికులెదుర్కొంటున్న వివిధ సమస్యలను చర్చించినమీదట కార్యవర్గం తీర్మానాలు చేసింది.

నూరుమందికంటే తక్కువ మంది కార్మికులు పనిచేయు యింజనీరింగ్ సంస్థలకు చెందిన పిల్లలకు జీతాలు నిర్ణయించడానికి కనీస వేతన నిర్ణయ సంఘాన్ని నియమించాలని కార్యవర్గం అభ్యర్థిస్తూ తీర్మానము చేసింది.

అమెరికాలో తిరిగిప్రచారంచేయబడ్డ అణ్వస్త్రపాటవ పరీక్షల కార్యక్రమం పట్ల ఆందోళనను వ్యక్తంచేస్తూ సమావేశంలో తీర్మానము చేయబడినది.

రామగుండంవద్ద విస్తృత ధర్మల్ కేంద్రాన్ని వెంటనే నిర్మించవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్యవర్గం కోరింది.

విద్యుచ్ఛక్తికాళలో తొలగించబడ్డ కార్మికులకు తిరిగి ఉపాధి కల్పించవలసిందని ప్రభుత్వానికి సూచిస్తూ తీర్మానము చేయబడింది.

...—

లండన్‌కు శ్రీచాగ్లాహాక

లండన్, మే 26

లండన్‌లో భారత హైకమిషనర్‌గా నియమింపబడ్డ శ్రీ ఎ. సి. చాగ్లా నూతన పదవిని స్వీకరించేందుకై నిన్న యిచటికి వచ్చారు. ఇంతకు ముందు శ్రీ చాగ్లా బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాను అమెరికాలో భారత రాయబారిగాను పనిచేశారు. శ్రీమతి విజయలక్ష్మీపండిట్ 10 మాసాలకితం హైకమిషనర్ పదవిని విడిచినప్పటి నుండి జాతీయ హైకమిషనర్‌గా పనిచేయుచున్న శ్రీ టి. ఎన్. కౌల్ కామన్వెల్తు సంబంధాల కార్యాలయ ప్రతినిధులు శ్రీ చాగ్లాకు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

— —

తగుషరతులతో నిరాయుధీకరణ ఒడంబడిక

రష్యా అంగీకరించకున్న చర్చలు ఫలించే నమ్మకం లేదని నిక్సన్

ప్రధానికి కెన్నెడీ లేఖ

కొలంబో, మే 26

అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికను తగు షరతులతో కుదుర్చుకొనుటకు రష్యా అసంభవమని భావిస్తే నిరాయుధీకరణ ఒడంబడిక చర్చలు ఫలిస్తాయను నమ్మకములేదని అమెరికా ప్రెసిడెంటు కెన్నెడీ నిక్సన్ ప్రధానికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు. అట్టి లేఖ నిన్న యిచట పత్రికలకు విడుదలచేయబడింది.

అమెరికా అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని నిక్సన్ వ్రాసిన లేఖకు కెన్నెడీ మే 19న సమాధానమిస్తూ పై విధముగా వ్రాశారు. అట్టి నిరాయుధీకరణ ఒడంబడికకయి జెనీవాలో జరుగుచున్న చర్చలకు నిక్సన్ మద్దతు నియాలని గూడా కెన్నెడీ కోరారు.

...—

గోవాలోకిప్రవేశించయత్నించిన ఎం. ఎల్. ఏ అరెస్టు: విడుదల

కార్వార్, మే 26

అనుమతిపత్రములేకుండా మజాలి చౌకీదగ్గర గోవాలోకి ప్రవేశించుటకు యత్నించిన మైసూరు ఎం-ఎల్-ఏ-శ్రీ బి-పి- కదమ్‌ను గత సాయంత్రం అరెస్టుచేసి 6 గంటల తర్వాత విడిచిపెట్టారు.

విముక్తి పొందిన తర్వాత ఒక పత్రికా ప్రకటనచేస్తూ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ తనపట్ల అసభ్యముగా ప్రవర్తించినందుకు నిరసన తెలుపుతూ ప్రధానికి మైసూర్ ముఖ్యమంత్రికి లేఖలువ్రాశానని కదం తెలియజేశాయి.

మండ్‌సౌర్‌లో రెండువర్గాలకు ఘర్షణ

12గురికి గాయాలు

ఇందోర్, మే 26

ఇచటకు 140 మైళ్ళ దూరంలో నున్న మండ్‌సౌర్ పట్టణములో మొన్న రెండు వర్గాలమధ్య ఘర్షణ జరిగిన వార్త అందిన వెంటనే శాంతిభద్రతల కాపాడుదురయి రెండు సాయుధ పోలీసుదళాలు పంపబడినవి.

రెండు వర్గాలకు మధ్య వ్యాపార విషయమై తగాదా యేర్పడి ఘర్షణ జరిగిందని, 12గురు గాయపడ్డారని యిచటికి సమాచారమందింది. ప్రస్తుతము పరిస్థితి అదుపులోకి వచ్చిందని ఇందోర్ డివిజన్ పోలీసు కమిష్నర్ ప్రకటించారు.

—....

రేడియో కార్యక్రమ సలహా సంఘ సభ్యుడుగా శ్రీ విద్యాలంకార్ నియామకం

న్యూఢిల్లీ, మే 26

ఆల్ ఇండియా రేడియో హైదరాబాదు-విజయవాడ కేంద్రాలకు సంబంధించిన సంయుక్త కార్యక్రమ సలహా సంఘం సభ్యుడుగా డా॥ వంశీధర్ విద్యాలంకార్ రెండు సంవత్సరాలకై నియమింపబడ్డారు.

— —

యువజన కాంగ్రెస్ మహాసభలు

సెప్టెంబర్ ఆఖరివారంలో తిరుపతిలో నిర్వహణ

హైదరాబాద్, మే 26

అఖిల భారత యువజన కాంగ్రెస్ ఐదవ మహాసభలు తిరుపతిలో యీ సంవత్సరము సెప్టెంబర్ ఆఖరి వారములో జరుగును. కొద్ది రోజులలో అఖిల భారత కాంగ్రెసు కార్యాలయము నుండి తేదీలు ప్రకటించబడును- ప్రదేశ్ యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె- రాధాకృష్ణరెడ్డి అధ్యక్షులుగా ఒక ఆహ్వాన సంఘము ఏర్పడి పనిచేయుచున్నది- శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి (ఆర్థిక సహకార శాఖామాత్యులు) అధ్యక్షులుగా ఒక ఆహ్వానసంఘ సలహాసంఘం ఏర్పాటు చేయడమైనది.

దేశం నలుమూలలనుండి సుమారు 5000 మంది యువతీ యువకులు పాల్గొనెదరు- సాంస్కృతిక కార్యక్రమములు ఆటల పోటీలు నిర్వహించబడును. విదేశముల నుండి కూడ యువజన సంఘ ప్రతినిధులు సౌహార్ద ప్రతినిధులుగా పాల్గొనెదరు- ప్రతి సంవత్సరము యువజన కాంగ్రెసు జరుపు కార్యక్రమాలలో మహాసభల నిర్వహణ ఒక ముఖ్యమైన ఉత్సవ కార్యక్రమము- జాతి సమగ్ర వికాసమునకై వివిధ విషయాలపై యువజనులు ఒకచో చేరి తమలో తాము చర్చించుకొని విషయ పరిజ్ఞానము సంపాదించి రూపొందించుకొన్న కార్యక్రమాలను సుశిక్షితులుగా అమలు చేయుటకు యీ మహాసభలు యెంతగానో తోడ్పడును- జాతీయ సమైక్యతాభావము పర్వడుటకు యీ మహాసభలు దోహదం చేయగలవు-

జాతీయ కాంగ్రెసు మహా నాయకులు ఈ మహాసభలలో పాల్గొనెదరు- మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి అయిన శ్రీ సంజీవరెడ్డి మహాసభలు జయప్రదమగుటకు ప్రత్యేక శ్రద్ధతీసుకొనుచున్నారు-

కాంగ్రెసు వాదులందరు ప్రత్యేక శ్రద్ధతీసుకొని యువజనులను ప్రోత్సహించి తద్వారా కాంగ్రెసుకు బలము చేకూర్చవలసి యున్నది- ధన సేకరణలో యువజన కాంగ్రెసు వారితో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు అన్ని స్థాయిలలో కాంగ్రెసు సంఘములు పూర్తిగా సహకరించ గోయుచున్నాము.

నగరానికి గుల్జారీ కమిషన్ రాక

శాస్త్రీయ పరిశీలనకు దురిగ్రహులు

హైదరాబాదు, మే 26

నదీ జలాల కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. డి. గుల్జారీ తన సభ్యులు నేడు హైదరాబాద్ వచ్చారు. తమ నివేదికా రచనకుముందు శాస్త్రీయ కారణాలతో వారు తుది పర్యాయము చర్చలు జరుపుతున్నారు.

లేక్‌వ్యూ అతిథిగృహములో నేడు శ్రీ గుల్జారీని శాస్త్రీ సలహాదారు శ్రీ ఎల్. వెంకట కృష్ణయ్యర్, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటరామన్ కలిశారు. గుల్జారీ కమిషన్ ఇతర రాష్ట్రాలకు కూడా వెళ్ళిజూచి అధికారికి నివేదిక సమర్పిస్తారు.

— —

ఇండియా హౌస్ లైబ్రరీ

న్యూఢిల్లీ, మే 23

లండన్‌లోని ఇండియా హౌస్ లైబ్రరీని పాకిస్తాన్, భారత దేశము సమష్టిగా వశపరచుకునేందుకై కొన్ని చర్యలు తీసుకోబడినవని. అట్టిచర్యలు యేవో తెలియజేయుట తగదని శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ లోకసభలో చెప్పారు.

శ్రీ కబీర్ తనమంత్రిత్వ డిమాండ్లపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఇండియా హౌస్ లైబ్రరీ స్వాధీన పరచుకొనుటకు సభ్యులు అడుగుచున్నంత సులభమయిన పనికాదని భారత దేశము, పాక్, బ్రిటన్ ప్రభుత్వాలకు సంబంధించిన విషయమయినందున మూడు ప్రభుత్వాలు యేకాభిప్రాయానికి రావల్సియుండునని తెలిపారు.

ఆనలు రికార్డులను భారత దేశం తీసుకొని మైక్రో ఫిల్మ్ కాపీలను పాకిస్తాన్ కు యిచ్చినంత మాత్రాన సమస్య తీరదని ఆయన చెప్పారు.

ఇండియా హౌస్ లైబ్రరీ అవిభక్త భారతదేశానికి చెందినదైనందున అందు పాకిస్తాన్‌కు కూడ భాగముంది అని కబీర్ చెప్పారు.

తన మంత్రి వర్గాన్ని విభజించి రెండు వేర్వేరు మంత్రి వర్గాలను యేర్పాటు చేయాలని కమ్యూనిస్టు సభ్యుడు చేసిన సూచనను విస్తరించి అట్టి కోరిక ఆర్థరహితమైందన్నారు

ఊరగాయలకు
పరిశుభ్రమైన
కారపు పొడి
సరసమైన ధరలకు లభించును.
మేఘజి జీవరాజ్ షా
బేగంబజార్, హైదరాబాద్
ఫోన్: 4294.
(Saba.)

మే 28, 29, 30, 31
సా॥ 2-30 గం.
ప్రత్యేక మ్యాట్నీలు
రక్షరేఖ
శా: నాగేశ్వరరావు, అంజలీదేవి.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్
ఫోన్ నెం: 5336.

విద్యుత్ పరికరములన్నియు
నమ్మకముతో కొనండి
ముకుంద్ ఎలక్ట్రికల్స్
టెలిగ్రాఫ్ ఆఫీస్ ఎదుట, సుల్తాన్‌బజార్, హైదరాబాద్
వేసవికాలమునకు ఆకర్షణీయమైన రంగులలో వివిధరకముల
జి ఇసి, ఎమ్‌కో, ఉషా, కన్సీల్స్, జి ఎమ్ కె పంఖాలు
అధునాతనమైనవి వచ్చినవి.
ఫోన్ నెం: 4842. (Bahar)

28 సం॥ ల అనుభవం— వేల కొలది కేసులు బాగు చేసి
నాము పరిటీజము, బుడ్డ బోద బుడ్డ (పురుషులు ఎక్కువ తక్కువ) సంబంధమైన వ్యాధులు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును.
వివరములకు:— రే అండ్ కో (రిజిస్టర్డు)
దవాఖానా
నయా బస్‌డిపోదగ్గర గౌలిగూడా.
హైదరాబాద్
టెలిఫోన్ నెంబర్: 5870.

సెంట్రల్ రైల్వే
ఎంప్లాయిమెంటు నోటీసు

1. వర్క్స్ మేస్త్రీలు గ్రేడు: 180-212 (ఎస్) 9 శాఖాపరిక పదవులకు (సికింద్రాబాద్-కాజీపేట ప్యాసెంజర్లింగ్‌కు 6 మరియు డోర్నకల్ - విజయవాడ డబ్లింగ్‌కు 8 పదవులు) దరఖాస్తులు కోరబడుచున్నవి:

2. విద్యాయోగ్యతలు మరియు అనుభవం:
(ఎ) వర్కింగ్ డ్రాయింగులు చదువుటకు తగిన విద్యకలిగియుండవలెను. అప్పుడప్పుడు యిచ్చే సూచనల ప్రకారం ఆకాశ పనులను యొక్క సుస్థిర నిర్వహించుట మరియు ఇంగ్లీషులో చిన్నపాటి వుత్తరప్రత్యుత్తరము చేయుట.
(బి) కాంక్రీట్ కాపీ పనిలో మంచి నిపుణత్వము గలిగి మెజర్ పని మరియు ప్రత్యేక స్పెసిఫికేషనులు తెలిసి వుండవలెను.
(సి) పైన పేర్కొనబడిన పనులను నిర్మించగలిగి వుండవలెను.
(డి) వయఃపరిమితి- 4) సంవత్సరములు.
(4) పైన పేర్కొనబడిన షరతుల పూర్తి చేయగలిగే వారికి ఇంతకుముందే సర్వీసులో వున్న స్టాఫ్‌కు ఈ పదవులలోనికి ఆహ్వానములు.
(5) అభ్యర్థులు తమ స్వంత దస్తూరితో దరఖాస్తులు పూర్తిచేసి వాటితోపాటు పుట్టిన తేది సర్టిఫికెట్ మరియు కనీసము రెండు టెస్టిమోనియల్స్ ఒకటి గెజిటెడ్ ఆఫీసర్ సంతకము గల దానిని జతపరుచవలెను.
(ఎ) దరఖాస్తుదారునిపూర్తి పేరు, అడ్రసు, పెద్దతరములతో
(బి) పుట్టిన తేది (క్రీస్తుశకం)
(సి) దరఖాస్తు పెట్టే పదవి మరియుఅంగీకరించేవేతనం.
(డి) వర్గము
(ఇ) విద్యాయోగ్యతల వివరములు.
విద్య, జనరల్ టెక్నికల్ & స్పెషల్
(ఎఫ్) పూర్వపు ఉద్యోగ వివరములు మరియు అనుభవం
గవర్నమెంటు సర్వీసులో వున్నట్టి వారు తమ దరఖాస్తులను గెజిటెడ్ అధికార్ల ద్వారా పంపించవలెను.
(6) దరఖాస్తులు పంపుటకు 15-6-1962 ఆఖరు తేది. ఈ తేదీ తరువాత వచ్చే దరఖాస్తులు పరిశీలించబడవు.
(7) వ్రాత పరీక్ష ఇంటర్వ్యూకు పిలువబడే అభ్యర్థులు ప్రయాణపు ఖర్చులు, ఇతర ఖర్చులు స్వయంగా భరించవలెను
(8) పూర్తి వివరములతో పూర్తిచేసిన దరఖాస్తులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డబ్లింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్, వారి అడ్రసుకు పంపుచు కవరుపైన "వర్క్స్ మేస్త్రీ పదవి నియామకములకు" అని పేర్కొనవలెను

SAFI
Yes! a spoonful of SAFI during the change of season keeps you immune from all blood impurities. It regulates your system, cleans your blood stream and clears your skin.

It removes pimples and blemishes and imparts a rose-petal freshness to your complexion.
Hamdard
DELHI-Kanpur-Patna

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad Ap